ఆంధ్ర సచిత్ర వారపత్రిక

ప్రెసిడెంట్ ఐసెన్ హోవర్




25 న.పై. 9-12-'59

ANDHRA PATRIKA

ప్రత్యేక త్రిగుణచర్యతో

గూడియున్న మెక్లీన్స్


పెరాక్సయిడ్ టూత్ పేస్టు



1

చాలా బాగుగా
* శుభ్రపరచును!


ప్రత్యేకంగా మెక్లీన్స్‌లోనున్న 'లైపాయిడ్' సాల్వెంట్ మీ పళ్ల మీద యేర్పడుచుండే—మురికిని క్రిములను గలిగియుండే పాచి పొరను నిర్మూలించును. ఈ పొరను కరిగించుటవల్ల మెక్లీన్స్ మీపళ్లను బాగుగా శుభ్రపరచును.



2

చాలా బాగుగా
* తెలుపుజేయును!

మెక్లీన్స్‌లోనున్న ప్రసిద్ధమైన "పెరాక్సయిడ్" మీ పళ్లకు గల వికృతమైన దాగులను, గారపట్టిన రంగును తొలగించును—అందువల్ల వాటిని మెరిసేటట్లు తెల్లగా జేయును.



3

* బాగుగా కాపాడును!

మీరు మెక్లీన్స్‌ను స్వయముగా వాడి దానియొక్క సుప్రసిద్ధమైన రుచిని తాజాదనమును కనుగొనండి. ఇది పనుచిగుళ్లను ఉత్తేజ పరచి, దంతక్షయమును కలిగించే క్రిములను నిర్మూలించును.




బాగుగా పరిశుభ్రపరచును + బాగుగా తెలుపుజేయును + బాగుగా కాపాడును

ఈ మూడు గుణముల సుప్రసిద్ధమైన. కూడిక మీకు త్రిగుణ చర్యను గలిగించును, ఇది మెక్లీన్స్‌లోమాత్రమే ఉన్నది!

అతి శుభ్రమైన, అతి తెల్లని, అత్యారోగ్యవంతమైన పళ్లకోసం.. నేడే మెక్లీన్స్ కొనండి!

MTT-45


నేడే చూడండి
ఆలుమగలు
BHARATH
STUDIO

ఆంధ్రసచిత్ర
వారపత్రిక

విషయానుక్రమణిక

★

Founder
K. Nageswara Rao

స్థాపితము
1908

★

సంపాదకుడు:
శివలెంక శంభుప్రసాద్

★

సంపుటము 55
సంచిక 13

9-12-59
బుధవారం

వికారి మార్గశిర శుద్ధ దశమి

★

విడిప్రతి వెల 25 న. పై.
సంవత్సర చందా 13-0-0

★

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టివీధి
మదరాసు-1.

ముఖచిత్రం:
విక్రమ్‌వారి "మహిషాసురమర్దని"లో
జానకి.

ఉత్తరాలు

"సినిమాహాల్లో చీకటి"

పై శీర్షిక క్రింద, రాజధాని కబుర్లు (18-11-59)లో 'ప్రవీణ్' గారు వ్రాసిన సంగతులు చదివాను. ఈ విషయం పైన వారిదృష్టికి తీసుకు రావాలనుకుంటున్నాను. ఇక ముందైనా ప్రేక్షకులు చీకటిబజార్లో టిక్కెట్లు కొనడం మానేస్తే, చీకటిబజార్లో టిక్కెట్లు అమ్మేవారు వారంతట వారే తగ్గిపోతారు. రాజధాని కబుర్లు ద్వారా రాజధాని విశేషాలు తెలుపుతున్న 'ప్రవీణ్' గారికి నా హృదయపూర్వక అభినందనలు.

నిడుమర్తి రామకృష్ణ
హైదరాబాదు

* * *

ప్రవీణ్ గారు వ్రాస్తున్న హైదరాబాద్ సంగతులు, చాలా విచారం కలిగిస్తున్నవి. రాజధానిలో కూడ అంత వున్నదంటే చాలా ఆశ్చర్యముగావున్నది.

శ్రీమతి కె. ఎస్. రత్నం
విశాఖపట్నం.

లంబాడీలు

బి. విశ్వనాథన్ గారు లంబాడీల వింత ఆచారాలు వర్ణించి బాగా వ్రాశారు. కానీ లంబాడీలు ముఖ్యముగా ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కడెక్కడ వుంటారో వ్రాయలేదు.

ముక్కా మోహనరావు
మదరాస్.

* * *

లంబాడీల నివాసస్థలాల ప్రక్కనే సంవత్సరాలుగా ఉన్నాను గాని, వారపత్రికలో (25-11-59) వ్యాసకర్త పేర్కొన్న విషయాలు తెలిసికొనలేక పోయాను విజయవాడలో కూడా ఇంకను వ్యాసకర్తకు నా ప్రత్యేక వందనములు.

"తెలుగు వెలుగులు"లో వ్రాసిన చివరి వాక్యం తెలుగు వాడినైన నన్ను ఎంతో గర్వపడేవాడిలా చేసింది.

మునగవలస రంగారావు
పట్నాయక్, వేణమ్మపేట.

తెలుగు వెలుగులు

"తెలుగువెలుగులు" శీర్షిక క్రింద మీరు అనేక ఆంధ్ర ప్రముఖులను గురించి ఆంధ్ర ప్రజానీకమునకు పరిచయము చేయుచున్నందులకు నా ధన్యవాదములు. "తెలుగు వెలుగులు" అన్నీ కలిపి చదివిన ఆంధ్రదేశ చరిత్ర తెలియును.

కురుమద్దాలి శ్యామలాదేవి
కృష్ణలంక.

* * *

'తెలుగు వెలుగులు' నిజంగా విద్యార్థులను మరియు విద్యార్థినులను చీకటినుండి వెలుగులోకి తీసుకొనివచ్చినట్లు చేయుచున్నది తెలుగు వెలుగుల వలన, దేశంకోసం పాటుపడిన వారెవరెవరో యని గ్రహించగలుగు [illegible]

రాజధాని కబుర్లు

త్యాగమూర్తులు— బాలానందం— హైకోర్టు బయస్కోప్

కాశీకి వెళ్ళినా, నిట్టూర్పు విడవకుండా సామాన్యులు విడవలేని గుణాల్ని, వస్తువుల్ని—రచ్చసావిడి విడవకుండా సందేహం విడిచి విడిచిపెట్టేస్తారు రాజకీయ నాయకులు. భీష్ముడు అంపశయ్యపై పడుకొని ప్రాణాలు విడిచేసినంత సులభంగా ఏరోచ్చి రోజూ రావాలి. రోజంతా వస్తే — త్యాగానికి మారుపేరే రాజకీయ నాయకుడు.

త్యాగనికి మారుపేరుగాని రాజకీయ నాయకుడు, అతడికి అది మారుపేరు కాదు. మారుపేరనేకం అతనికి, అందులో ఒకటి మాత్రం త్యాగం. అతడు చేసే పనులెన్నో ఉంటాయ్. కావాలంటే, రాజధానిలో తిరుగాడే ఏ టాక్సీ డ్రైవరునైనా అడగండి చెబుతాడు. అపనుల్లో త్యాగం నిర్వచనం క్రింద కొచ్చేవి కొన్నే! ఈ విషయం కూడా మీరా టాక్సీల వాళ్ళని అడిగి తెలుసుకోవచ్చు.

ఎప్పుడో రాజధాని కొక చరిత్రకారుడు వస్తాడు. వచ్చినంటూ రాజధాని చరిత్ర రాస్తాడని. అప్పటికి విదేశీద్రవ్య మారక పరిస్థితి మారిపోవచ్చు. మిరి, చింతపండు, మిరపకాయల్లాగే బంగారం కొల్లలు కొల్లలుగా దొరకచ్చు. వారెవరుకోడానికి సిరివంతగా కూడా బంగారం విపరీతంగా దొరికితే—ఆ చరిత్రకారుడు తన కలంలో సిరా పోవబోసి అక్షరాల, ఈవారం రాజధాని సంఘటనలను కొన్నింటిని 'చరిత్రలో సువర్ణాక్షరాలతో' లిఖించేస్తాడు.

ఈవారం రాజకీయవాదుల త్యాగం కట్టలు తెగి ప్రవహించింది రాజధాని నగరంలో. అనూయపడి మూసీనది తనలో తను ముడుచుకు పోయింది.

* * *

గురువాక్కురుండు


ఒకప్పుడు కాంగ్రెసు అధ్యక్షుణ్ణి రాష్ట్రపతి అన్నాం. అతనికి బ్రహ్మరథం పట్టాం. ఎన్నోనంబరు రాష్ట్రపతి ఐతే, ఏ నగరంలో కాంగ్రెసు మేళా జరిగితే, ఆ నగర వీధుల్లో అన్నిజతల ఎడ్లు కట్టి రథం లాగించాం.

ఇప్పుడు కాలం మారిపోచ్చు: రోజులు మారాయి. ఏ రహస్యాధికారినైనా అడగండి: చెబుతాడు.

అప్పట్లో కాంగ్రెసు అధ్యక్షపదవికై గాంధీజీ ఆశీర్వచనాలు లభ్యమౌతాయేమోనని, సేవాగ్రామ్ కుటీరంపై ఒక చెవి అన్ని నిలబెడేవారు కాంగ్రెసీయులు. ఆత్రుతతో ఎదురు చూసేవారు. ఇప్పుడు 'కాంగ్రెసు అధ్యక్షుడెవరు?' అని కబురొస్తే, ఇంట్లో ఉండి లేదనిపిస్తున్నారు కాంగ్రెసువాళ్ళు. కృపలానీ—పంత్—మురార్జీ ప్రభృతుల అధికార ముద్రగా, ఖాదీ సమితుల ప్రారంభోత్సవకర్తగా, ధరించరాని కాంగ్రెసు గోత్రీకుల కలహాల 'ధర్త'గా, కాంగ్రెసు అధ్యక్షుని కార్యక్రమాలు పరిమితం కానున్నాయ్.

ముళ్ళున్న ఆ కిరీటాన్ని ధరించి, ముళ్ళు పడితేనవి, పడనివి చూసుకున్న ఆ గద్దెక్కడానికి ఎవరూ సాహసించడం లేదు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిని గురించి ప్రజల్లో అనేక అభిప్రాయాలున్నాయ్. ఈ అభిప్రాయ వైవిధ్యమే, పరస్పర వైరుధ్యమే ఆయన పరుస్థితికి నిదర్శనం. ఈ పరుస్థితిపై ఆధారపడినదే ఆయన సాహసం. ఒకప్పుడు మదరాసు మంత్రిపదవి వదలి, ఆంధ్ర కాంగ్రెసు నాయకత్వం చేపట్టడంలో ద్యోతకమైన ఈ సాహసం నేడు మళ్ళీ ఆంధ్ర ముఖ్యమంత్రిత్వ పదవి త్యాగంచేసి అఖిలభారత కాంగ్రెసు నాయకత్వం చేపట్టడంలో కనుపిస్తూంది.



హైదరాబాదు ఆంధ్ర బాలానంద సంఘము నృత్య ప్రదర్శనలలో పాల్గొన్న కుమారి అఖిలేశ్వరి

రాజధాని కబుర్లు

శ్రీ సంజీవరెడ్డి మంత్రిం కాంగ్రెసు గ్యాలరీని కుదుటపరుస్తుందని ఆశిద్దాం.

* * *


....అతనికి శిష్యులు ఏవరు

ముఖ్యమంత్రి పదవి ఖాళీ పోతుందన గానే 'క్యూ' ఏర్పడింది. ఫలానా మంత్రి ముఖ్యమంత్రి కావచ్చునని పుకార్లు ఎయలుదేరాయ్. ఆ మంత్రిగారి స్థానానికి మరో 'క్యూ' ఏర్పడింది. 'క్యూ ఏర్పడింది గాంధీభవన్ వద్ద మాత్రమే.

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నిక నంబర్ 21 న జరుగవలసి ఉంది. శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు పేరు వినబడింది. పేరు క్యూలో 'లేదు' అన్నారు శ్రీ అల్లూరి. శ్రీ దామోదరం సంజీవయ్య పేరు వినబడింది. ఆ మంత్రి పదవి ఖాళీ పోతుంది కదా అని అక్కడ కనపడని 'క్యూ' ఏర్పడింది. హరిజన శాసనసభ్యులు కొందరు సంఘ బృందాల్లో నిల్చుని, తోంగిచూద్దాం ప్రారంభించారు. ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్ష పదవి అలంకరించడానికి నిరాకరించారు శ్రీ సంజీవయ్య. శ్రీ పిడతల రంగారెడ్డి ఇదివరకే ఆ స్థానంలో ఉన్నారు: కనుక ఉండవలసి వచ్చింది మరికొంత కాలం.

పదవి దొరికితే అనిపే వ్యక్తులు లేరనుకున్న ఈ కాలంలో, పదవులు గద్దె దిగి వచ్చి ప్రతి కాలుకున్నా స్వీకరించని నాయకులు కొల్లలుగా కనబడ్డారు రాజధానిలో గత వారంలో. గతవారం రాజధానిలో త్యాగం ఏరులై ప్రవహించింది. చూసినది మునుముకు పోయింది అసలు అనూయ లో.

అధ్యక్ష పదవి దొరికితే అందుకోవాలనే అనుకున్నవాళ్ళు గాంధీభవన్ పరిసరాల్లో గతవారం లేకపోయారని కాదు: ఎటొచ్చి మంత్రి పదవి లభ్యం కాదని నిశ్చయించుకున్నవాళ్ళే కొందరు క్యూలో నిలబడమని అదేశం వస్తుందేమోనని చూశారు.



బాలానందసంఘం ప్రదర్శించిన "పుత్తడిబొమ్మ పూర్ణమ్మ" నృత్య నాటికలో దృశ్యం.

పాత పాల కార్యాలయం

కాదు!... కాదిది ముద్రణాదోషం. 'పాత పాల కార్యాలయం' అన్నదే శీర్షిక. రాజధానిలో దారుష్షఫాలో న'పాలక కార్యాలయం చేరవనుంది ఈ కార్యాలయం. పూర్వం ఆశ్చర్యపడే వారు జనం ఇదిచూసి: ఇప్పుడు మూర్ఛపోవడం మానేశారు.

ఇది చదివిన వారు అది 'పాల' కాదు 'బియ్యం' అని 'పాత' కాదు 'పేక లేక అవు' అని అనుకుంటే పొరపాటు. అక్కడ తగిలించిన బోర్డు ఇంగ్లీషులో 'దారుష్షఫా పోస్ట్ ఆఫీస్' అని చెబుతుంది. దాని 'రచయిత' – అంటే రాసినాయన – తెలుగులోకి 'దారుషి పాతపాల కార్యాలయం'గా తర్జుమా చేశారు. ఇది తెలుగుదేశం ఐపోయింది: ఇటువంటి రచయితల్ని నెత్తిమీద కెక్కించుకుంటారు. అక్కడ కొట్టి వాళ్ళే ఎక్కువచున్నారు.

ఇటువంటి బోర్డులు రాజధానిలో చాల మంది చూచిపోతూనే ఉంటారు. రాజధాని నగరంలో ఎక్కడ చూసినా, న'పాలక సంఘంవారి "ఉద్యాన" వనాలు. కేంద్ర ప్రభుత్వంవారి 'వితంతు' కేంద్రాలు (వైశెస్ సెంటర్స్), రాష్ట్ర ప్రభుత్వం చెప్పకొల్పిన 'ప్రభుత్వ పశు, పోషణ ఎటువంటి కేంద్రాలు.'

హిందీనుంచి కొందరు రచయితలు అనువదిస్తారు. ఉర్దూనుంచి 'ఎస్' ఉన్నచోటులా 'ఇస్' చేర్చి రాస్తారు మరికొందరు– 'ఇస్టేట్ బ్యాంకు' లాగ. మరికొందరు తెలుగు అక్షరాల్లో 'దవాఖానా యూనానీ షర్కారీ' అంటేనే రాసి తెలుగుదేశానికి చేరం సేవ అనుకుంటారు. కొందరు ఇంగ్లీషు స్పెల్లింగుతో కేచేవచ్చి, దారిలో కొన్ని అక్షరాలు పక్కన పెట్టుకు మరచిపోతారు. ఈ దాహరణకి–నమ్మీరాబాగు పోలీస్ స్టేషన్ బోర్డు చూడండి సరదాగా.

ఎందరో రచయితలు—"వాంఛనీకి మంథనయుటు."


* * *

బాలానందం

గురజాడవారి 'పూర్ణమ్మ' విన్నవప్పు

(63 వ పేజీ చూడండి)

పోటీలో బహుమతి (రూ. 12) పొందిన కార్టూన్



"చీకటిపడింది, వెళ్ళొస్తానండి!"

చిత్రం: బి. సరస్వతి, పాలకొండ.

న్యూఢిల్లీ లేఖ

శ్రీకృష్ణ

విమర్శలపై నెహ్రూ ఆగ్రహం

మన విదేశాంగ విధానం మనికి!

ఢిల్లీలో కాలేజీ అమ్మాయిలచే పాల అమ్మకం!

విమర్శకులు విమర్శిస్తారు. కొందరు విమర్శలను విమర్శిస్తారు. విమర్శకులనూ విమర్శిస్తారు. ఈ విమర్శలు సబబూ, సవ్యమూ అయినా కొందరు సహించలేరు. పత్రికా విమర్శలను విమర్శిస్తూ కోపం, తృణీకారం వెల్లడిస్తున్న ప్రధానమంత్రి అటువంటి వారే.

రాజకీయ వలయాల్లో విలయాలు సృష్టించిన చైనా వ్యవహారం నేటికీ ఢిల్లీలో చర్చనీయాంశంగానే ఉన్నది.

భారత్-చైనా తగాయిదాకు సంబంధించిన రెండవ అధికార పత్రం ప్రకటించబడింది. చౌ-ఎన్-లై ప్రధానమంత్రికి వ్రాసిన లేఖ, దానికి ప్రధాని పంపిన సమాధానం కూడా వెల్లడించారు.

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ జరిపిన మూడు సమావేశాల్లోను చైనా చర్చ వచ్చింది. వీటిలో మొదటి సమావేశం ఉద్రిక్తంగా జరిగిందని వార్తాపత్రికలు అభివర్ణించాయి. దానికి కారణం ఒకటే.

పార్టీ నాయకుని మాటకు 'చిత్తం' అంటూ తలాడించక కనీసం కొందరైనా స్వేచ్ఛగా తమభావాలు నిర్భయంగా ప్రకటించడంమూలాన ఈ సమావేశం ఉద్రిక్తంగా జరిగిఉంటుంది. రాజ్యాంగానికి జరిగిన పదహారో సవరణ ఈ విషయంలో పేర్కొనవచ్చు.

నాయకుడికన్న పార్టీ ముఖ్యమనీ, పార్టీ విధానాలకు లోబడి నాయకులు సైతం వర్తించవలసి ఉంటుందనీ శ్రీ మహావీర్ త్యాగి స్పష్టం చేసినట్లు చెప్పబడుతున్నది. ఏ బిల్లునైనా పార్లమెంటులో ప్రవేశపెట్టేముందు పార్టీతో సంప్రతించడం జరగాలని, షెడ్యూల్డుకులాలకు రిజర్వేషన్ పద్ధతిని మరికొంతకాలం పొడిగించాలనే విషయమై ప్రవేశపెట్టినబిల్లు పార్టీలో ముందు చర్చింపబడలేదని శ్రీ త్యాగి ఆశోపించినట్లు తెలుస్తున్నది. ఈ అంశం నవంబరు 27 న తిరిగి చర్చకు వచ్చింది.

రెండువేల ఏళ్లమాట

చైనాతోగల రెండువేలయేళ్ళ "ఎడతెగని స్నేహానుబంధాలు" అంటూ కొందరువికరువు పెడుతూఉంటారు. అయితే ఈ రెండువేల సంవత్సరాలనుంచీ ఈ అనుకూలవాదులు అధికారంలో ఉంటున్నారా అనేది మొదటి ప్రశ్న! ఒక శతాబ్దం వెనుక చైనీయుల దృష్టిలో బర్మా, భూటాన్, సిక్కిం, లడక్‌లో కొంతభాగం—ఇవన్నీ చైనా సామ్రాజ్యంలో అంతర్భాగాలే! అయిదు సంవత్సరాల వెనుక ఇదేవైఖరిని శ్రీ మావ్-సే-టుంగ్ పునరుద్ఘాటించాడు.


ప్రధానమంత్రి చైనీయుల రాజకీయ పుటెత్తులు ఇటీవల పేర్కొంటున్నారు. స్వతంత్ర జాతీయ సామ్రాజ్యాలనుంచి చైనాకు వచ్చిన బహుమతులు సామంత రాజ్యాలు సమర్పించవున్న పారితోషికాలుగా చైనా ఎంచిన కొన్ని ఉదాహరణలు శ్రీ నెహ్రూ పేర్కొన్నారు. చైనా దుశ్చర్యలపై శ్రీ నెహ్రూ నేడు వెలిబుచ్చుతున్న ఈ అభిప్రాయాల దృష్ట్యా ఈ వేల ఏళ్ల స్నేహానుబంధాలెటువంటివో ఎవరైనా ఇట్టే ఊహించుకోవచ్చు.

నెహ్రూవిధానం

చైనాపై పార్లమెంటులో చర్చను ప్రారంభిస్తూ ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ తన విదేశాంగవిధానంగూర్చి కొంత ప్రసంగించారు. అమెరికా, రష్యాలవంటి పెద్ద దేశాలుసైతం ఈ విధానం అనుసరిస్తున్న విషయం ఆయన జ్ఞాపకంచేశారు. ఇక్కడ మనం కొంత పరిశీలించాలి. తాను పొందవలసిన ప్రయోజనాలు పొందడానికి తగినట్లుగా ఏదేశమైనాసరే తన విధానాలు రూపొందించుకుంటుంది. వీటికి వ్యాఘాతం కలిగినాసరే సరకుచేయక ఒక విధానానికి కట్టుబడి వుండాలి అంటారు శ్రీ నెహ్రూ! ఇక ఆయన విధానానికి ఏమాత్రం విజయం కలిగినట్లు కనబడినా దానికి కారణం ప్రత్య[ం]... యుద్ధమేమనికూడా ఆయనకు ముందుముం... తెలిసివస్తుంది. భారత్‌కు వెలుపల ప్రత్య[క్ష] యుద్ధంఅంటూ ఎప్పుడైనా అంతరిస్తే, ద... కనుగుణంగా రూపొందించబడిన నెహ్రూ విదేశాంగవిధానంకూడా అంతరిస్తుంది. ర... శాంతిమంత్రం జపించడానికి కారణ... నెహ్రూబోధలు కాదు; స్వార్థప్రయో... నాలే కారణం. ఉదాహరణకు పశ్చిమదే... లకు ఆసియాలో పలుకుబడి లేకుండా చే... డానికి రష్యా దాదాపు ఒక మన్రో సిద్ధాం... ప్రతిపాదిస్తున్నది.

ఇది ఇలాఉండగా ఒకవేళ భారత్... పెద్దపెట్టున చైనా దండెత్తివస్తే భార... సహాయానికి ఎవరు వస్తారనేది ... నెహ్రూకు బాగా తెలుసు! ధ్వని పూ... కంగా ఈ విషయం మొన్న పార్లమెంటు... స్పష్టంచేసి ఉన్నారుకూడా.

కేవలం సైనిక సంధులంటూ లేకపోయి... భారత్‌కు స్నేహపాత్రమైన దేశాలెన్... ఉన్నాయని శ్రీ నెహ్రూ అన్నారు. ... ఇంతవరకు భారత్‌పై ప్రేమాభిమానాల... మాట్లాడినవారు (దాదాపుగా వుం...) ఎక్కరూ కనిపించలేరు.



చిత్రం: జె. సత్యనారాయణ, బిలాస్‌పూ

★ న్యూఢిల్లీ లేఖ ★

తన విదేశాంగ విధానంపై జరిగిన విమర్శలకు శ్రీ నెహ్రూ అభ్యంతరం చెప్పారు. చైనాపట్ల భారత్ అవలంబించవలసిన వైఖరి సరిగా లేదని ప్రజలు, నాయకులు, పత్రికలు అనుకుంటున్నప్పుడు అది ప్రకటించటం వారికి కాదనరాని హక్కు. విదేశాంగ విధానంలోని మూలసూత్రాలపై కాంగ్రెసు కార్యవర్గంలోనే విభిన్న మతాలున్నప్పుడు పత్రికలు అది ప్రకటించడంకూడా సహజమే. బ్రిటిష్ చరిత్రకారుడు, శ్రీ ఎ. జె. పి. టేలర్ ఇటీవల వ్రాసిన ఒక కొత్త పుస్తకంలో ఇలా అన్నారు.

నేడు - రేపు

"ఈ దేశపు (బ్రిటన్) విదేశాంగ విధానం రాగల ఇరవై, ముప్పయి సంవత్సరాలలో ఎలా ఉంటుందో తెలుసుకోవాలంటే—అల్పసంఖ్యాకులైన ప్రతిపక్ష వర్గాలు ఇప్పుడు ఏమంటున్నారో తెలుసుకోవాలి. సమయం కాని సమయంలో, అననుకూలమైన పద్ధతిలో కావచ్చుగాక—ఆ విధానం ఆ మైనారిటీ వర్గాలదే అయివుంటుంది. నేటి నాన్ కన్ఫర్మిస్టు [?] దృష్టి రేపటికి ఆలోచితమైన తప్పిదంగా కనుపించవచ్చు. నేటి ఆదర్శవాదమే రేపటికి వాస్తవికతా కావచ్చు. ఫ్రెంచి విప్లవం సమయంలో ఫాక్స్ ప్రవచించిన సానుభూతి సందేశమును [?], సహనమును 1830-1848 మధ్య విజయవంతంగా అందరూ అవలంబించారు. ప్రపంచమంతా హర్షించారు. లోగడ ఇంగ్లండులో కన్సర్వేటివ్ ప్రధానమంత్రి సాలిస్‌బరీ క్రిమియాయుద్ధాన్ని ఖండించిన బ్రైట్ సిద్ధాంతాన్ని నలభై యేళ్ల అనంతరం బలపరిచారు. బాల్కన్ ద్వీపకల్పంలో స్వతంత్ర జాతీయరాజ్యాలు నెలకొనాలని 1878 లో గ్లాడ్‌స్టన్ వాదించాడు. 1914 కు ముందు రాడికల్ వర్గం కోరినట్లుగానే జర్మనీతో రాజీధోరణి మన ప్రభుత్వం రెండవప్రపంచయుద్ధానికిముందు అనుసరించక తప్పలేదు."

ప్రతివిమర్శలు

శ్రీ నెహ్రూను విమర్శించేవారిని సమర్థించడానికి మాత్రం పై మాటలు నేను పేర్కొనడం లేదు. తమకు ఇష్టంలేని విదేశాంగ విధానం విమర్శించడం మైనారిటీ వర్గాల హక్కు. అది న్యాయసమ్మతమైనది అని సోదాహరణంగా చూపడానికి ఇలా పేర్కొంటున్నాను. పత్రికాధిపతులను కొందరినైనా అంతర్యంలోనికి తీసుకుని మొదటినుంచీ సంప్రదించియుంటే ఈ విమర్శల తీవ్రత కొంత తగ్గివుండేది. రాజీధోరణిలో సమ్మేళనాల ప్రధానమంత్రి సైతం - కమ్యూనిస్టులవిషయం రాగానే సూటిగా, ఘాటుగా విమర్శించారు. తనతో ఏకీభవిస్తున్న ప్రజానీకం యొక్క ఉద్దేశ్యాలను భారతీయ పత్రికలు ప్రతిబింబించడమే లేదని శ్రీ నెహ్రూ నేడు గట్టిగా నమ్ముతున్నారట. ఇది నిజం కావచ్చుగాక. ప్రజాభిప్రాయం మార్పుగల తీర్పుగల శక్తి పత్రికలకు ఉన్నది. ఒక వారంపాటు తనను పత్రికలే దుయ్యబడితే కలిగే ఫలితాలు శ్రీ నెహ్రూ గ్రహించారా?

ఏకాంతసౌధంలో కూర్చుని ఊహాగానాలు చేస్తూఉంటారు శ్రీ నెహ్రూ! తన ప్రసంగాలు వినడానికి మూకుమ్మడిగా జనంవస్తారుగనుక, భారత ప్రజానీకం అంతా తన పక్షాన ఉన్నట్లు, తనను బలపరుస్తున్నట్లు శ్రీ నెహ్రూ భావిస్తున్నారు. ఆయన చైనాపట్ల వహిస్తున్న వైఖరికి వారంతా ఏమనుకుంటున్నదీ, ఏమంటున్నదీ ఏమాత్రం అవకాశం ఉన్నా ఆయన తెలుసుకోవడం మంచిది. వారికి వారి ప్రధానమంత్రిలో విశ్వాసం లోపించినదని కాదు దీనిభావం -

నేడు చైనాపట్ల ఆయన వహిస్తున్న విధానానికి వారు చాలా భయపడుతున్నారు. బాధపడుతున్నారు.

* * *

ఢిల్లీలో పాల సరఫరా

పుట్టినాటినుంచీ రట్టుగానే ఉంటున్నది ఢిల్లీ పాలసరఫరాస్కీము! ఢిల్లీ రెండునగరాలలోను గల పశువులను తొలగించడానికి ఇది ఉద్దేశించబడిందని మంత్రి వెల్లడించారు. పాతఢిల్లీలోనే 60,000 పశువులున్నాయి. చిత్రమేమిటంటే ఈ స్కీము ప్రారంభించినా పాత ఢిల్లీ, కొత్త ఢిల్లీల నుంచి ఒక్క పశువుకూడా తొలగించబడలేదు. వీటికి ఒక 'కాలనీ' ఏర్పాటుచేసే పథకం 'పార్లమెంటరీ జోక్యం'వల్ల ఆగిపోయింది. మళ్ళీ యిప్పుడు నాలుగు కాలనీలు కొత్తగా ఏర్పాటుచేయాలని సంకల్పించారు. అయితే యింకా వివరాలు తెలియరాలేదు.

ఇరుగుపొరుగు గ్రామాలనుంచి పాలు సేకరించే పథకం దీనికి మాతృక. మంత్రి ఈవిషయమై ఒక ప్రకటనచేస్తూ భారతీయ ఆచారం, సంస్కృతి వీటి కనుగుణంగా 'కాలేజీ అమ్మాయిలు' ఈ పాలను విక్రయించే ఏర్పాటు జరిగిందని వివరించారు. ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజి కార్యాలయాల్లో పురుషులు బారులుతీరి 'క్యూ'ల్లో నిలబడి అన్నంకోసం అలమటిస్తూ పనికోసం ప్రతీక్షిస్తున్నారు. కాలేజి విద్యార్థినులకు ఉద్యోగాలఅవసరం లేదు. అయినా వారికి ఉద్యోగాలు ఈ విధంగా లభ్యపడుతున్నాయి. సమగ్ర ప్రణాళికాబద్ధం కాని ఈపథకాలను ఎవరైనా విమర్శిస్తే ప్రధానమంత్రికి మాత్రం కోపం వస్తుంది.

> ఒకడు: 'ఇవి నిజంగా వజ్రాలు కావంటావే. మరాబు కన్న నీ కెక్కువ తెలుసా? యేమిటి వీటి సంగతి?'
>
> మరోడు: 'వీటి సంగతి నాకు తెలీకపోవచ్చు. కాని వాడి సంగతి నాకు బాగా తెలుసు.'

కాలనీల గొడవ

జవానులకూ, దఫ్తరీలకు ఆవాసం కల్పించడానికిగాను కొత్తఢిల్లీలో 6,49?, పాతఢిల్లీలో 286 ఇళ్ళు కట్టబడినట్లు పార్లమెంటులో ఒక ప్రశ్నకు సమాధానంగా వర్క్సుమంత్రి వెల్లడించారు. 2,424 కొత్త గృహాలు కట్టబడుతున్నాయి.

మాజీ వర్క్సుమంత్రి శ్రీ ఎస్. వి. గాడ్గీల్ కు 'నగర్'ల నిర్మాణంపై చాలా ఆసక్తి ఉండేది. చప్రాసీలకు నివాసకల్పించే 'సేవానగర్' ఆయన నిర్మించారు. మంత్రి మండలికి తెలుస్తున్నవాస్తవాలనుబట్టి ఈ 'సేవానగర్' లోని గృహాలు, చప్రాసీలు కాక వారికి ప్రభుత్వేతర ఉద్యోగులకి చప్రాసీలు అద్దెలకిస్తున్నారు. కాగా అద్దె కట్టవలసిన అవసరం లేకుండానే చప్రాసీలు ఇతర ప్రభుత్వోద్యోగుల ఇళ్ళలోనే కాలక్షేపం చేస్తున్నారు. ఈ అక్రమ వినియోగానికి ఏవిధా చర్య తీసుకోకుండానే మంత్రిత్వం గృహనిర్మాణం జోరుగా ఇంకా జరుపుతున్నది. దీనివల్ల ఈ అక్రమ వినియోగం అభివృద్ధి అవుతుంది. దీని పేరే 'చప్రాసీల సంక్షేమ ప్రణాళిక'!

* * *

వృథావ్యయం

ఆంధ్ర, బొంబాయి, కాశ్మీర్, మధ్యప్రదేశ్, ఒరిస్సా, పంజాబ్ రాష్ట్రాలనుంచి కళాప్రదర్శనకు అనువైన థియేటర్ల నిర్మాణానికి తగుపథకాలు తమకుఅందినట్లు కేంద్ర సాంస్కృతిక వ్యవహారాల మంత్రి పార్లమెంటులో వెల్లడించారు. ఈ థియేటర్ల నిర్మాణం ప్రారంభించి అయ్యే ఖర్చు తమకు

(54-వ పేజీ చూడండి)

ఇండియాకు సముద్రమార్గం కనుక్కొనే ప్రయత్నంలో కొలంబస్ అమెరికాను కనుక్కొన్నాడు. దీంతో ఒక కొత్త ప్రపంచం అవతరించినట్లయింది. నిత్యోత్సాహం, కార్యదీక్ష, స్వేచ్ఛాప్రియత్వం, ప్రజాస్వామ్యాభినివేశం కలిగిన ఒక కొత్త జాతి తయారైంది. భారత స్వాతంత్ర్య ఉద్యమం పై అమెరికా పాలకులు, ప్రజలు మొదటినుంచి ఆసక్తి చూపుతూనే ఉన్నారు. భారతీయ సంస్కృతిపై ప్రముఖ అమెరికన్ రచయితలకు అభిమానం ఎప్పుడూ ఉంది. థోరో, ఎమర్సన్‌ల రచనల్లో, విట్‌మన్ పద్యాలలో (ముఖ్యంగా "ఎపాసేజ్ టు ఇండియా"లో) భారతీయ జీవిత వేదాంతం ప్రతిఫలిస్తుంది. ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ భారత దర్శనం ప్రపంచ రాజకీయాల్లో భారతదేశ ప్రాధాన్యం పెరుగుతున్నదనడానికి సూచన.

ఇప్పటికి ఏభై అరవై సంవత్సరాల ముందు అమెరికాలో ఎబిలీన్ అనే చిన్న ఊరిలో ఒక కుర్రవాడు మోకాలి మీద దెబ్బ తగిలి మంచాన పడిపోయాడు. అతని కప్పుడు పదహారేళ్లుకూడా లేవు. రోజు రోజుకీ పుండు ముదిరిపోవటంచేత డాక్టరు కాలు పూర్తిగా తీసివేయవలసి వస్తుందని చెప్పాడు. ఆ పిల్లవాడు తన అన్నతో కాలు తీయనీకుండా చూడమని చెప్పుకోగా, అతనలాగే నని మంచందగ్గర కాపలా కాసి ఆపరేషన్ జరగకుండా చూశాడు. చివరకు కాలు ఎలాగో నయమయిపోయింది. అప్పుడు గనక అతని కాలు తీసివేస్తే ప్రపంచ చరిత్ర మరోవిధంగా ఉండేదేమో. ఎందుచేతనంటే ఆ గాయం తగిలిన అబ్బాయి పేరు అమెరికా అధ్యక్షుడైన డేవిడ్ డ్వైట్ ఐసెన్‌హోవర్. అతని అన్న పేరు ఎడ్గార్ ఐసెన్‌హోవర్.

ఐసెన్‌హోవర్ 1890 సం॥ అక్టోబర్ 14 వ తేదీన టెక్సాస్ రాష్ట్రంలో డెనిసన్ అనే ఊరిలో జన్మించారు. ఆయనకు రెండేళ్ళప్పుడు వాళ్ళ కుటుంబం కన్సాస్ రాష్ట్రంలో ఎబిలీన్‌కి బదిలీ అయిపోయారు.

ఎబిలీన్‌లోనే స్కూలు చదువు పూర్తి చేసిన తర్వాత ఐసెన్‌హోవర్ రెండు సంవత్సరాలవరకూ చిల్లరపనులు చేసేవారు. పాలవ్యాపారం చేసే ఒక 'క్రీమరీ' లోనే చాలా రోజులు పనిచేశారు.

1911 లో 'వెస్ట్‌పాయింట్' లో సైనికునిగా తర్ఫీదు పొందటంకు చేరి 1915 లో పట్టభద్రులయ్యారు. ఆ తర్వాత టెక్సాస్‌లో లెఫ్టినెంటుగా ఉండగా మామీ జెనివా డౌడ్‌ను 1916 లో పెళ్ళి చేసుకున్నారు. ప్రపంచ యుద్ధానంతరం చాలాచోట్ల ఉద్యోగం చేసి 1926 లో 'స్టాఫ్ స్కూల్' పరీక్షలలో ఉత్తీర్ణులయ్యారు. 1935-40 వరకూ ఫిలిప్పైన్స్‌లో అమెరికాకు 'మిలిటరీ ఎడ్వైజర్' గా ఉన్నారు.

రెండవ ప్రపంచయుద్ధం ప్రారంభమయిన తర్వాత 1942 లో మిత్రమండలి సైన్యాలకు అధిపతిగా నియమించబడ్డారు. రెండు సంవత్సరాల తర్వాత మిత్రమండలి సైన్యాలకు 'సుప్రీమ్ కమాండర్' అయ్యారు.

యుద్ధం ముగిసిన తర్వాత జనరల్ మార్షల్ స్థానంలో అమెరికన్ సైన్యాధిపతిగా 19[illegible] వరకు ఉండి అదే సంవత్సరంలో కొలంబియా విశ్వవిద్యాలయానికి అధ్యక్షులయ్యారు. 1952 లో సైనికోద్యోగంనుండి విరమించి రిపబ్లికన్‌పార్టీ తరఫున అమెరికా అధ్యక్షులుగా ఎన్నికయ్యారు.

అప్పటికి అమెరికాలో కమ్యూనిస్టు[illegible] పైన అయిష్టం ప్రబలంగా వుండటం[illegible] మెక్‌కార్థీవంటివాళ్లు ఈ అయిష్టాన్ని పె[illegible] ఉద్యమంగా తయారుచేసి దేశంలో అశాం[illegible] చెలరేగేటట్లు చేశారు. మొదట్లో ఐసెన్‌హోవర్ కొంచెం ఉదాసీనంగా ఉన్నా, క్రమంగా ఈరకం ఉద్యమాన్ని ఖండించట[illegible] మొదలుపెట్టారు.

1954 లో డెమోక్రాటిక్ పార్టీవా[illegible] శాసనసభలు రెండింటిలోనూ మెజారి[illegible] గెలుచుకోవటం జరిగింది. ప్రతిపక్షాలకి చెందినవారితో కూడా ఐసెన్‌హోవర్ తో కలి[illegible] పనిచేయగలిగారు.

హైడ్రోజన్ బాంబుయొక్క భీభత్సమై[illegible] శక్తులను తెలుసుకున్న తర్వాత ప్రపం[illegible]మంతటా యుద్ధమంటే అంతకుముందు లే[illegible] భయం ప్రారంభమైంది. ఐసెన్‌హోవర్ [illegible]



ప్రపంచసమస్యలపై ముఖాముఖి చర్చలు జరుపుతున్న నెహ్రూ, ఐసెన్‌హోవర్.



ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్

సైనికుడయినా ఎప్పుడూ శాంతికోసం కృషి చేసినవారు. 1954 లో ఒక సారి ఉపన్యసిస్తూ "ఒక దేశంవారు మరొక దేశంవారి నెందుకు ద్వేషించాలి? అన్నిటికంటే భక్తిరసపూరిత మయిన కరుణ మనకు అత్యవసరం..." అన్నారు. యుద్ధానికి సంబంధించినంతవరకూ ఆయనకు తెలియనిది తక్కువ గనుకనే, హైడ్రోజన్ బాంబువల్ల ప్రపంచ పరిస్థితులే మారిపోతాయని అందరికన్నా ఆయన ముందు గ్రహించారు. కొందరు రాజకీయ నాయకులు మావోత్సేతో తగవెంపులు చేసుకోమనీ, చైనా ఐక్యరాజ్యసమితిలో చేరినట్లయితే అమెరికా సమితిలోనుంచి తొలగుతుందని చెప్పమనీ ఉద్ఘాటించినా ఐసెన్‌హోవర్ పట్టించుకోలేదు. యుద్ధమంటే విసిగిపోయి రాజకీయ నాయకులను కాదని సేనాధిపతియైన ఐసెన్‌హోవర్‌ను ఎన్నుకున్న ప్రజలు ఈ వైఖరిని అభినందించారు. అప్పటికే ఐసెన్‌హోవర్ ప్రపంచ నాయకులలో ఒకరై పోయారు.

ప్రచ్ఛన్న యుద్ధ పరిస్థితుల నతిక్రమించి జెనీవాలో అగ్రనాయక సభ చేయించి నిరాయుధీకరణకు, కొన్ని ప్రతిపాదనలు open skies plan చేశారు. కాని కమ్యూనిస్టు నాయకులు అంగీకరించలేదు.

ఐసెన్‌హోవర్ ఎప్పుడూ, పరమాణు శక్తిని శాంతియుతంగా వినియోగించాలని చెప్తూనే ఉన్నారు. 'మానవుని ప్రతిభను మృత్యువుకంకితం చేయడానికి వీలు లేదు. జీవితాభివృద్ధికే అంకితం చేయాలి" అని 1958 లో ఐక్యరాజ్య సమితిలో అన్నారు.

సూయజ్ పై ఫ్రాన్స్, బ్రిటన్‌లు దాడి చేసిన సమయంలో ఐసెన్‌హోవర్ మళ్ళీ అధ్యక్ష పదవికి పోటీ చేసి గెలిచారు. అటువంటి క్లిష్ట సమయంలోకూడా నిర్భయంగా అమెరికా మిత్రదేశాలయిన ఫ్రాన్స్, బ్రిటన్ లను అమెరికన్ అధ్యక్షుడు ఖండించడం తక్కిన ప్రపంచానికి ఆశ్చర్యానందాలను కలిగించింది. ప్రె, హా, ఐసెన్‌హోవర్

(13 వ పేజీ చూడుడు)

అమెరికా అధ్యక్షుని దర్శించిన మొదటి భారతీయులు

1862లో నస్వభాయ్ కామా, ఫిరోజ్ షా పెస్తాన్‌జీ మెహర్ హోర్మస్‌జీ అనే ఇద్దరు పార్శీలు మన దేశంనుంచి అమెరికాకు వెళ్లారు. అప్పటికి అమెరికాలో అంతర్యుద్ధం జరుగుతూ ఉంది. వీరిద్దరూ అమెరికా అధ్యక్షుడైన అబ్రహామ్ లింకన్‌ని చూడాలని కుతూహలపడి, అప్పుడు 'సెక్రటరీ ఆఫ్ స్టేట్'గా వున్న సువార్డ్ అనే ఆయనను కలుసుకొన్నారు. లింకన్ యుద్ధ వ్యవహారాలలో మునిగి ఉన్నా ఆగష్టు పందొమ్మిదవ తేదీన ఇద్దరు భారతీయులను తమ గదిలోకి పిలిచారు. అంతకు ముందే సువార్డ్‌తో వారిద్దరూ తమ దేశాచార ప్రకారం అధ్యక్షుని దర్శించినప్పుడు తలపాగా గౌరవార్థం తలమీదే ఉంచుకుంటామనీ, ఈ విషయమై అపార్థం చేసుకొనకూడదనీ చెప్పారు. అబ్రహామ్ లింకన్‌తో తమ సమావేశాన్ని ఈవిధంగా వారు తమ డైరీలో వర్ణించారు.

"మేము గదిలో ప్రవేశించగానే అధ్యక్షులు లేచి నుంచున్నారు. శ్రీ సువార్డ్ మమ్మల్ని ఆయనకు పరిచయం చేశారు. ఆయన మాతో కరచాలనం చేసిన తర్వాత కూర్చోవటానికి కుర్చీలను చూపించారు. ఆయన (అధ్యక్షుని) బల్ల చాలా నిరాడంబరంగా ఉన్నది. ఆయన గది కూడా చిన్నదిగా, సామాన్యంగా ఉన్నది. "ఈ దేశంలో అద్భుతమైనది, 'ప్రెయిరీలు' తప్ప వేరేమీ లేవు..." అని ఆయన అన్నారు. "మీ దేశం వదలి ఎంతకాలమయిన"దనికూడా అడిగారు. 'మీ కాలాన్ని వృథా చేయడం మాకిష్టంలేదని మేము లేచి నుంచున్నాము. ఆయనకూడా లేచి మాతో కరచాలనం చేశారు. మేము ఆయనకు విజయం చేకూరాలని చెప్పకుండా ఉండలేకపోయాము. ఆయన దానికి 'Thank you' అని సమాధానమిచ్చారు.

కామా, హోర్మజ్‌జీలు ఒక అమెరికన్ అధ్యక్షుని కలుసుకొన్న భారతీయులలో మొదటివారేమో. 1862 సెప్టెంబర్ 10వ తేదీన వారిద్దరూ అమెరికా నుండి తిరిగి ప్రయాణమయ్యారు.

అమెరికా అభివృద్ధికి కారకులైన

పూర్వాధ్యక్షులూ, జవహర్ లాల్ నెహ్రూ-

ఉభయదేశాల స్నేహసంబంధాల సమీక్ష

—కె.ఆర్.ఎన్. స్వామి

పోలికలు ఎన్నడం, సామ్యాలు తీవడం ఎప్పుడూ కూడివచ్చే పని కాదు. వాటి వల్ల ఎవరో ఒకర్ని — ఏదో ఒకదాన్ని ఓ వాసి తక్కువ చేసి చెప్పాల్సి వస్తుంది. ఐతే నేం, పోల్చడంవల్ల సంగతి టూకీగా తేల్చి చెప్పడానికి పని సులభమవుతుం దన్నది కొందరికి అనుభవం. మాట వరసకి భారత దేశ చరిత్రలో జవహర్ లాల్ నెహ్రూ పాత్ర ఎంతటిది అన్న ప్రశ్నకు ఎంత చెబితే తీరు తుంది గనక? ఒకసారి, అమెరికాలో పర్యటన చేస్తున్న ఒక ప్రాంతీయ పత్రికా రచయిత ఈ విషయం ప్రస్తావించినపుడు భారత స్వాతంత్ర్యోద్యమంలో గాంధి నెహ్రూలు "మీ దేశ చరిత్రలో వాషింగ్టన్, జెఫర్సన్‌ల వంటి వారు" అన్నాడు. అంతకు మించి వ్యాఖ్యలూ భాష్యాలూ వేరే చెప్ప నవసరం లేకపోయింది. అమెరికన్లే తమ జాతి స్వాతంత్ర్యోద్యమ నిర్మాతల గురించి చెప్పవలసి వచ్చినా, ఈ ప్రథమ, తృతీయ అధ్యక్షుల పేర్లు స్మరిస్తే చాలు.

ఈ నాడు, ఈనాటి అమెరికా అధ్యక్షుడు జనరల్ డ్వైట్ ఐసెన్‌హోవర్ మన దేశం వస్తున్నారు. ఈ సమయంలో మనకూ వారికీ ఉంటూ వచ్చిన స్నేహసద్భావ సంబంధాలు స్ఫురణకు వస్తాయి. భారత నాయకుడు నెహ్రూకు అమెరికన్ జాతీయ నాయకులు, పూజ్యులు అయిన వాషింగ్టన్, జెఫర్సన్, లింకన్‌లపట్ల ఎటువంటి అభిప్రాయం ఉంది, ఆధునిక అమెరికా అధ్యక్షులు రూజ్‌వెల్ట్, ట్రూమన్, ఐసెన్‌హోవర్‌లకు పండిట్ నెహ్రూపట్ల గౌరవాభిమానాలు ఎంతటివి అన్న ఆలోచన కలుగుతుంది.

పదేళ్ళ క్రితం నెహ్రూ అమెరికాను చూడబోయినపుడు అమెరికా జాతికి పితృపాదుడైన జార్జి వాషింగ్టన్ భవనాన్ని — మౌంట్ వెర్నన్‌లో నెలకొన్న దాన్ని సందర్శించడం జరిగింది. ఆ తరువాత జెఫర్సన్, లింకన్‌ల స్మారక చిహ్నాలను కూడా చూశారు.

జెఫర్సన్‌పై గౌరవం

"ఈ స్మారక చిహ్నాలను చూడడం అనేది కేవలం ఒక లాంఛనం మాత్రమే" అని నెహ్రూ ఒక సభలో నిష్కర్షగా అన్నారు... "ఎందుకంటే, వారెప్పుడూ నా హృదయంలో మెదులుతూనే ఉంటారు... పోతే ఇవన్నీ మనమనసులలోని గౌరవానికి భౌతికానువాదాలు. ఈ ఆలయాలకు తర తరాల ప్రజలు వెళ్ళి వాని పూజించాలి; ఆనాడు ఈ మహనీయుల హృదయాలలో దీపించిన ఉజ్జ్వలభావాలను తమలో కూడా వెలిగించుకోవాలి" అని పండిట్ జీ అన్నారు.

ఇలా ఆయన ఈ ముగురిని గురించి ఒకే ఛాయలో మాట్లాడినా, ముగ్గురిలోనూ జెఫర్సన్‌పట్ల విశేషమైన ప్రపత్తుంది. ఆయనకు ఈయనకూ అనేక విషయాలలో సామ్యం ఉంది. ఇద్దరూ కులీనుల కుటుంబాలకు చెందినవారు. ఇద్దరికిద్దరూ స్వతంత్రమైన విదేశాంగనీతిని నిర్మించి నిలుపుకోడానికి తమ యావచ్ఛక్తినీ వినియోగించినవారే. అన్నిటికన్న మిన్నగా నిరంకుశత్వాన్ని ఏవిధంగాను, ఏ రూపంలోనూ కూడా సహించక ప్రతిఘటించడం ఈ యిద్దరిలోను గొప్పగా చెప్పుకోతగ్గ లక్షణం.



"అమెరికా స్వాతంత్ర్యదాత" వాషింగ్టన్ — "ఓ కాప్టెన్! మై కాప్టెన్" లింకన్ — "న్యూడీలర్" రూజ్‌వెల్ట్

అమెరికా మహావ్యక్తులు

భారతరాజ్యాంగరచనా సమయంలో నెహ్రూ అధ్వర్యాన రాజ్యాంగ నిర్మాతలు పరిశీలించిన అన్యదేశ రాజ్యాంగాలలో జెఫర్‌సన్ రూపొందించిన 'అమెరికన్ స్వాతంత్ర్య ప్రకటన' దే అగ్రస్థానం. అందులోని మహావాక్యాలే నేడు మనరాజ్యాంగంలో "సాంఘిక ఆర్థిక, రాజకీయ రంగాలలో సమసర్మం" అని ప్రతిధ్వనిస్తున్నాయి.

అందుకే "జెఫర్‌సన్ సజీవుడై ఉంటే ఈనాడు, ప్రజాస్వామ్యవాదిగా మిమ్మల్ని కలుసుకుంటే ఎంతో సంతోషించి ఉండేవారు" అని అప్పటి విదేశాంగమంత్రి డీన్ ఆచిసన్ నెహ్రూతో అన్నారు.

ప్రధాని నెహ్రూ హృదయోద్యానంలో ప్రెసిడెంట్ లింకన్ వాడని పూవు. లింకన్ పట్ల నెహ్రూకు విశేష గౌరవాభిమానాలున్నాయి. కంచులో పోత పోసిన లింకన్ హస్తాన్ని ఒక అమెరికన్ విద్యావేత్త కొన్నాళ్ళ క్రితం ప్రధాని నెహ్రూకు కానుకగా ఇచ్చారు. దాన్ని నెహ్రూ ఆప్యాయంగా తీసుకొన్నారు. అది ఎప్పుడు ప్రధాని కార్యాలయంలో ఆయన బల్లమీద ఉంటుంది. "ఆ హస్తం వేపు తదేకంగా చూస్తే ఆ మహాపురుషుని దాస్యవిమోచకుని మహాత్త్వం బోధపడుతుంది" అంటారు.

* * *

రూజ్‌వెల్ట్

లింకన్, రూజ్‌వెల్ట్ యుగాల మధ్య 70 సంవత్సరాల వార ఉంది. అయినా, స్వేచ్ఛాస్వాతంత్ర్యాల విషయంలో ఆ యిరువురి తత్త్వాలూ దృక్పథాలూ ఒకే విధమైనవి. అందువల్లనే, లింకన్‌పట్ల గాఢమైన గౌరవం గల నెహ్రూ, రూజ్‌వెల్‌లు కలుసుకొని వుంటే, ఒకరినొకరు సులభంగా మరింత అర్థం చేసుకునే వారు అంటాడు అమెరికన్ జాన్ గంథర్. నెహ్రూ పట్ల తన తండ్రికి విశేషమైన గౌరవ ప్రపత్తులని ప్రెసిడెంట్ రూజ్‌వెల్ట్ కుమారుడు ఎలియట్ రూజ్‌వెల్ట్ అన్నారు. రూజ్‌వెల్ట్, నెహ్రూను ఎప్పుడైనా అమెరికా ఆహ్వానించారేమో తెలియదు గాని, 1941లో పండిట్‌జీ తన స్వీయచరిత్ర ఆన్‌వర్డ్ టు ఫ్రీడమ్' గ్రంథాన్ని రూజ్‌వెల్ట్‌కు పంపించారు. చాలకాలం తరువాత, 1949 లో నెహ్రూ హైడ్‌పార్క్‌లోని రూజ్‌వెల్ట్ మెమోరియల్ మ్యూజియంకు వెళ్లినప్పుడు అక్కడి అధికారి ఈ పుస్తకం తీసి చూపించారు. మొదటి పుటలో, ఆ పుస్తకం తనకు

అందిన లేఖ వేసుకొని సంతకం చేశారు రూజ్‌వెల్టు.

మన దేశంపట్ల, ఆ నాటి మన స్వాతంత్ర్యోద్యమంపట్ల రూజ్‌వెల్టుకు గల శ్రద్ధాసక్తులకు తార్కాణంగా చెప్పుకోతగ్గ సంఘటన ఒకటి గుర్తుకు వస్తోంది. 1942లో ప్రెసిడెంట్ రూజ్‌వెల్టు వ్యక్తిగత రాయబారిగా ఇక్కడి పారిశ్రామిక స్థితిగతులు తెలుసుకోవడానికి లూయిస్ జాన్‌సన్ వచ్చాడు. మన దేశంలో ఆ నాటి రాజకీయ ప్రతిష్టంభనపై నెహ్రూ అభిప్రాయాలు తెలుసుకోగోరుతూ జాన్సన్ ద్వారా రూజ్‌వెల్ట్ కబురంపారు. తన అభిప్రాయాలు బ్రిటిష్ సెన్సారు కళ్ళబడకుండానే రహస్యంగా తెలుపడానికి ఏర్పాట్లు చేశామనీ, తన రాయబారి జాన్సన్ విశ్వసనీయుడనీ రూజ్‌వెల్ట్ నెహ్రూకు లేఖ వ్రాశారు.

భారతదేశ శ్రేయస్సుపట్ల రూజ్‌వెల్ట్ శ్రద్ధకు నెహ్రూ కృతజ్ఞత తెలిపారు తప్ప అభిప్రాయాలు ఏవీ బట్వాడా చేయలేదు. జాతీయ కాంగ్రెసు స్వాతంత్ర్యోద్యమ విధానాలన్నీ బహిరంగమైనవేననీ, ఇపుడీ విధంగా తన అభిప్రాయాలను రహస్యంగా ఉత్తరాలద్వారా పంపడం ఆ విధానాలకు అనువైనది కాదనీ నెహ్రూ అన్నారు. చివరకు జాన్‌సన్ లేఖ లేకుండానే వెళ్ళిపోయాడు.

మన దేశానికి స్వాతంత్ర్యం లభించడానికి మన ఉద్యమం, పరిస్థితిగతులూ కాక, ఇతరత్రా బయటనుండి వత్తిడి తెచ్చిన వాటిలో అతిముఖ్యమైనది రూజ్‌వెల్ట్ కృషి. ఆయన తరచుగా బ్రిటిష్ పాలకులతో ఈ విషయమై వాదం వేసుకునేవారు. రెండవ ప్రపంచయుద్ధం చివరిరోజులలో భారతదేశానికీ, ఇతర వలసదేశాలకు స్వపరిపాలన లభించే మహా సన్నివేశాన్ని ఊహిస్తూ, స్వయంగా దర్శించాలని కుతూహలపడుతూ ఆయన ఎంతో ఆలోచన చేసేవారట. యాల్టా సమావేశంలో కూడా చర్చిల్‌తో ఆయన ఈ విషయమై గట్టిగా చర్చించారనీ, చనిపోవడానికి సరిగ్గా రెండు రోజుల క్రితంకూడా రూజ్‌వెల్ట్ ఇండియాలో స్థితిగతులను పరిశీలిస్తున్నారనీ పత్రాలలో దాఖలా ఉంది.

ట్రూమన్

ఇంతకీ నెహ్రూ అసలు అమెరికా వెళ్ళడం అనేది, ఆ తరువాతి అధ్యక్షుడు ట్రూమన్ ఆప్యాయంగా పదే పదే ఆయనను ఆహ్వానించిన ఫలితంగా జరిగింది. 1949 అక్టోబరు 13న నెహ్రూకు అమెరికా ఇచ్చిన స్వాగతంగురించి వ్రాస్తూ బ్రిటన్ రాజు, రాణీలు మినహా మరే విదేశీయునికీ ఇంతటి ఘనమైన స్వాగతం లభించలేదని ప్రసిద్ధ అమెరికన్ జర్నలిస్టు లూయి ఫిషర్ ఒక సందర్భంలో చెప్పారు. తూర్పు ఖండంలో ప్రజాస్వామ్యం భవితవ్యం అంతా జవాహర్‌లాల్ దేశం స్థితిగతుల మీదనే ఆధారపడి ఉంటుందని అమెరికన్ ప్రజలూ, పత్రికలూ కూడా గుర్తించాయి. అటువంటి దేశం నాయకుడికి చేయవలసిన సంత సత్కారమూ చేశాయి. నెహ్రూను తీసుకురావడానికి, ప్రెసిడెంట్ ట్రూమన్ తన స్వంతవిమానాన్ని లండన్ వరకూ ఎదుర్కోలు పంపించారు. నెహ్రూ వాషింగ్‌టన్‌లో దిగగానే ఆయనకు స్వాగతం చెబుతూ ట్రూమన్ అన్న వాక్యాలు స్మరణీయమైనవి: "భారతదేశానికి కొత్త మార్గం వెతుకుతూ ఉండగా కొలంబస్ ఈ అమెరికాను కనుగొనడం అనేది విధి నిర్దేశించిన మహత్తర ఘటం. ... ఈనాడు మీ యీ రాక కూడా ఒకవిధంగా అమెరికాను కనుక్కొని ఆవిష్కరించడమే కాగలదని ఆశిస్తున్నాను:"

ప్రధాని నెహ్రూ ఈ సాదర స్వాగతానికి కృతజ్ఞత తెలుపుతూ, తాము ఈ దేశాన్ని సందర్శించడానికి యాత్రికుడుగానే వచ్చాను తప్ప, ఆవిష్కర్తగా కాదని అన్నారు. తరువాత, 'గెస్టు' 'అతిథి' కలసి అమెరికన్ ప్రభుత్వ అతిథుల నివాస భవనం 'బ్లేర్ హౌస్'కు వెళ్ళారు. ఆనాటికి ప్రెసిడెంట్ భవనం 'వైట్ హౌస్' మరమ్మతులలో ఉన్నందువల్ల, ట్రూమన్ కూడా ఇక్కడే వుంటున్నారు. అదృష్టవశాత్తు లభ్యపడిన యీ అవకాశంవల్ల ప్రెసిడెంట్ ట్రూమన్, నెహ్రూలు ఇద్దరూ ఒకేయింట రెండు రోజులు బసచేసి ఒకరినొకరు మరింతగా తెలుసుకోడానికి, ఇతరత్రా వీలుపడేదానికన్న ఎక్కువగా తీరికగా చర్చలు జరపడానికి సావకాశం ఏర్పడింది.

ఐక్

1949లో నెహ్రూ అమెరికా వెళ్ళినపుడు ఆయనకు అనేక విశ్వవిద్యాలయాలు గౌరవపురస్సరమైన డిగ్రీలు ఇచ్చి సత్కరించాయి. వాటిలో కొలంబియా విశ్వవిద్యాలయం డిగ్రీ ఎన్నతగ్గది. అప్పట్లో దాని అధ్యక్షుడు ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్, ఆనాడు స్నాతకోత్సవంలో నెహ్రూకు స్వాగతం చెప్పారు.

నెహ్రూ సమాధానం చెబుతూ—"రాజకీయవాదులు సమకాలిక సమస్యలతో సతమతమవుతూ మార్గాలు ఆలోచిస్తారు. తత్త్వజ్ఞులు, మేధావులు సద్యవసానాలగురించి, భవిష్యత్తుగురించి ఆలోచన చేస్తారు. సేనాధిపతిగా మీరు (ఐసెన్‌హోవర్) గొప్ప కార్యవాదులనిపించుకొన్నారు. ఇటు విద్యాపీఠాధిపతిగా తాత్త్వికులు. ఈ విధంగా ఉభయత్రా ఆలోచించి, వర్తమానంలో సమస్యలు ఎదుర్కొంటూ భవిష్యత్తులో పరిణామాలను చూచుకొంటూ రెండిటినీ సమన్వయించి వ్యవహరించడంలో మీరు మాకు ఎంతో తోడ్పడగలరని నమ్ముతున్నాము" అన్నారు.

అయినా మొత్తంమీద, అమెరికా అధ్యక్షుడిలో సైనిక తత్వం ఎక్కువగా ఉన్నదని కూడా నెహ్రూ అభిప్రాయపడ్డారు. అందుకే, ఐసెన్‌హోవర్ అధ్యక్షుడుగా ఎన్నిక అయిన సందర్భంలో మాట్లాడుతూ 'సైనికుడికి యుద్ధంపై నిర్ణయాలు ఒప్పగించడం ప్రమాదం' అని అన్నారు. కాని ఆ తరవాత సూయజ్ వంటి అంతర్జాతీయ వివాదాలు యుద్ధం స్థాయికి పెరిగిన సందర్భాలలో ఐసెన్‌హోవర్ యుద్ధం చేయడంలోనే కాక, శాంతి సాధించడంలో కూడా సమాన నైపుణ్యం కలవాడని నెహ్రూ గ్రహించారు. అనేక సందర్భాలలో ఈ మాట అంటూ, "ఎన్నో సార్లు ప్రపంచాన్ని యుద్ధప్రమాదంనుండి తప్పించారు" అని ఐసెన్‌హోవర్‌కు జోహార్లు అర్పించారు.

ఈ అధినేతలిద్దరూ కలుసుకొని నేటికి మూడేళ్ళు అయింది. ఈనాడు తిరిగి, భారత చైనాసంబంధాలు ఉద్రిక్తమయే పరిస్థితులు ప్రబలుతూ ఉన్న ఈ సమయంలో ఢిల్లీలో సమావేశం అవుతున్నారు. అమెరికా భారతదేశాల పరస్పరసహకారం, సంయుక్త కృషి ఇతోధికం కావడానికి ఢిల్లీ సమావేశం మరింత దోహదం చేయగలదని ఆశించవచ్చు. ★


ఒకావిడ: 'అయితే పనిమనిషిని మాన్పించారన్నమాట. మళ్ళీ దొరుకుతారా ఏమన్నానా...... ఎందుకు మాన్పించినట్టూ?'

మరో ఆవిడ: 'అదికాదు పిన్నిగారూ-దాని వాలకం నాకు నచ్చలేదు. ఎంతసేపూ ఆయన మీదే దానికళ్ళు. అందుకని గట్టిగా బుద్ధి చెప్పాను.'


ఒకావిడ: 'ఎబ్బే ఉత్త తెలివితక్కువ పని చేశారు, పనిమనుషులకు కరువుగా ఉందికదా, ఆ చెప్పే బుద్ధి ఆయనకే చెప్పి, ఆ మాన్పించటం కూడా ఆయన చేతనే మాన్పించి, ఆ పనిమనిషిని మాన్పించకుండా......'


ఇంతలో ఆ 'మరో ఆవిడ' లేచి చక్కాపోయింది.

వస్త్రోత్పత్తిలో, జీవన ప్రమాణంలో అమెరికా, రష్యాల తారతమ్యం



(A) (B) (C)





(A) ప్రపంచజనసంఖ్యలో అమెరికా, రష్యాల శాతములను తెలియజేస్తుంది. జనాభాలో ఈ దేశాలకు భేదం తక్కువైనా, భారీపరిశ్రమలకు అత్యవసరమైన ఉక్కు ఉత్పత్తి (B చిత్రం) పెట్రోలు ఉత్పత్తి (C చిత్రం) అమెరికాలో కొన్నిరెట్లు ఎక్కువ.

(D) నుంచి (J) వరకు చిత్రాలు కొన్ని కొన్ని వస్తువుల ఉత్పత్తి ఎంతెంత ఉందో తెలియజేస్తాయి. (K)(L) ఆసంవత్సరానికి సంబంధించిన మరికొన్ని లెక్కలు. అదే సంవత్సరంలో రోడ్లమీద తిరుగుతున్న మోటారుబండ్ల సంఖ్యలను (M) తెలియజేస్తుంది.


వారానికి కార్మికుల సగటు వేతనాలు, వారానికి పనిచేసే గంటలు (N) తెలియజేస్తుంది. ఇక్కడ గమనించవలసినవిషయాలు కొన్ని ఉన్నాయి. రష్యన్ కార్మికుని జీతం వారానికి 200 రూబుళ్ళని చూపబడింది. నిజానికిది ఇంతకంటె తక్కువగా ఉంటుంది. ఎందుకంటే సరైన అంకెలు దొరక్క వేసిన అంచనాలు 125 నుంచి 190 రూబుళ్ల దాకా ఉన్నాయి. ఈ అంచనాలను 200 రూబుళ్లుగా ఇక్కడ చూపించాము. ఈ వేతనం లెక్కకి 50 అమెరికన్ డాలర్లతో సమానమైనా, ఆడబ్బులో రష్యాలోకంటే అమెరికాలో ఎక్కువ వస్తువులు కొనవచ్చు. రష్యాలో కోడిగుడ్డు 1 రూబులుంటుంది. ½ పౌను రొట్టె 1½ రూబుల్ ఉంటుంది. (అమెరికాలో ఒక కోడిగుడ్డు 6½ సెంట్లు చొ॥న 1/4 రూబుల్ ఉంటుంది.) రష్యాలో ఒక ఉన్నిసూటు 1000 నుంచి 1500 రూబుళ్ళవరకు ఖరీదుంటుంది. (ఉన్ని ఉత్పత్తి రష్యాలో చాలాతక్కువ. సం॥ నికి మనిషికి ఒక గజంకంటె లేదు. అంటే ఒక మనిషికి ఒక సంవత్సరానికి సూటుకి కావలసిన ఉత్పత్తికూడా లేదు.)

(O) వ్యవసాయంలో రష్యాచాలావెనుకబడి పోవటానికి వారి "కలెక్టివ్" పద్ధతులే కారణమని సామాన్యంగా భావించబడుతోంది. రష్యాలో అమెరికాలోకన్నా ఎక్కువమంది వ్యవసాయం చేస్తూన్నప్పటికీ (రష్యాలో సుమారు 4, 5 కోట్లమంది కర్షకులు, అమెరికాలో 1 కోటికంటె తక్కువమంది) ఉత్పత్తి అమెరికాలోకన్నా తక్కువ. ఒక అమెరికన్ కర్షకుడు '20' మందికి సరిపడధాన్యం పండిస్తే, ఒక రష్యన్ కర్షకుడు ముగ్గురు, నలుగురికి సరిపడేకంటే పండించటములేదు. ఎలువుల ఉత్పత్తి సంఖ్య


స్తుంది; ఇక్కడ ఈ రెండు దేశాల ఉత్పత్తి సంఖ్యలనున్న భేదం తక్కువయినా పంటలో మాత్రం చాలా తేడా ఉంటోంది. కమ్యూనిస్టులు కర్షకులను గర్భశత్రువులుగా పరిగణిస్తారు. ఎకరానికి పంటపంటలో పెరుగుదల 1913 నుంచి నేటివరకు రష్యాలో 14% కంటే లేదు. అమెరికాలో 1919 నుంచి నేటివరకు కనీసం ౭50% ఉంది.

(P) రష్యాలో ఉత్పత్తిసంఖ్య పెరుగుదల తక్కిన దేశాలకన్న వేగంగా ఉన్నదని నిరూపించటానికి కొన్ని సంఖ్యలు నిపర్యాసంగా చూపబడుతున్నాయి. వీటిలో అసలు సంఖ్యలు తెలుపకుండా ఒక నిర్ణీత కాలంలో ఉత్పత్తి ఎన్నిరెట్లు ఎక్కువయినదో చూపించటం పరిపాటి. ఈ సంఖ్యలను ఒప్పుకున్నప్పటికీ ఒక విషయంమాత్రం స్మరించాలి. స్వల్పమైన సంఖ్యనుంచి మొదలుపెడితే మరొక సంఖ్యవద్దకు వచ్చేటప్పటికి కొన్నిరెట్లు పెరుగుదల జరిగినట్లు నిరూపించవచ్చు. కాని మొదట్లోనే పెద్ద సంఖ్యతో ప్రారంభిస్తే రెండవ సంఖ్య దానికి ఎన్నోరెట్లుండదు. ఉదాహరణకు ముడిఇనుము ఉత్పత్తి సంఖ్యలను పరిశీలించి చూడవచ్చు. రష్యా 1918 లో 40 లక్షల టన్నుల ఇనుము తయారుచేసింది. 1958 లో 450 లక్షల తయారుచేసినట్లు తెలుస్తోంది. పెరుగుదల 11 రెట్లు ఉందన్నమాట. అమెరికా 1908 లోనే 240 లక్షలు ఉత్పత్తి చేసింది. ప్రస్తుతము ఉత్పత్తి 1200 లక్షల టన్నులను మించినా 1908 కంటె 5 రెట్లు మాత్రమే ఎక్కువయినదనిపిస్తుంది. అందుచేత చిత్రంలో 1860 నుంచి 1908 వరకు ఉత్పత్తి సంఖ్యలను చూపి ఈ తేదీలమధ్య సుమారు 10 రెట్లు పెరుగుదల ఉన్నదని నిరూపించవచ్చు.

అంతేగాక 1918-58 మధ్య రష్యాలో ఇనుము ఉత్పత్తి మొత్తం 400 లక్షలు పెరిగితే అదేకాలంలో అమెరికాలో కనీసం 1000 లక్షల టన్నులైనా పెరిగింది. అసలు మొత్తము ఉత్పత్తికంటే ఒక కార్మికునికి ఒక సంవత్సరంలో ఎంత ఉత్పత్తి అవుతున్నదో లెక్కవేస్తే అమెరికాలోనే ప్రపంచములోకల్లా ఎక్కువ ఉండటమేగాక రష్యాకంటె ప్రతిపరిశ్రమలోను కనీసం ఒకటి, రెండు రెట్లయినా ఎక్కువఉన్నట్లు స్పష్టమవుతుంది. ★



O-అమెరికా, రష్యాలలో వ్యవసాయోత్పత్తి



(P)

ముడి ఇనుము ఉత్పత్తి

ఐసెన్‌హోవర్

(8-వ పేజీ తరువాయి)

గొప్ప రాజకీయ వేత్త అని పొగిడారు,

ఇటీవల లిటిల్ రాక్‌లో జరిగిన జాతి కలహాల విషయంలో ఐసెన్‌హోవర్ విధానం శ్వేతజాతికి చెందని వారందరూ, ఈ జాతికి చెందకపోయినా కుల విభేదాల ననుసరించే భారతదేశపు వారు ప్రత్యేకంగా శ్రద్ధతో గమనించారు.

ఐసెన్‌హోవర్‌కు ముఖాముఖి చర్చలలో (pessonal diplomacy) దృఢమైన నమ్మకం ఉన్నది. "ప్రపంచ శాంతికోసం ఎక్కడికైనా వెళ్తా"నని అంటూనే ఉంటారు. అందుకనే మళ్ళీయాత్రమీద బయలుదేరారు. ఈమాటు మనదేశానికి కూడా వ[స్తు]న్నారు. ఒక అమెరికన్ అధ్యక్షుడు [మన] దేశానికి రావడమిదే మొదటిసారి. అమెరి[కా] భారతదేశాలు ప్రపంచంలోకల్లా పెద్ద ప్ర[జా]స్వామికాలు. రెండూ ఒకప్పుడు బ్రి[టిష్] వలసదేశాలే! మన స్వాతంత్ర్యోద్యమ[ంపట్ల] అమెరికా ఎప్పుడూ సానుభూతి చూపిస్తూ ఉన్నది. స్వాతంత్ర్యానంతరం ఉదార[ంగా] సహాయం కూడా చేస్తూనే ఉన్నది. (... వరకూ మనం అమెరికావద్ద పొందిన సహా[యం] సుమారు 850 కోట్ల రూపాయలు, ర[ష్యా] మనకిచ్చిన అప్పు 139 కోట్ల రూపాయల[ు]) అమెరికా ప్రతినిధిగా, వ్యక్తిగా కూ[డా] ఐసెన్‌హోవర్‌కు భారతదేశం ఘనస్వా[గతం ఇ]స్తుందనడంలో సందేహం లేదు.


లంకె బిందెలు
బాపు
బొమ్మలకథ
అయ్యా! అవి కొరివి దెయ్యాలు కావు- అక్కడ మనుషులే దెయ్యాలలా నటించి వాళ్ళని పీడిస్తున్నారు
అవును నాకు తెలుసు
కాదు-మీకు తెలీదు-తెలిస్తే అలా నిలవరు-వాళ్ళు లంకె బిందెల కోసం.....
పదండి చూదాం
మనకెందుకయ్యా బాబూ- తెలిసి పోని గొడవ-
అల్లంత దూరంలో-"కొరివి దయ్యాలు" కనబడ్డ చోటు నానాహడావుడిగా వుంది
ఫ్రాం-ఫ్రీం-ఫ్రూం-నువ్వెవరివో నా కెరిక- నీ తెరిక- నీ డెనికి నా కెరిక- మనికి నా కెరిక- చెప్పు- లంకె బిందెలెక్కడ భూస్థాపితం చేయించావు?
చెప్పండి తాతగారూ- ఆడబ్బు అలా పడుంటే ఏం లాభం- నే మునిమనవరాలికే లోపమూ రాకుండా నేచూస్తా చెప్పండి-
అంతలోనే.....
పెదకాపుగారో! పెదకాపుగారో!
ఇదాక ఆటంకమా! హుఁ! నేను ముందే జాగ్రత్త పడ్డా
అని తనసంచిలోంచి ఓ చిన్న పిండి బొమ్మ తీశాడు
కొంతదూరంలో వస్తున్న రాజు బాధతో "బాబోయ్" అని కేక పెట్టాడు



"శ్రీమతీ!" ఆఫీసుకి బయలుదేరేముందు మెల్లగా పిలిచాడు శ్రీయుత 'మూర్తి' జవాబుగా మనిషి రావాలి. శ్రీమతిని పిలిచినప్పుడు సమాధానం రాదు. కావలసిన మనిషే వస్తుంది.

"శ్రీమతీ" ఇంకొంచెం గట్టిగా పిలిచాడు. పిలిచి చాలిక నొక్కుతున్నాడు. అమ్మ తన గది ముందునుంచే అటు వెళ్ళింది. కావలసిన వాళ్ళకి పిలుపు అందనే అందదు. మధ్య మరెవరికో వినిపిస్తుంది.

అమ్మకి వినిపించేవుంటుంది అమ్మ నవ్వుతుంది. ఇలాటప్పుడు అమ్మ నవ్వితే తనకి బాగుండదు. చిన్నప్పటినుంచీ తన సంగతి బాగా ఎరిగివున్న అమ్మ ఇలాటప్పుడు ఎరగనివాణ్ణి చూసినట్టు చూస్తుంది. అలా చూస్తే అమ్మకి అర్థంకానిదేవో వున్నట్టు తను మొహం పెడతాడు—'నీకెందుకు మాగొడవ!' అన్నట్టు. కాని అమ్మ ఊరుకోదే! తన పిలుపు శ్రీమతికి అందిస్తుందొక్కోసారి. 'అబ్బాయి పిలుస్తున్నట్టుంది. వెళ్ళిరా అమ్మా' అంటుంది. అది తన కిష్టం ఉండదు. మధ్య అమ్మ ఎందుకో చెప్పడం! అమ్మ తెలీనట్టుండాలి. వినబడనట్టు ఊరుకోవాలి. ఎప్పుడూ ఇది మామూలే! తన పిలుపు శ్రీమతికి వినిపించదు. చిటిక - ఈల - చిన్న నవ్వడి - వీటితో తను పిలుస్తున్నట్టు శ్రీమతి గ్రహించదేం! వినిపించకేం? నటన?

"ఆ సమానం గదిలోకివచ్చి కూర్చుంటే బాగుండదండీ."

అదేవిటి! ఎందుకు బాగుండదు? తమ కోసమేగా ఆ గదిని రెండురోజుల క్రిందట ప్రత్యేకించినది. పిలవడంలో తప్పేముంది? తామిద్దరూ నవదంపతులు. పైవాళ్ళకి ఆమాత్రం ఇంగితజ్ఞానం వుండద్దూ, ఆ మాట తనంటే "ఎంతదూరంలో వున్నా మీ చిటికలూ, ఈలలూ వినిపిస్తాయిగాని వెంటనే పరుగెత్తుకు రావాలంటే ఎలా-సిగ్గేస్తుందండీ" శ్రీమతి సిగ్గుపడితే బుగ్గలు ఎఱ్ఱనై, చిరునవ్వు దాచుకోడానికి విఫలప్రయత్నం చేస్తాయి.

"ఈ పెద్దవాళ్ళంతా వాళ్ళ కాలంలో మనకంటే పడిచచ్చేవాళ్ళు తెలుసా" అంటాడు తను.

"మీరు మరీను" అంటుంది శ్రీమతి.

బొమ్మలద్వారా తను విన్న కథలు చెప్తాడు. వాటికి జోడుగులు పెట్టి- తాతలూ పెదనాన్నలూ వాళ్ళవాళ్ళ భార్యల్ని కలుసుకోడానికి ఎలాటి సాహసాలు చేసుబోయి "విలన్"లుగా వున్న పెద్దవాళ్ళ చేతిలో పడిపోయేవారో చెప్తుంటాడు. శ్రీమతికి నవ్వొస్తుంది. శ్రీమతి నవ్వితే బుగ్గలు సొట్టలు దేరుతాయి. సొట్టలుదేరిన బుగ్గలు విచ్చిన గులాబీల్లావుంటాయి. గులాబీలంటే తనకిష్టం. గులాబీలను ఆఘ్రాణిస్తాడు. ముద్దుపెట్టుకుంటాడు. అందుకోసమే శ్రీమతి నవ్వు తనకి కావాలి!

'ఏంచేస్తున్నట్టు! ఇంకా రాదేం!'

"శ్రీమతీ" గట్టిగా పిలిచాడు...బాబిగాడు వీధిలోకి జారుకుంటున్నాడు వెనక! తనని చూసి తక్కున ఆగిపోయాడు. మరోసారయితే కోపపడేవాడే గాని—"బాబిగా, వదిన ఏంచేస్తోందిరా?" వాడు దెబ్బలు తప్పాయని సంతోషించాడు. "బట్టలకి సబ్బు పెడుతోంది," అన్నాడు.

"నే నాఫీసుకి పోతున్నానని చెప్పు"

"అలాగే అన్నయ్యా" అని బాబిగాడు వీధిలోకి పోతున్నాడు, వదిన అడిగితే చెప్దామని కాబోలు!

"ఒరేయ్ బాబీ! ఎక్కడికిరా. ముందు వెళ్ళి నేనాఫీసుకి పోతున్నానని చెప్పిరారా"...అలాగే నంటూ బాబి లోపలికి వెళ్తూంటే అమ్మ ఎదురుగా వచ్చింది. బాబిగాడికేదో పని పురమాయించింది. అన్నయ్య ఫలానా పని చెప్పాడన్నాడు కాని "వెళ్ళరా... నే చెప్తా లేరా నాయనా! అమ్మాయి సబ్బు చేస్తో వుంది" అన్నది. అందుకే అమ్మకి తెలియకూడదనుకుంటాడు తను. అమ్మకి తను శ్రీమతిని పిలుస్తున్నట్టు అర్థంఅయింది. అర్థం అయినట్టు మాట్లాడితేనే తనకి బాగుండదు.

అమ్మకి తెలియదు! ఏమీ అర్థంకాదు!

"నువ్వే బూట్లు వేసుకున్నావా! పోనితే, అదిదో పనిలోవుంది. నువ్వెళ్ళు నాయనా! నే చెప్తాలే!"

'అమ్మ ఇంత అమాయకు రాలేంవిటి!'

"నా పెన్ను కనిపించడం లేదమ్మా" అలా అంటూనే జేబులో పెన్ను వెంట జేబులో దాచాడు మూర్తి.

"వెతుక్కోలేక పోయావ"

గొప్పవుపాయంవేగాని తను అపని చెయ్యనక్కరలేదు.

"ఏమో! ఎవరు తీశారోగాని ఎక్కడా కనిపించలేదు"

"ఎవరు తీస్తార్రా బాబిగాడికి తెలుసుకదా తీస్తే కొడతావని. అమ్మాయి తీసిందేమో కనుక్కుంటా ముందు..." అంటు అమ్మ వెళ్ళిపోతోంది.

"ఎక్కడో పెట్టారో తీసినవాళ్ళకే తెలుస్తుంది. కనుక్కుంటే మట్టుకు మనకి దొరుకుతుందా?" అన్నాడు మూర్తి-అమ్మ వినిపించే వ్యంగ్యం.

అబ్బ! అదేవిటి! అమ్మ మళ్ళీ అలా నవ్వుతుంది!

"అమ్మాయి తీయలేదట్రా"— అ[ంటోం]ది.

"మరేమయింది. కొత్త చూడటా బద్ధకంగా! నేనాఫీసుకిపోతున్నా" ఇట్నే మూర్తి.

"అమ్మాయ్! ఒక్కసారి వెళ్[ళు] అమ్మా. నువ్వెళ్ళకపోతే వాడి కాప[ురం] దొరకదులావుంది. ఆఫీసుకి ఎలావెళ[తా]మని!" అన్నది అమ్మ.

శ్రీమతికి కొంచెమైనా ఇంగిత జ్ఞ[ానం] లేదేం! అమ్మకి తను పిలుస్తున్నట్టు తె[లి]యకూడదు...శ్రీమతిని చూడకుండా ఆఫీసుకి వెళ్తే ఏదోలా వుంటుంది. ఉదయం నుంచీ సాయంత్రంవరకూ కొన్ని యుగాలలాగా గడపాలి. వెళ్ళేముందు శ్రీమతి మాట్లాడాలి. నవ్వించాలి. శ్రీమతి సిగ్గుపడుతుంది. బుగ్గలు ఎఱ్ఱగులాబీలై సొట్టలుపడతాయి. తను...శ్రీమతి వచ్చింది మాటాడలేదు. చూస్తున్నాడు. తన మూర్తిముఖంలోకి చూడగానే శ్రీమతి నవ్వువచ్చినది. నవ్వుదాచుకొన్నది.



...ని గంధర్వలోకం. ఆ లోకంలో "మధుర సుషమాసుధాగాన మంజువాటి." ...ంగులో ఒక వియోగగీతిక. ఆ వియోగగీతిక పేరు దేవులపల్లి కృష్ణశాస్త్రి.

మూడు నాలుగు దశాబ్దాల క్రితం కృష్ణశాస్త్రిగారి "కృష్ణపక్షం" సాహిత్యలోకంలో సంచలనం కలిగించింది. "...కవిత్వం అంటే ఇదే" అని అధునాతనులు ...కాశానికెత్తేస్తే, "కవిత్వంఅంటేఇదా?" అని ...నాతనులు నేలకు దించేశారు. ఈ భూమ్యా...కాశాలమధ్య కృష్ణశాస్త్రిగారి విలక్షణ ...తా విహంగం "నవ్విపోదురుగాక నాకేటి ...కి నా యిచ్ఛయే గాక నాకేటి వెఱపు?" ... స్వైరవిహారం చేసింది. అప్పటి యువ...ంలోని వా రెందరో ఆయన భావప్రభా...నికి లోనయ్యారు. ఆయనలా కవిత్వం ...యాలనే కాదు, ఆయనలా కనబడా... కూడా ప్రయత్నించేవారు. పాత ...త్వంమీద తిరుగుబాటులా విచ్చలవిడిగా ...రిగిన జుట్టు, గ్లాస్గో పంచ, లాల్చీ, వల్లె...టు, కళ్ళకు కాటుక మొదలైన హంగు...తో రంగేళీలా తిరిగే ప్రతివాణ్ణీ, భావ...లా ఉన్నాడే అని జనం అనుకునేలా ...రాయన. అలా తమను వేషభావాలలో అనుకరించిన వారినే కాబోలు కృష్ణశాస్త్రి గారు వేళాకోళం చేస్తూ,

> మెరుగుకళ్లజోళ్లు, గిరజాలు. సరదాలు
> భావకవికి లేని వేవిలేవు
> కవితయందు దప్పు గట్టివా డన్నింట
> విశ్వదాభిరామ వినురవేమ''

అని వ్రాశారు.

తెలుగు వెలుగులు 13

"దేవులపలి వంశమున దేవులు పుట్టిరి నేడు" అని చెళ్ళపిళ్ళ వారు ప్రస్తుతించిన కవి పండితులవంశంలో జన్మించారు కృష్ణశాస్త్రి గారు. ఇటు తెలుగుకవుల మెళకువలు. అటు ఆంగ్ల కవుల కాల్పనిక వాదం రెండూ ఆకళించుకుని రచన సాగించారు. కుసుమ సుకుమారమైన పదజాలంతో, అంతకంటె సుకుమారంగా ఊహించిన భావజాలంతో ఇంద్రజాలం చేశారు. ప్రతిమాటకీ రంగు, రుచి, వాసన ఉంటాయని వారి సిద్ధాంతం. మాట మాటనీ సానబట్టి, మెరుగుపెట్టి మరీ వాడారు.

వారికవిత్వంలో వెన్నెలలు విరహవీణా తరంగ తరళ తంత్రీగతులతో చలిస్తాయి. ప్రాణసఖుడు పంపిన పల్లకీ, ప్రణయవల్లకిలా, ప్రపవధరవ సంతతవల్లికలా, శక్రచాప వక్రరేఖలా, మధుస్వప్న శాఖలా ఉంటుంది. అంతరాంతరము దేవదేవుని అన్వేషణ కాగా, మాటకీర్తనం, మనికినర్తనం అవుతుంది. ఇలాంటి చిత్రమైన ప్రయోగాలు కొల్లలుగా చేశారు. అందమైన పువ్వుని రేకురేకునా తుంచివేస్తే, ఏమీ మిగలనట్లు, అప్పుడప్పుడు కృష్ణశాస్త్రి గారిసమాస సమాహార హారంలోని పదాలరేకులు విడదీస్తే ఏమీ మిగలదు. అలాచేసినవారు ఆయనది అర్థంలేని వ్యర్థకవిత్వమని ఆక్షేపించడం జరిగింది.

ఏదో అందని అందంకోసం, అగుపించని ప్రేయసికోసం, ఇంచుమించు ఆ ప్రేయసి మాదిరిగానే ఉండే భగవంతునికోసం కృష్ణశాస్త్రి గారు పడిన విరహవేదన కవిత్వమైంది. ఆయనకు కవితావస్తువుకంటె కవితాభావమే ముఖ్యం. ఏం చెబుతున్నామనే దానికంటె, ఎలా చెబుతున్నామనేది ప్రధానం. ఆకలి పాటలుపాడినా కాకలీస్వరంలోనే పాడారు. కాని శాస్త్రి గారికవిత్వంలో ఎంత ఆవేదన, అశాంతి, అసంతృప్తి కనిపిస్తాయో జీవితంలో ఆయన అంతరసికుడు, సౌమ్యుడు, హాస్యప్రియుడుగా కనిపిస్తారు. కవిత్వానికి వ్యంగ్యం, ధ్వని ముఖ్యమని ఒక సంప్ర...తాలంకారికుడన్నాడు. శాస్త్రిగారి సంభాషణకు కూడా ఈ అలంకారసూత్రం అన్వయిస్తుంది. వేదిక ఎక్కి మాట్లాడుతున్నా, వేదికదిగి మాట్లాడుతున్నా, గోజా పూల రెమ్మతో కొడుతున్నట్లు, పొడుస్తున్నారో పొగడుతున్నారో తెలియని విధంగా ఉంటుంది.

ఆయన కవితాధార ఎండిపోయినా, కవికుమారుడులా కనిపించడంమటుకు మానలేదు. తలగడలుగా ఉపయోగించడానికి చాలినన్ని రచనలు ఆయన చేయలేదు. కాని నవ్యసాహిత్యంలో వారికొక ప్రముఖస్థానం గడించిపెట్టడానికి ఆ వ్రాసినవి చాలు. ★

నేను ఆఫీసుకి పోతున్నా!

...జాకెట్టుకి సబ్బుపట్టించాను. పిలిచా...'' అన్నది.

'ఎందుకుపిలిచారు' అన్నట్టు చూసింది ...తి ప్రశ్నార్థకంగా.

"నేనాఫీసుకి పోతున్నా'' అన్నాడు ...తి.

'ఎందుకు పిలిచానో తెలియదా నీకు మాత్రం' అన్నట్టు దగ్గరకి చేరి శ్రీమతి జు... పట్టుకుని వేలికి చుట్టుకుంటూ చూశాడు మూర్తి.

"మీకు అలవాటైపోయింది. చిన్నపిల్లలై పోతున్నారు" అన్నది శ్రీమతి.

"మరొకళ్ళు తయారయే వరకూ ఇద్దరం చిన్నపిల్లలమే" మూర్తి శ్రీమతికళ్ళలోకి చూశాడు. శ్రీమతి విశాలమైన తన పెద్ద కళ్ళను పక్కకు తిప్పుకొని "ఫోండి" అన... విచ్చిన గులాబీల్లా బుగ్గలు సొట్టలు దేరాయి. గులాబీలంటే తనకిష్టం.

గులాబీలను ఆఘ్రాణిస్తాడు.

గులాబీలను ముద్దు పెట్టుకుంటాడు. ★



వేటూరి సుందరరామమూర్తి

ఒక సాయంకాలం సరిగా ఎత్తిపోతలవైపున మళ్ళీ రఘూ జానపదగీతం హార్మోనియంపై పలికించి, తానూ పాడాడు. రజని అప్సర కన్నెలా తూరేగాలిలో తేలినాట్యం చేసింది. రఘూ సంగీతం రజని నాట్యానికి హేతుభూతమైనట్టే.

రజని నాట్యం రఘూ సంగీతానికి సాధన. అంతేకాదు ఆమె సాన్నిహిత్యమే అతనికొక మధురసాహిత్యం. ఆమెతో స్నేహాన్ని అభిలషిస్తుంది అతని ఆత్మ. ఆమె సాక్షాత్కారంకోసం తపిస్తాయి అతని కళ్లు. ఆమె నాట్యం అతని సంగీతానికి స్వరకల్పన చేస్తుంది. ఆమె ముఖకవళికలు, కదలికలు అతని రాగప్రస్తారంలో కళలై మెరుపులై రసతేజం కలిగిస్తాయి. రజనీ రూపప్రకృతిలో అతని హృదయారామం వసంతశోభలతో విరబూస్తుంది. ఆమె అతనికి బహిఃప్రాణమైనది.

చీకటిపడుతున్నది. కోనకు తూర్పు దిశన వెనుకనే రఘూ రజనీ కూర్చున్నారు. ఆమెకు పాటపైపైనే దృష్టి. అతనికి ఆమె సౌందర్య పరిశీలనమే పని. ఆమె అతను వినిపించే సంగీతానికి ముగ్ధురాలు అవుతుంది. అతను ఆమెలో వినిపించని మధుర సంగీతం ఊహించుకుని మానసశ్రవణాలతో విని పులకిస్తాడు. కోనలో సంబరలు ముగిసి పక్షం గడిచింది. అప్పటినుంచీ రఘూ పాటపైన సుగలీలు కదులలేదు. కొన్నాళ్ళు అక్కడే ఉంచి అప్పుడప్పుడు పాటపాడి వినిపించమన్నారు. దానివల్ల వాళ్ళ కోనలో చక్కని నాట్యకళ అభివృద్ధి అవుతుందని వాళ్ళు ఆశించారు. సప్తస్వరాలలో 'మొదటి రెండూ' అని ఆమోదించాడు రఘూ. అప్పటినుంచీ ఆ కోనకు అతడు రాని సాయంత్రం లేదు. గంటల తరబడిగా రజనితో ఏకాంతం అతనికి అనుకోకుండా లభ్యపడింది. క్రమంగా ఇతర సుగలీపడుచులు రావడం తగ్గించారు. అతని సంగీతం ఆమెకే ఉద్దేశించి పట్టున్నది.


ఆ రోజు చీకటిపడుతున్న వేళ. కోలగా ఉన్న దశమిచంద్రుడు నింగిపై బారెడెత్తున తూర్పుకోనలోనుంచి తొంగిచూశాడు. అపత్సన్న్యాసం పుచ్చుకుని కన్నుమూసిన తాత్వికునిలాగ సూర్యుడు కావిచెన్నుతో అస్తంగతుడైనాడు. ఎదురుగా తాడిచెట్టు ఎత్తునుంచి జీవనభారం మున్నూట అరవై రోజులు ఎత్తిపోసే ఎత్తిపోతల జలపాతం. ఆ జలపాతంలోని షడ్జమం గాంధార రాగానికి మేళవించవచ్చు. అలా మేళవించుకుని అతనేదో ఆలాపన మొదలుపెట్టాడు. పాటపైపైన మోచేయిని ఆన్చి ముందుకు ఒరిగి రఘూ ముఖంలోకి చూస్తున్నది రజని. ఆమె అలా కళ్ళుమూసుకున్నది. ఆమె సంగీతంలో అలా కరిగిపోవడం పరిపాటి. ఆమె కనులుమూసిన వేళ సచేతన చంద్రకాంత శిల్పంలా ఉన్న ఆమెలావణ్యరూపం రఘూ కన్నులారా చూశాడు. అందమైన కోనలో ఆమె చందమామ వంటిది. నిటనిలువునా మధురమైన చెఱకుగడకు కాయకాసి పండుపండుతే ఎంత మధురంగా ఉంటుందో తెలియదు కాని — అందాలకోనలో ఆమె అంత అందమైన కుందనపుబొమ్మ! ఇలా రఘూకు విచిత్రాలోచనలు. అతడు క్రమంగా ఆలాపనఆపి ఆమెనే చూస్తున్నాడు. ఆమె నెన్నుదురున వింతపోయగాలొలికించే ముంగురులు గాలి వాగల తాకిడికి ఉంగరాలై చెదురుతున్నాయి. శిరత్కాల సితచంద్రికలు గుట్టుచప్పుడు కాకుండా చుట్టుప్రక్కల వ్యాపించాయి. విసరికొట్టడం తగ్గించి వాలుప్రొద్దు చలిగాలులు మంద మందంగా వచ్చి పలకరిస్తున్నాయి. ఆమెమెడ స్ఫటికంలా స్వచ్ఛంగా, నాజూకుగా కొంచెం పొడుగ్గా ఉన్నది. ఆమె ముక్కు మొవ్వు నుంచి వెలువడి వికసించక ముందున్న మొగలిమొగ్గలా నునుపై కొనదేరి ఉన్నది. ఆమె కనుబొమ్మలు ధనుస్సులు కావు. అవి నీలి హంస గాలిలో తీరికగా జాచిన రెక్కల్లా ఉన్నాయి. ఆమెముక్కూ, కనుబొమలూ ఒక చిత్రస్ఫూర్తి కలిగి కొసముక్కు గల వైరాయించ నీలి



★ జీవనరాగం ★

రెక్కలు చాచి తీరిగ్గా తేలి గాలిలో ఎగసిపోతున్నట్లు ఉన్నది.

ఆలాపన ఆగిపది. కొన్ని క్షణాలకు ఆమెకు మెలకువ కలిగింది. మసక వెలుగులో రెండు నక్షత్రాలు తళుక్కుమన్నట్లు ఆమె కళ్ళు మెరిశాయి. ఎటూ తోచక అతను ఆకాశం





సికింద్రాబాదు బ్రాంచి: 7-2-148 ... పాత పోలీసుస్టేషను ఎదుట.

వంక చూశాడు. చంద్రుడు, తారకలు, తెలిమబ్బులు, హాయిగా విశాలంగా ఉన్నాయి. ఆమె కళ్ళు తెరచి అలానే ఉండిపోయింది.

చంద్రుడనే చంద్రకాంతశిల తన ఆలాపనకు కరగి ఆవిరులై తెలిమబ్బులుగాను చినుకులై చుక్కలుగాను ద్రవీభవించినట్లు ఆకాశం కేసి చూస్తూ రఘూ ఊహించుకున్నాడు. చినుకులురాలిన చంద్రకాంత శిలాద్రవం రజనిపై కురిసినట్లు ఆమె ధరించిన అద్దాల రవిక ధగధగ మెరిసింది.

అతడు హార్మోనియం మీటలునొక్కుతూ ఆమెవైపు చూసి ఒకమాట అడిగాడు. 'ఆ చందమామ, నక్షత్రాలు నీ కెలా కనిపిస్తున్నాయి.' ఇదీ ప్రశ్న - ఆకాశసంచారద్యుతులు కళ్ళలో ప్రతిఫలించగా ఆమె మెడసారించి తల పైకెత్తి ఒయ్యారంగా చూసింది. అప్పుడామె సారంగివలె ఉన్నది.

అతని ప్రశ్నకు ఆమె చెప్పిన సమాధానం ఆమె అంతటి అందంగాను ఉంది. నేలపై నూకలు చల్లినట్లు చుక్కలన్నీ చెదరిపడి ఉన్నాయి. కోలగా ఉన్న చందమామ తన తెలిపావురంలా ఉన్నది. పావురం నూకలు ఏరుకు తింటున్నట్లున్నదని రజని సమాధానం చెప్పి చమత్కారంగా నవ్వింది!

రెండు కొండల నడుమ అనంతంగా కృష్ణ ప్రవహిస్తున్నది. అందులో ఒక కొండ ముందుకువంగి రెండవ కొండను చుంబించబోతున్నట్లున్నది. జీవితంలో సంయోగం కోరే ప్రేయసీ ప్రియుల మధ్య తెలియకుండా జారిపోయే కాలసరిత్తులా ఉన్నది కృష్ణవేణి. రఘూకు ఆ దృశ్యం అలా అనిపించింది.

'రజనీ'—కోకిలపిల్లని ఎత్తుకున్న సాధకునిలాగా రఘూ కంఠం కొత్తగా పిలచింది. ఆమె సూటిగా అతని కళ్ళల్లోకి చూసింది. అతనిగొంతు వెనుకాడి మాటరాలేదు. 'ఏందోరా' అని అడిగింది రజని.

'నాతో పట్నం వస్తావా'

మూటకట్టిన బొండుమల్లెలు గుమ్మరించినట్లు మురిపాల పాలనవ్వు నవ్వింది రజని.

'దేనికి' అని అడిగింది.

తాను సమాధానం చెప్పలేని తొలిప్రశ్న ఎదురొక్కన్నాడు రఘు. ఆ ప్రశ్న అతనిలో పేరుకున్న మనోవికారం ప్రకటింపజేసింది.

'నీ ఆట నా పాట కలుపుకుని బ్రతుకుదాం' అతను అన్నాడు.

'అయితే నన్ను గనిపెట్టుకున్న వాళ్ళేమవుతారు దొరా' సూటి చూపులకు అనుగుణంగా ఆమె తిరిగి ప్రశ్నించింది.

'నీతోనే ఉంటారు. నీవు సంపాదించి పెడితే తింటారు' అంటూ ఆమె అపరంజి

చేతిని కిన్నెరలా తన చేతిలోనికి తీసుకున్నాడు రఘు.

ఆ తీసుకున్న చేయి క్షణం నిట్టాగ్గా బిరుసుగా బిగుసుకుపోయింది.

మరుక్షణంలో దంతపుగాజుల గలగలతో సున్నితమైనటువంటి ఆ చేయి రఘూ చేతిలో నుంచి జారిపోయింది.

ఆమె కదిపిన చేతినంతపుగాజుల గోణుగుడు కిన్నెర అపశ్రుతులు పలికినట్లున్నది.

జానపదుల అమాయికత్వాన్ని తక్కువ చేసి చూస్తున్నావుసుమా అని హెచ్చరించినట్లున్నది.

తలలో ఏదో గుట్టు రట్టుకొని రాకాసి రచ్చకెక్కి వికటాట్టహాసం చేసినట్లున్నది.

ఆమె తనలో ఆలపించకుంటున్న కళ్యాణీరాగంలో రెండు దీపకరాగ విషమూర్ఛనలు వినిపించినట్లున్నది.

అతని మతిమెత్తని హృదయంపై రాళ్ళవడగళ్ళ జడివాన కురిసినట్లున్నది.

'పోనీ ఆపి మాటమీరావు సరే-గంత తక్కువ జాతిగ ఎంచుకోకేవు దొరా' అని గుండెసపుచెంగు విసురుగా త్రిప్పుకుంటూ దూరం జరిగి ఆమె ఈ మాటలన్నది. పొగరుబోతు జ్రెరిపోతు పొగరుపాన తోక విసరి చెళ్లున కొట్టినట్లున్నది ఆమె వైఖరి. రఘూ నిశ్చేష్టుడైనాడు.

ఆలోచన పెడదారినిబట్టి పరుగులుపెట్టి బోర్లపడగా అతని మనస్సు ఝణికినట్లున్నది. ఎదురుగా ఎత్తిపోతల నిరంతరపతనానికి గుర్తుగా కనిపించింది.

రజని అదరిపడి ఎదర చెట్ల గుబురుపై చూపులు గుచ్చి చూసింది. రఘూకు భయం వేసింది. అక్కడ ఏదో కదలిక కనుపించింది. ఎవరో మసలినట్లున్నది. అంతలో గుబురుల చాటుగా ఎవరో పరుగెత్తినట్లున్నది. రఘూ గుండె దడదడలాడింది.

అప్పటికి తానెంతటి అవస్థలో ఉన్నదీ రఘూకు అర్థమైనది. ఒక వేళ ఏసుగాలీవీరుడో చూస్తే అనుమానించి తనను ఏమి చేసినా చేయగలడు. వారితో స్నేహం ఎంత తీయనిదో కయ్యం అంత కరుకైనది. ప్రాణాంతకమైనది, తానేస్థితిలో ఉన్నదీ అతనికి అర్థం కాలేదు. విసరుతున్న గాలులు అక్కడినించి పొమ్మని ముందుకు తోస్తున్నాయి. చంచలాలైన మేఘాలు పరుగెత్తమని తొందరిస్తున్నాయి.

రజని లేచి నిలబడింది. అతనూ లేచాడు. ఆమె అతనివైపు చూసింది. అతనికళ్లు నిర్లిప్తంగా నిర్వికారంగా ఆమె కళ్లను చూశాయి. ఆమెకళ్ళు పాటపెట్టి పైకిప్రాలినాయి. రఘూ ఆమె ముఖమే చూస్తున్నాడు. 'పొద్దువాటారింది. పోతా దొరా' అన్నది ఆమె. ఆమెకళ్ళు పరిసరాన్ని భయంగా అనుమానించినట్లున్నాయి. అంతలో మువ్వలు సవ్వడించాయి. ఆమె వెన్నెల పొరలలో కలసిపోయింది.

రఘూ యింటికి చేరుకున్నాడు. వెంకన్న యింట్లో లేడు. పూర్వం ఎంతో ఉల్లాసంగా ఉన్న ఆయిల్లు ఇప్పుడు బిక్కుబిక్కు మంటున్నది. తన మనస్సు కూడా అట్లాగే బిక్కు బిక్కు మంటున్నది అతనికి ఏమీ తోచలేదు. ఒంటరితనం భయపెడుతున్నది. వెంకన్న ఉంటే బాగుండును అనుకున్నాడు. అతను లేడు. హార్మోనియం ముందుపెట్టుకూర్చుంటే కొంత తోస్తుందేమో ననిపించింది. దానితో తన నావేశించిన భయంకూడా కొంత తొలగవచ్చు. మనస్సు ఊరకే ఉంటే భయం వేస్తుంది. హార్మోనియం జ్ఞప్తికి వచ్చింది. వెంటనే రజని తన ముందు నిలచినట్లయింది ఆమె తన నిక్కడ తిరస్కరించినది. రాగిణి ఇట్లా తిరస్కరించేదా. ఈ ఊహ తనకు విచిత్రమనిపించింది. రాగిణి తన మనస్సులోకివచ్చి యెంత కాలమయింది! ఆ విష వ్రాసిన జాబులకు తాను జవాబులుకూడా సరిగ్గా వ్రాయటం లేదు. రజని తన మనస్సును ఆకర్షించింది. ఆమె శరీరంలో సంగీతం ఉంది. ఆమెపాదంలో లయ ఉంది. ఆమె అంగభంగిమల్లోభావనా సామగ్రి ఉంది. ఆమె నవ్వుతుంటే రాగం వినిపిస్తుంది. ఆమె మూర్తి రాగమేళ-రాగిణిలో ఈ విశేషాలు ఉన్నట్లు తనకు ఇప్పుడు అనిపించడం లేదు. ఆమె అందము వేరు. ఈమె అందము వేరు.

రజని సితచంద్రికాహ్లాద రజనిమ్తాల. ఆమె, పండువెన్నెలలో వెన్నలో తేనెపోసి రంగరించి చేసిన బొమ్మలాగ ఉంటుంది. స్నిగ్ధమైన ఆమె చెక్కుటద్దాలు ఆరపండిన బంగనపల్లి పసిమితో నునుపుగా ఉండి ఆమె అందానికి శోభనిస్తాయి. నిడుపాటి ఆమె చేతులు, కోసదేరిన ఆమెముక్కు, విజయ చంద్రునివంటి ఆమెనవ్వు—కేవలం ఈభౌతిక సౌందర్యానికి రఘూ ముగ్ధుడయినాడు. ఆమె నర్తన అతని సంగీతానికి లయకాగా, ఆమె రూపు అతనికి నేత్రానందనమైనది. ఉల్లాసమైనది. ఆమె సాక్షాత్కార మాతని మనోవనిలో శరదిందుచంద్రికలను వెదజల్లుతుంది. ఈ తలపులు నిండిన వేళ బోదెవంకరతిరిగిన దూరపు తుమ్మచెట్టుసయితం అతనికి ఆమె నిలుచున్నట్టే కనిపిస్తుంది. గలిబిలి అలలఅలవోకసవ్వడులు కూడా ఆమె కాలి అందెల సందడులై ఆమె వస్తున్నట్టే అనిపిస్తుంది.

రఘూ రాగిణిని గూర్చి కూడా ఆలోచన చేశాడు.

రాగిణిలో అందం లేకపోలేదు. కాని అది కేవలం అందంకాదు. అందానికి అనుబంధంగా ఆమెలో ఏదో ఆకర్షణ ఉన్నది. అది దైహికమైనది మాత్రము కాదు. ఆమె రూపు ఉల్లాసకరముకాదు. కొన్ని పవిత్ర భావనలు రేకెత్తించ గల ఆకృతి ఆమెలో



★ జీవనరాగం ★

ఉన్నది. ఆమె మధురానురాగ కలిత. ఆర్ద్రిముఖంలో సంస్కారం మహత్తరమైనదిగా భావనా చలిత. భయ వినయ కందళిత, ఆమె దేశదేశాలకు ఆవేశాలు ధర్మ సందేశాలు ద్యోతక మౌతుంది. ఆమె కంఠంలో ఆర్తీ మాధుర్యమూ ఉన్నాయి. ఆమె గానం అతనికి హితవైనది. ఆనందకరమైనది. అతని సంగీత కల్పనకు ఆమె పట్టుగొమ్మ. అతని నానారాగ ప్రస్తారమునకు ఆమె పావన. రఘూ సంగీత రసార్ణవము నుండి రాగవాహినులు జనమనో కేదారములు పండించుటకు రాగిణి కంఠము కుల్యామాత్రమైనది. ఇది గతించిన విషయం అనుకున్నాడు. అవునో కాదో తెలియదు.

కర్మమేఘాలు దందలాలై పరుగులు పెడుతున్నాయి. కుటీరంలో దీపం గాలికి ఊగుతున్నది. దీపం పెట్టినతర్వాతనే వెంకన్న ఎక్కడికో వెళ్లి ఉంటాడనిపించింది. కొంతసేపటికి వెంకన్న వచ్చాడు. వస్తూనే అతను రఘూ చేతికి ఒక ఉత్తరం ఇచ్చాడు. ఆవుత్తరం విప్పి చూడగానే రాగిణి మాటలిలా అతనికి కనిపించాయి.

ప్రియశ్రీ రఘుబాబుకు - నమస్తే.

నేను వ్రాసిన జాబులన్నీ చేరుతున్నాయనుకుంటాను. ప్రతి జాబుకూ సమాధానం వ్రాసే అలవాటు తప్పి—ఇజను జాబులు వ్రాసినా బదులీయని పను లేమున్నాయో అక్కడ - ఇక్కడున్న నాకేం తెలుసుంది చెప్పండి! గడియారం పెద్దముల్లు పన్నెండంకెలు తిరిగి వస్తేగాని గంటలముల్లు ఒక్క అంకె తిరగదు. నా పన్నెండు జాబులకూ మీరు ఇప్పటికయినా బదులిస్తే— ఓహో ఇది గడియారంముళ్ల సామ్యం కాబోలు ననుకుని సంతృప్తి పొందుతాను.

మొదట చీకటినిగురించీ, కీచురాళ్లను గురించీ వ్రాశారు. తరువాత కొండలూ, కోనలూ, లోయలూ, సెలయేళ్లు వీటన్నిటినీ గురించి వ్రాశారు. కెంపులవంటి రేగుపళ్లనుగురించి నా నోరుకూడా ఊరించారు. మీకు చేదోడువాదోడుగా ఉన్న వెంకన్ననుగురించి రాసినవి చూస్తే అంతంకాని లోతయిన మానవోత్తముడులా కనిపించాడు. అతన్ని మీరు అర్థంచేసుకుని నాకు కూడా చెబుతారేమో అంటే అసలు జాబులే మానేశారు.

అయితే ఇన్నాళ్లూ అతన్ని అర్థం చేసుకునే పరిశోధనలో మునిగి తేలుతూ ఒకదరికి చేరుకుని తరువాత నాకు చెబుదామని ఆగారేమో అనిపిస్తుంది. ఆశుభదినం మరి యెప్పుడు?

ఇప్పుడు మీరున్న ప్రాంతం ఎంత గొప్పదనుకున్నారు. పూర్వం అక్కడనుంచే తీసుకుపోయి సంఘాలు నిర్మించారు. ఇటీవల నా జీవితంలో నేనెంత గర్వపడాలో తెలుసుకున్నాను...ఈ మాటలు ఇలా అర్థంకావటం కష్టం.

ఇదివరలో నేను మీతో నా తల్లిదండ్రులు ఇద్దరూ చనిపోయారనీ, మేనమామ చేరదీసి పెంచాడనీ, ఇప్పుడు మా అత్త

(43-వ పేజీ చూడండి)



సుభద్రా పరిణయం

గరిమెళ్ల నరసింహాశర్మ

మధ్యాహ్నం మూడుగంటలయింది. హౌరా స్టేషనంతా మెడ్రాసు మెయిలు ప్రయాణీకులతో చాలా హడావిడిగా వుంది. ఫస్టుక్లాసు కంపార్టుమెంటు దగ్గర సుభద్ర, ఆమె అన్న, వదిన నిలబడి వున్నారు.

"జాగ్రత్త సుభద్రా! రాత్రిప్రయాణం కూడాను. ఒంటరిగా వెళ్లాలి. దాని నాలుగు బెర్తుల కంపార్టుమెంటులో రిజర్వేషను అయినా బాగుండును. అసలిది దొరకడమే బ్రహ్మాండమయింది," అన్నాడు ఆమె అన్న.

"నాకేం పరవాలేదన్నయ్యా! అయినా ఖరగ్‌పూరునుంచి ఇంకెవరో వస్తారుగా. అయినా ఎంత, తెల్లవారేసరికి చేరుకుంటాను" అంది అన్నగారికి ధైర్యం చెపుతూ సుభద్ర.

"మీ చెల్లెలేం, తెలివితక్కువది కాదులెండి. ఇంకో పదిగుండిని కూడా అమ్మేస్తుంది, ఈ రైలుతో పాటు."

"అలాగా పాపం! మీ ఆవిడపాపం చాలా అమాయకురాలునాయనా! జాగ్రత్తగా తీసికెళ్ళంటికి; ఇంతమహాపట్నంలో తప్పిపోయినా కష్టమే." అంది వదినగారిని వేళాకోళం చేస్తూ సుభద్ర.

"అందుకే మీ అమ్మగారు చెప్పిన మాట విని శుభ్రంగా పెళ్ళిచేసుకొన్నావంటే, ఇంక ఒంటరి ప్రయాణాలబాధ నీకుండదు" అంది వదిన నుద్దేశిస్తూ. ఇంతలో గార్డు విజిలు వేసి ఆకుపచ్చ జండా ఆడించేడు. "జాగ్రత్తమ్మా. ఇక ఎక్కు. రైలు కదలుతుంది. నాన్నగారూ, అందరూ కలిసి ఆలోచించండి. ఏదిబాగుంటుందంటే అలా చేద్దాం. నా వుద్దేశం అడిగితే ఇంకా చదివించాలనే వుంది. అయినా నాన్నగారున్నారుకాదూ. ఆయనిష్టప్రకారం చేద్దాం?"

"ఇదిగో సుభద్రా వెళ్లగానే వుత్తరం రాయి. లేకపోతే యిక్కడ మీ అన్నగారు భరతనాట్యం మొదలెడతారు" అన్నది వదిన,

అదే బయలుదేరే సేవ నవడాన్ని కొత్త యింజనుమంచి హుషారుగా కూత వేసి పెద్దగా నిట్టూర్చి బయలుదేరింది. సుభద్ర బరువెక్కిన హృదయంతో కంపార్టుమెంటులోకి వెళ్ళిపోయింది.

కిటికీలోంచి ప్రకృతి సౌందర్యం చూస్తూ ఆమె అనుకున్నది సెలరోజులు ఎంతలో గడిచిపోయేయి. "నాన్నగారూ అందరూ కలిసి ఆలోచించండి." అన్న అన్నగారి మాటలు గుర్తుకొచ్చేయి. నాన్నగారి వుద్దేశ్యం ఎలాగున్నా, అమ్మమాత్రం చదివించడానికి ఒప్పుకోదు.

"పెళ్ళిడుపిల్లకి ఇంకా కాలేజీ చదువులెందుకురా? ఎంత చదివినా వంటిల్లు తప్పుతుందా? ఆపాటిదానికి డబ్బెందుకు ఖర్చు చెయ్యడం" అని వత్తులు వలుపుతూ మామ్మ రోజూ ఓసారి వల్లిస్తూనే వుంటుంది. నాన్నగారు టెలిగ్రాం ఇవ్వడం

సుభద్రా పరిణయం

బట్టి చూస్తే అమ్మావాళ్ళమాటే నెగ్గేటట్టు తోస్తున్నది. ఇలా ఏవేవో భవిష్యత్తు గురించి వూహించుకుంటూ కూర్చుంది సుభద్ర!

ఇంతలో మెయిలు ఫ్లాట్ ఫారం చేరుకుంది. ఆమె స్నేహితురాలు అనసూయ వచ్చింది తనను చూడడానికి.

"ఏమే, సుభద్రా! మా యింట్లో ఒక్క పూటైనా వుండకుండా వెళ్ళిపోతున్నావు కదూ?" అంది అనసూయ.

"అది కాదె అనూ! ఈమాటొచ్చేప్పుడు తప్పకుండా దిగుతాను. మా నాన్నగారు అర్జంటుగా రమ్మని టెలిగ్రాం యిచ్చేరు. అంచేత వెళిపోతున్నాను. అందుకే నీకు, సరోజకి కూడా టెలిగ్రాం ఇచ్చేను. అసలింకేం పనుంది మనకి తిరగడం తప్ప?"

"అయితే నీకు పైకి చదువుదామని లేదా?"

"ఏమో? మా నాన్నగారు, అన్నయ్య చదివించుతామంటున్నారు, కాని మా అమ్మగారు వాళ్ళూ మాత్రం అంగీకరించు ఒప్పుకోలేదు."

ఇద్దరూ బుక్ స్టాలు కెళ్ళేరు.

"అయితే ఇంత అర్జంటుగా టెలిగ్రాం మీద రప్పించడం దేనికి? నీకేం తెలీదా?"

"ఆఁ! నాకు తెల్సు," అనిమాత్రం అంది సుభద్ర సిగ్గుగా!

"ఓహో! అర్థమయిందిలే? జాగ్రత్త సుమీ. సెలక్షనులో పొరపాటు పడకఁవు!"

"పోనీ నువ్వూ రావలసింది సెలక్షను చేద్దువు."

"ఒకరోజు ముందే తెలియచేసి వుంటే వచ్చివుండేదాన్ని అయినా నువ్వు టెలిగ్రాములమీద పెళ్లికొడుకును చూడబోతున్న దానివి మమ్మల్నెందుకు పిలుస్తావే?"

"పోని అలాగే అనుకో" అంది సుభద్ర!

ఇంతకీ ఏ రేం చదువుకున్నారు! అందగాడేనా? ఏమేనా ఆ సిగ్రెట్టావుందా?" అంటూ చరపగా అడిగేసింది.

"ఏమో? ఎవరికి తెల్సు?"

పోనీ ఒక్క ఉత్తరం ముక్క...

"తప్పకుండాను ఆఁ! ఇంకపని టైమయిపోతున్నది", అని కొనుక్కున్న పుస్తకానికి డబ్బు చెల్లించి ఇద్దరూ కంపార్టుమెంటు దగ్గరికి వచ్చేరు.

అప్పటికప్పుడే ఎవరో సామాను లోపల పెట్టించేరు. ఇంతలో రైలు కదిలింది "మరి వస్తానే అనూ! మర్చిపోకు" అంది సుభద్ర.

అనసూయ ఏమో అందికాని కంపార్టుమెంటు దూరమవడాన్ని వినిపించలేదు. కనుచూపు మేరవరకు చేతిరుమాల్తో వూపు

మీద కూచుని బట్టలు తీసుకుంది మార్చుకోడానికి, ఇంతలో బాత్ రూమ్‌లో కెళ్ళి నాయన బయటికొచ్చాడు. ఆయన రాగానే ఆమె లోపలికి వెళ్ళింది. అతను లోపల పర్సు మర్చిపోయేడు. ఆమె తీసింది దాని మీదున్న విజిటింగుకార్డు చూసింది. 'ఎమ్. కృష్ణారావు, బి. ఇ.' అనివుంది. మళ్ళీ అక్కడే పెట్టేసి బయటికొచ్చేసింది.

"ఏమండీ! మీపర్సు లోపల వదిలేశారు" అంది.

అతను తెచ్చుకుని "థాంక్స్" అన్నాడు. ఆమె మాట్లాడలేదు. చిన్న నవ్వునవ్వి ఊరుకుంది. అతను మీద బెర్తుమీద తన పక్క అమర్చుకుని "మీరు పడుకుంటారా? లేకపోతే యింకొంచెంసేపు మేలుకుంటారా?" అని ప్రశ్నించేడు. ఆమె చదువుతున్న పుస్తకం మూసివేయడంచూసి.

"అబ్బే! అప్పుడే పడుకోను. మీకు కావాలంటే లైటార్పేసుకోండి" అంది సుభద్ర.

"అందుకు కాదు. మీకు యిబ్బంది లేదంటే అక్కడ కూర్చుందామని," అంటూ కిటికీ దగ్గర సీటు చూపించేడు.

"ఆఁ! ఆఁ! నాకేం అభ్యంతరం లే"దంది ఆమె.

"థాంక్స్" అన్నాడు మళ్ళీ.

ఆమెకూడా యివతల కిటికీవద్ద కూర్చుంది నిశ్శబ్దంగా.

కొంచెంసేపయేక "ఏమండీ? నేనిక్కడ కూర్చోడం మీకు పడుకోడానికి యిబ్బందిగావుంటే చెప్పండి. పైనే కూర్చుంటాను" అన్నాడు చదువుకుంటున్న పుస్తకం మూసివేస్తూ.

"నాకేం యిబ్బందిలేదండీ! అయినా టైమింకా ఆరే అవలేదుగా పడుకునేందుకు" అంది. అతన్నేమో అడగాలనుకుంది కాని అడగలేకపోతున్నది. ఇంతలో వాలాసూరొచ్చింది. అతను క్రిందికి దిగేడు. సుభద్రలేచి ఫ్లాస్కు చూసుకుంది. ఖాళీ! తలుపుదగ్గరగా వంచుని బేరర్ కోసం చూడసాగింది.

ఆమె ఫ్లాస్కు చూడ్డం అతను చూసేడు. కంపార్టుమెంటు దగ్గరగా వచ్చి "ఏమండీ, మీ కేమైనా కావాలా? చెప్పండి నే తెచ్చిపెడతా" నన్నాడు.

"ఆఁ! అబ్బే! నాకేం అక్కరలేదండీ" అంది తడబడుతూ.

"పరవాలేదండి ఆమాత్రంపని చేసిపెట్టడానికి నేను తగనా? మీల్సుకి చెప్పమంటారా?" అన్నాడు.

"వద్దు. కాస్త కాఫీ తెచ్చిపెట్టండి" అని ఫ్లాస్కు యిచ్చింది. పట్టుచ్చేలోపుని రెస్టారెంటువేపు గబగబా అడుగులేసుకుని వెళ్ళిపోయేడు. మరికొంతసేపటిలో తిరిగివచ్చి కాఫీ అందిచ్చేడు ఆమెకి. రైలు కదిలింది. ఇద్దరూ కొంతసేపు మౌనంగా కూర్చున్నారు.

"ఏమండీ! మీ రాభోజనం చెయ్యరా?" అని ధైర్యంగానే అడిగిందామె.

"నేను రైల్లో ఎప్పుడోకాని భోంచెయ్యను"

"మరి?"

"బ్రెడ్ అవీ తీసుకుంటాను," అన్నాడు పేపరు మూస్తూ.

"అయితే కొంచెం కాఫీ తాగండి" అంటూ ఫ్లాస్కు తీసి రెండు గ్లాసులలోను పోస్తూ.

"అరె! నాకేం వద్దండి. నేనిప్పుడే కాఫీ, టిఫిను తీసుకుని ఓకు పట్టుకొచ్చేను" అన్నాడు.

కాఫీ కేముంటుండి. అయినా ఎంతిచ్చేనుకనక. కొంచెం తాగండి" అంది గ్లాసందిస్తూ.

ఇద్దరూ కాఫీ తాగడం పూర్తిచేశారు.

అతను గ్లాసుపట్టుకుని లేచేడు.

"అరెరె! మీకెందుకీ శ్రమ. ఇలా యివ్వండి" అంటూ బాత్ రూమ్‌కి అడ్డంగా వెళ్ళింది. ఇంక తను వెళ్ళలేక గ్లాసామెకు అందిచ్చేడు. సుభద్ర నవ్వుకుంటూ గ్లాసు తీసుకుని కడిగేసి బయటకొచ్చింది.

"మీరిచ్చిన కాఫీ కాదుకానిండీ, ఆయాసం వస్తున్న"దన్నాడు.

ఆమె గట్టిగా నవ్వేసి "ఎంతయిందండి కాఫీకి?" అంది.

"పొద్దుట బిల్లు వస్తుంది లెండి. ఇప్పుడెందుకు దాని సంగతి" అంటూ "మీ రెంతవరకు వెళుతున్నారు" అన్నాడు.

"విజయనగరం. మరి మీరు?" ఎదురు ప్రశ్న వేసింది.

"విశాఖపట్నం. విజయనగరం మీ స్వస్థలమా?"

"అలాంటిదే! దగ్గర దగ్గర పదిహేనేళ్ళయి దిమావాళ్ళొచ్చి".

"మీరు కలకత్తా పనిమీద వెళ్ళారా?"

"మాఅన్నయ్యగారింటికి శెలవలకి వెళ్ళేను."

"మీరేం చదువుకున్నారు? అతను కుతూహలంగా ప్రశ్నించేడు.

"బి. ఎ. పాసయ్యేను. మీరిప్పుడేం చేస్తున్నారు," అందామె.


"హార్బరులో యింజనీరుగా పని చేస్తున్నాను. మీరు ఎమ్.ఏ. చదువుతారా? లేకపోతే ఇంతటితో ఆపేస్తారా?" అన్నాడు.

"ఏమో? మా నాన్నగారూ వాళ్ళూ ఏంచెయ్యమంటే అది."

"మీ వుద్దేశ్యం.చదవాలనివుందా అసలు?" అన్నాడతను.

"ఆఁ!" అని నవ్వేసింది "మా అందరివుద్దేశ్యాలు ఎలావున్నా మా అమ్మగారు వాళ్ళు మాత్రం యింకొద్దని పట్టుపడుతున్నారు."

"అంటే చదువుమాన్పించి పెళ్ళి...... గట్రా చెయ్యాలనుకుంటున్నారా?" అతనంత నూటిగా ప్రశ్నించేసరికి సుభద్ర



"లాభంలేదు. ఒక పన్ను తీసెయ్యాలి."

చిత్రం : జె. సత్యనారాయణ.

★ సుభద్రా పరిణయం ★

సిగ్గుతో తలదించుకుంది.

అతను కూడా అలా అడిగినందుకు సిగ్గుపడిపోయేడు. "ఏదో పొరపాటున నేనేదో అనేశాను" అని యింకా ఏదో అనబోతూ వుంటే,

"పరవాలేదులెండి. అసలిప్పుడు నేను ఆపనిమీదే వెడుతున్నాను" అనేసింది గబుక్కున. ఇద్దరూ నవ్వుకున్నారు. "ఇంక నేను పడుకుంటాను. మీరు పడుకునేటప్పుడు లైట్లార్పి మరీ పడుకోండి" అని పైబెర్తుకి వెళ్లిపోయేడు కృష్ణారావు. ఆమె కూడా లైట్లార్పి పడుకున్నది.

రాత్రి పన్నెండోగంట దగ్గరపడుతున్నట్టుంది. మెయిలు కటక్ చేరుకుంది. వాతావరణం అంతా చల్లగావుంది. వాన కురుస్తున్నది. బయటనుంచి ఎవరో తలుపు తడుతున్నారు. అతనులేచి లైట్లు వేశాడు. ఆమె ప్రశాంతంగా నిద్రపోతోంది. ఆమె మనస్సులో ఏమి వూహించుకుంటోందో కాని ఆమె పెదిమలమీద చిరునవ్వు మెరుస్తూ వుండిపోయింది.

తలుపు తీశాడు. ప్లాట్ ఫారంమీద ఎవరో ఒక అమ్మాయి ఒక ముసలాయన నుంచుని వున్నారు.

"ఎవరండీ? ఎవరు కావాలి మీకు?" ప్రశ్నించేడు వారిని.

"సుభద్రనే అవిడ ఈ కంపార్టుమెంటులో వుందని గార్డు చెప్పాడు. ఆమెకోసం వచ్చేను" అన్నది కిందనుంచి ఆమె

"ఆఁ! ఇందులోనే వున్నారు. వుండండి" అని ఆమెను మెల్లగా పిల్చాడు కాని ఆమె లేవలేదు. మెల్లిగా తట్టిలేపేసరికి, ఆమె త్రుళ్లిపడి "ఎంకోవాలి" అంది.

"మీకోసం ఎవరో వచ్చారు. కిందవున్నారు" అన్నాడు.

"అరె! మరిచిపోయేను అప్పుడే కటక్ వచ్చేశామా" అంటూ క్రిందికి దిగింది.

"ఏమే సుభద్రా! అంత మొద్దునిద్ర? నేను నీకి రమ్మని వైరిచ్చి మరీ పడుకున్నావు?"

"మరిచిపోయేనే సరూ! పొరపాటయింది."

"అవును కాని, తరవాత కార్యక్రమమేమిటి? పరీక్ష ప్యాసయ్యేవు కదా? పైకి చదువుతావా? అవును కాని సుభద్రా! మా కెవ్వరికీ తెలియకుండానే పెళ్ళిచేసేసుకున్నావే? టీపార్టీ యివ్వబడుతుందనా? పోనీలే, మా ప్రజెంట్సు మాకుమిగులు" అని గబగబా అనేసింది సరోజ.

"ఏమి లేవ్ సరూ?"

"ఆ దాచుదామనుకున్నా దాగుతుందేమిటి. నిన్ను లేపింది మీ ఆయనకదూ?"

"చంపేశావ్! ఆయనెవరో ఖరగ్ పూర్ లో ఇంజనీరు. ఏదో పనిమీద విశాఖపట్నం వెళుతున్నారు. నేనింకా ఆ పనిమీదే వెళుతున్నాను. ఇంకా నయం; మీ ఆవిడని లేపండన్నావు కాదు" అని వెనక్కి చూసింది. అతను వారిప్రక్కనే నిలబడి వున్నాడు. ఇద్దరూ సిగ్గుతో తలలు వంచేసుకున్నారు. ఇంతలో గార్డు విజిలువేశాడు.

"మరి టైమవుతున్నది. వెళ్ళొస్తాను" అంటూ రైలెక్కింది సుభద్ర.

"శుభలేఖమాత్రం పంపించు" అంది సరోజ.

"అయ్యో తల్లీ! నీకు పంపకుండానా" అంది. ఇద్దరూ నవ్వుకున్నారు. రైలు మళ్ళీ తనపనిలో నిమగ్నమయింది. సుభద్ర తలుపు లోపల గడియ వేసింది. ఎందుకో ఆమెకు అతన్ని చూడానికి సిగ్గేసింది. అతికష్టంమీద "క్షమించండి. అది మిమ్మల్ని పొరపాటర్థం చేసుకుంది" అంది తలదించుకునే.

"అరె! దాంట్లో ఏముందండి! మీరు పడుకుని వున్నప్పుడు ముంగుస్టేషన్లో నా స్నేహితుడూ అలాగే అడిగేడు. మిమ్మల్ని చూసి" అన్నాడు.

అప్పుడామె అతనుకూడా అవివాహితుడని అర్థంచేసుకుంది. ఎవరిమానాన్న వాళ్ళు పడుకున్నారు.

పొద్దుట కాఫీ అవీ అతనే తెప్పించేడు. రాత్రి తెచ్చిన కాఫీకి డబ్బు యివ్వనిచ్చేడు కాడు.

ఇంతలో విజయనగరం వచ్చింది. "వ నేనిక్కడ దిగిపోతున్నానండి! మీకు చాలా శ్రమకలిగించేను" అంది.

"శ్రమకేముందండి? స్నేహం! అంతే" అన్నాడు. తనవాళ్లెవరైనా వచ్చేరేమో అని చూసింది. ఎవ్వరూ రాలేదు. రైలు దిగలేక సామానుపట్టించుకుని వచ్చేస్తూ వుంటే గేటు దగ్గర తండ్రి ఎదురయ్యేడు.

"ఏమమ్మా! సుఖంగా వచ్చేశావా? ఏం యిబ్బంది పడలేదు కదా? ఇవాళ మెయిలు ముందే వచ్చింది" అన్నారు ఆమె నాన్నగారు.

"ఏం యిబ్బంది పడలేదు నాన్నగారూ! కులాసాగా వచ్చేసేను" అంది. ఇద్దరూ యింటికి వచ్చేశారు.

మధ్యాహ్నం భోజనంచేసి పడుకుంది. అతని రూపం, చలాకీతనం, ఆ కళ్ళు; ఆ చిరునవ్వు ఆమె హృదయానికి పట్టేసేయి. అతనిలో ఏదో ఆకర్షణశక్తివుంది అనుకొంది అతన్ని మననం చేసుకుంటూ. ఆరోజల్లా పరధ్యాన్నంగా గడిపింది ఆమె. రెండు మూడుసార్లు ఇంట్లో వాళ్ళు అడిగేరు కూడా నువ్వేనిగురించి ఆలోచిస్తున్నావని. ఏదో సాకు చెప్పింది తను. రాత్రి ఏవేవో వూహించుకుంటూ నిద్రించింది. తెల్లవారి తల్లివచ్చి లేపేవరకు ఆమెకు తెలివిరాలేదు. లేచి మెల్లిగా కాలకృత్యాలు తీర్చుకున్నాక అలంకారం చేసుకునేసరికి 9 గంటలయింది.

ఇంతలో ఆమె చిన్నన్నయ్య వచ్చి "అమ్మ పెళ్ళివారొచ్చేసేరు" అన్న కేకతో పక్కగదిలోకి పరిగెట్టుకెళ్ళిపోయింది.

వచ్చిన పెళ్ళివారు కాఫీ టీ ముగించేక నాన్నగారు "అమ్మాయిని తీసుకురండి" అని

(45 వ పేజి చూడండి)

హరివంశము

హాలాత శివశర్మ

అవతార పర్వము-4

వనజహితుండు దీప్తివిభవంబున నొప్పె నశేషదిక్కులున్
దనరె ప్రసన్నలై పరమతాపస వర్యులు వేల్వహవ్యవా
హనుడు ప్రదక్షిణార్చి నలరారె గరంబనుకూల వర్తియై
యనిలు డెలర్పె నిర్జరులకయ్యెడు శత్రుజయంబు దెల్పుచున్.

కాలనేమి హిరణ్యకశిపుని కొడుకు. మహావీరుడు. గ్రీష్మాంతంలో మేఘం ఏ విధంగా వుంటుందో ఆ విధంగా వున్నాడు కాలనేమి. రౌద్ర స్వభావోద్రేకమంతా మూర్తిదాల్చిందా అన్నట్లు వున్న అతని ఆకారం సర్వదానవులకు నయన తర్పణకారిగా వుంది. [illegible]గుణోల్లాస విభవం అంతా అతని అవయవాల పొందికలో, గర్వ సర్వస్వవ్యాప్తి యావత్తూ అతని విగ్రహవ్యాప్తిలో, అణచరాని దర్పంయొక్క సర్వసంపత్తూ అతని తనూ వికాసంలో కన్పించగా, మయుడు, తారుడు మొదలైన దనుజప్రభువులు అతణ్ణి తమ నాయకుణిగా వరించారు. ఇందుకు ఇంకా కొన్ని కారణాలు వున్నాయి. కాలనేమి పరాక్రమంలో, శక్తిసామర్థ్యాలలో, బుద్ధివిభవంలో తండ్రి అంతటివాడు. బ్రహ్మనుగూర్చి తండ్రికిమల్లేనే తపస్సు చేసి. అనేకమైన వరాలు పొందివున్నాడు. వాడు వంద భుజములవాడు. వంద తలలవాడు. చీకటి అంతా పర్వతమై నూరు కొమ్ములతో పైకి లేచి ఆకాశాన్ని తూట్లు పొడుస్తూ వుంటే ఎట్లా వుంటుందో, కాలనేమి అట్లావుంటాడు.

ఇట్టి కాలనేమి నాయకుడుగా దానవసైన్యం మళ్ళీ యుద్ధానికి తలపడింది. మళ్ళీ దేవతలు ఇంద్రుని నాయకత్వం క్రింద రాక్షసులను ఎదుర్కొన్నారు. ఇప్పుడు అతిబలవంతుడైన నాయకుడు తమకు లభించడంచేత రాక్షస సైన్యం ఉత్సాహదీప్తితో విక్రమించింది. ఏనుగులు ఏనుగుల్ని, గుర్రాలు గుర్రాల్ని, రథాలు రథాల్ని, కాల్బలము కాల్బలాన్ని తాకగా ఆ రెండు సైన్యాలమధ్య యుద్ధం ఘోరంగా సాగింది. నల్లని మేఘాలు ఆకాశాన్ని క్రమ్ముతున్నట్లు దానవసైన్యం యుద్ధరంగాన్ని క్రమ్ముకు వస్తూవుంటే, దేవతలు వారిపై ప్రయోగిస్తున్న అస్త్రశస్త్రాలు తటిల్లతలలాగా మెరుస్తున్నాయి. తారుడు. విరోచనుడు మొదలైన రాక్షస సేనానులు అంతకుముందు తాము దేవతల చేతులలో పొందిన అపజయాన్ని తలచుకొని ఇప్పుడు దర్పంతో, రోషంతో పరాక్రమకేళి సాగిస్తున్నారు. పరిఘలచేత కొందరు విభిన్నులౌతున్నారు. రోకళ్ళ వంటి ఆయుధాల వలన దెబ్బలు తిని కొందరు రణక్షోణిలో ఒరిగిపోతున్నారు. కరవాలకృత్తులై కొందరు, బాణములు వచ్చి గ్రుచ్చుకోగా కొందరు, తోమర ప్రకరకుంఠితులై కొందరు నేలవాలుతున్నారు. రణరంగం అంతా అప్పుడు రక్తం నదులుగా ప్రవహిస్తున్నట్లు వుంది.

ఇంతవరకు, జరుగుతున్న యుద్ధాన్ని గమనిస్తూ, రాక్షస బలాలను పురికొల్పుతూ సంగరక్షోణిలో నలుమూలలు కలయ తిరుగుతున్న కాలనేమి ఇప్పుడు విక్రమించాడు. ఆ కాలనేమికి ఇది ఆయుధము, ఇది కాదు, అని లేదు. తన రెండువందల చేతులతో అడ్డు తగిలిన ప్రతిఒక్క అమరసైనికుణ్ణి మొత్తివేస్తున్నాడు. మోకాళ్ళతో క్రుమ్ముతున్నాడు. పిడికిళ్ళ పోటుతో గుడ్లు తేలవేయిస్తున్నాడు.



★ హరివంశం ★

కత్తులు రువ్వుతున్నాడు. విల్లు అమ్ములు పుచ్చుకొని అంపవాన కురుస్తున్నాడు. ఒకప్పుడు సింహంలాగా విక్రమిస్తున్నాడు. ఇంకో అప్పుడు నల్లని పెనుపాములాగా బుస్సలుకొట్టి గీర్వాణసైన్యం గీర్ణం నీరు చేస్తున్నాడు. అతని ముందు దేవతలు నిల్వలేకపోతున్నారు. దేవసైన్యం వెన్నుచూపుతూ వుంటే వాడు వికటాట్టహాసం చేస్తున్నాడు. "వీరు వట్టి పందలు. వీరితో యుద్ధం ఏమిటి? అదిగో అక్కడ ఐరావతం. ఇంద్రుడు అక్కడే వున్నాడు. అతనితో యుద్ధం చేస్తాను" అనుకుంటూ కాలనేమి ఇంద్రుణ్ణి సమీపించి ఇల్లా అన్నాడు: "మఘవన్! ఇదిగో ఇట్లా చూడు. నా భుజంమీద ఈ గద వుంది. దీనితో నీ తల పగులగొట్టివేస్తాను. ఇక ఈ రోజు నుంచి ఇంద్రుడనే పేరు లేకుండా చేస్తాను. అప్పుడు ఈ మూడు లోకాలు నాకు వశవర్తులౌతాయి. నేనే ఈలోకాలను ఏలుతాను."

కాలనేమి ఈ మాటలు అంటూ వుండగానే, ఇంద్రుడు అతని మీద వజ్రాన్ని విసిరాడు. అది కాలనేమి వక్షాన్ని తాకింది. ఎన్ని పర్వతాలైనా ఇంద్రుని వజ్రాయుధం ముందు లోకువ అయిపోయాయి గాని ఈ కాలనేమి అనే పర్వతం చలించలేదు. సురేశ్వరుని భిదురం అసురేశ్వరుని వక్షాన్ని తాకి వంకరపోయింది. చేసేది లేక తిరిగి ఇంద్రుని చేతుల్లోకి వచ్చేసింది. అంతలో హిరణ్యకశిపుపుత్రుడు ఉదగ్రుడై బొబ్బరించాడు. "ఇంద్రుడా! కాసుకో!" అంటూ గదను విసిరించి ఐరావతాన్ని అదలించాడు. అభ్రకుంభి కుంభస్థలం పగులగొట్టాడు. ఆ దెబ్బకు అది తబ్బిబ్బైపోయింది. యమదండ సన్నిభమైన తన గదను గురిచూచి కాలనేమి సహస్రనేత్రునిపైకి విసిరాడు. ఇంద్రునికి తాను ఏమౌతున్నదీ తెలియలేదు. ఐరావతం ఏమౌతున్నదీ పట్టలేదు. ఆ ఏనుగు, తాను, పీనుగులైనట్లు భావించుకుంటూ మఘవుడు మూర్ఛకూరి నేలను ఒరిగాడు. కొంతసేపటికి ఆయనకు స్మృతివచ్చింది. ఇక ఆరణాంగంలో నిల్చే ఎత్తు అతనివద్ద లేదు. ఐరావతాన్ని అక్కడే వదిలిపెట్టి పలాయితుడైనాడు ఇంద్రుడు. ఆ ఏనుగుమాత్రం నీళ్లులేని మేఘంలాగా, మదం వసులుకున్నదై, అక్కడే కదలకుండా ఒదిగి పడివుంది.

ఇప్పుడు కాలనేమి విక్రమానికి అడ్డులేకపోయింది. ధనస్సు నరించి వరుణుణ్ణి రణకర్మకు పరాఙ్ముఖుని చేశాడు. పరిఘం పుచ్చుకొని కుబేరుని ఉరమును నుగుము చేశాడు. అంతటితో తృప్తిచెందక, ననఘుడైన అతని సవర్ధులను ఆక్రమించుకున్నాడు. దండధరుడైన యముడు ఎదురురాగా కాలనేమి, ఆ యముణ్ణి దండించి, మెడత్రొక్కి, పళ్లు ఊడిపడేట్లు తన్నాడు. తిరుగుముని యమకింకరుల ఇంక పట్టు చూపించగా వారిని డొంకలను పట్టించాడు. యముని గున్నపోతును కొమ్ములు పుచ్చుకొని ఆకాశంలోకి విసిరాడు. యమదండాన్ని రెండుగా తుండెములు చేశాడు. దిక్పాలురలో ఒక్కడు కూడా కాలనేమి ముంగు నిల్వలేదు. వాడు వారి లోకాలను అన్నింటిని ఆక్రమించుకున్నాడు.

కాలనేమికి తృప్తి లేదు. స్వర్గద్వారాలను కాస్తున్న సూర్యుణ్ణి తిన్ని. నక్షత్రమండలాంతర్గతుడైన తారాధిపతిని ఆక్రమించి, అగ్నిని బుగ్గిచేసి, వారి వారి పనులను తన పనులుగా ఆక్రమించుకొని, ఆశ్చర్యము, ఉగ్రము అయిన వీర్యాన్ని కాలనేమి ప్రదర్శించాడు. అతని ధాటికి పాతాళం ఆగలేదు. సముద్రాలు నిల్వలేదు. పర్వతాలు ఖర్వాలై పోయినాయి. భూతధాత్రి సర్వము వాడి శాసనం ప్రకారం నడుచుకోవలసిన స్థితిలో పడిపోయింది. అప్సరసలు, గంధర్వులు వాడికి ఊడిగం చేశారు. దేవతలు చెడిపోయినారు. విష్ణువు ఏమైనట్లు అని అంతా ఒకరిని ఒకరు ప్రశ్నించుకున్నారు. కాలనేమి కోపం ఇంకా పరిపాకం చెందలేదు. అందుచేత ఆయన వాణ్ణి ఉపేక్ష చేయక తప్పలేదు. వాడు మాత్రం తానే స్వయంభువైనట్లు, మహాభూతపతియైనట్లు. దర్పవైభవాన్ని ప్రకటించుకుంటున్నాడు. అసురులు వాణ్ణి ప్రశంసిస్తున్నారు. వాని విలాసాలు సర్వలోకాలకు భయావహం అయిపోతున్నవి. సర్వలోకపాలకులు తన శరీరం అయినట్లు. చంద్ర సూర్యాది గ్రహగణం తన ఆత్మ అయినట్లు, అగ్ని వాయువులు తన మూర్తి పొందినట్లు, దైత్యప్రభువు కాలనేమి పరాక్రమవంతుడై ప్రకాశిస్తున్నాడు. దైత్యులు తుష్టి చెందుతున్నారు.

కాలనేమికి తుష్టిలేదు కీర్తి, ధర్మము, వేదము, సత్యము-లక్ష్మి, ఇవి విష్ణువును ఆశ్రయించి వున్నాయి. అందులో ఏ ఒక్కటీ తన్ను చేరపంలేదు. అతనికి ఓర్పు చెడిపోతున్నది. రోషం హెచ్చుతున్నది. విష్ణువుతో యుద్ధం చేసి ఈ శక్తులను సాధించాలని కాలనేమి అనుకున్నాడు. ఆ శక్తులు తన్ను చేరితే నే గాని తనకు విష్ణులోకాలు వశంగతాలు కావు. వాడు విష్ణువుమీదకు దండు నడిపించాడు. విష్ణువుగూడా ఇందుకోసమే ఎదురు చూస్తున్నాడు. వాడు అంత సైన్యంతో వచ్చి తన ఎదుట నిల్వగా ఆయన ఏమీ మాట్లాడలేదు. కాలనేమికి ఇది మరీ కోపకారణం అయిపోయింది. వాడు ఇట్లా అన్నాడు.

"ఎవరయ్యా! నువ్వు! ఏ కాలంలో మధుకైటభులను చంపినవాడివా! అసురవంశ వినాశనరూపమై, అదితిగర్భంనుంచి బాహిరిల్లిన అగ్నివా! మా బలి దగ్గరకు వచ్చి మూడడుగుల నేల భిక్షం అడిగి, కృతఘ్నత చేసి, దాతను పాతాళంలోకి త్రొక్కిన నేత్రా! సర్వఅసురకామినీలోకాన్ని ఏడిపించి, వాళ్ళ కళ్ళ నుండి జారిపడిన బాష్పబిందువులతో దేవతలకు సౌఖ్యపు పంటలు పండించి ఇచ్చేవాడివా! ఎవ్వరు నువ్వు! నువ్వు విష్ణువేనా! నా భాగ్యం పండి నువ్వు నాకు కనిపించావు. చక్రమనే ఆయుధాన్ని ధరించి దేవేంద్రుడు కంఠాలు కోసి. అసురేంద్రునికి సంతోషం కల్గించడమే నీ పని. ఇప్పుడు నీ పని ఏమౌతుందో చూచుకో! వైకుంఠుడు, అనంతుడు విష్ణువు అని పేరు తగిలించుకోగానే అయిందనుకున్నావా! నీవు చేసిన అపరాధాలు ఎన్ని! వాటి ఫలం అనుభవించవలసిన అవసరం వుంది గనుకనే ఇప్పుడు నాపాలపడినావు. ఇప్పుడు నిన్ను వధించి మా పూర్వులకు నేను పడివున్న ఋణాన్ని తీర్చివేస్తాను. కాదంటావా? రా! నన్ను శరణు వేడుకో. కాళ్ళమీద పడు, వదిలి వేస్తాను. అది కూడా గొప్పపనే. ఏదో ఒకటి తేల్చుకో."

వాడి మాటలు వినగా భగవంతుడికి నవ్వు వచ్చింది. ఆయన మందంగా నవ్వి వాణ్ణి చూచి ఇట్లా అన్నాడు: "క్రొవ్వి కొవ్వు కొలువు ప్రేలి తేసరిపోతుందనుకుంటున్నావు. మగవాళ్ళు నీకు మల్లె మాట్లాడరు. శూరుడైనవాడు అన్నమాట నిలబెట్టుకుంటాడు. ఇంతకీ ఆ బ్రహ్మదేవుడు కొన్ని వరాలు ఇవ్వడంవల్ల వచ్చింది ఇదంతా. కాని ఇప్పుడు సదవమానం చేయడంవల్ల ఆ వరప్రాబల్యం క్షీణించిపోయింది. ఇప్పుడు నిన్ను నీ పూర్వులను పంపినచోటికే పంపిస్తాను. తిరిగి దేవతలను వారి స్థానాలలో నిల్పుతాను."

కాలనేమి కోపఘూర్ణితుడైనాడు. కళ్ళు చింత నిప్పులై పోయినాయి. తన రెండువందల చేతులతో ఒక్కసారి భుజాలను ఆస్ఫాలించుకొని, వేరు వేరు ఆయుధాలు ఆ చేతులలో పూన్చుకొని విష్ణువుపైకి వచ్చాడు. మయుడు, తారుడు, విప్రచిత్తి మొదలైన రాక్షససేనానులు అతనితోడై నిల్చారు. వారిని చూచి విష్ణువు చలించలేదు. వాళ్ళను పరమతూష్ణీంభావంతో తిలకించాడు. కాలనేమికి అది ఘోరమైపోయింది. గదనుసారించి, వికటాట్టహాసం చేస్తూ రెండు చంక్రమణాలు తిరిగి, వాడు విష్ణువుమీద దాన్ని

(46 వ పేజీ చూడండి)

అన్వేషణ

పోతుకూచి సాంబశివరావు

(గతవారం తరువాయి)

ఉండేలు దెబ్బతిన్న పక్షిలా రాణిహృదయంలో గిలగిల తన్నుకుంది.

"మీ ముప్పు తప్పించాలనే, వివాహం సంగతి ఎత్తవద్దంటున్నాను!" రాణి ముభావంగా తలవంచుకుంది.

శివరాం క్రోధం అపుకోలేక, ఆవేదన భరించలేక, బలవంతంగా కొన్నిక్షణాలు మౌనం వహించాడు. అణచుకుంటున్న క్రోధం ఆగక, బాహ్య ప్రవర్తనలో రూపొంది, గదిలోని బూట్లు గట్టిగా తన్ని తోసేశాడు, శివరాం పార్వతి మట్టివిగ్రహం నేలకేసి బాది ముక్కలుచేశాడు. శివరాం మౌనంగా కోపంలో ఉన్నతశిఖరంమీద తాండవం చేస్తున్నాడని రాణి గ్రహించింది.

"ఏమీ లేదండి!... పెళ్ళి చేసుకుంటే నాకు విడాకులు తప్పవని ఒక సాముద్రికుడు చెప్పాడు... అందుకని అలా అన్నాను!" రాణి పకపక నవ్వేసింది తేలిగ్గా.

ఆమె తేలికగా నవ్వడం తన మనోభావాల విలువలు గ్రహించకపోడమే అనుకున్నాడు శివరాం. జగదీశ్వర్ మాటలు ప్రతి ధ్వనించాయి శివరాం చెవిలో.

రాణిమీద విచిత్రమైన అసహ్యం ఏర్పడింది. ఆవేదనతో హృదయం దహించుకుపోయింది. తన బ్రతుకులో మనశ్శాంతి శూన్యమనే భావనతో వివశుడయిపోయాడు శివరాం. తక్షణం తన పెట్టెదగ్గరకు వెళ్ళి పర్సులోంచి పాతికరూపాయిలు తీశాడు.

"రాణీ!...నీ శ్రమకు ఫలితం యిదిగో. ...ఇకముందు నాయింటికి రానక్కర్లేదు!"

పాతికరూపాయిల కట్ట రాణిమీద విసిరేశాడు.

"ఏమిటది?" రాణి చికాకుగా ప్రశ్నించింది.

"కోపం వచ్చిందా?" దగ్గరకు వెళ్ళి ప్రేమగా అనునయించింది.

"వెళ్ళు తక్షణం పో! ఈ రోజుతో మన స్నేహం ఆఖరు!" గట్టిగా అరిచి కోపంతో వెళ్ళి తన మంచంమీద పడుకున్నాడు శివరాం ముఖం చేతులతో కప్పుకుని.

రాణి అవమానం భరించలేకపోయింది. శివరాం విసరిన నోట్లకట్టలోని అంతరార్థం గ్రహించుకుంది. సహజంగా ఆమెలో ఉన్న అహంభావం ఆగ్రహాన్ని రెచ్చగొట్టింది. శివరాం ప్రవర్తనకు బాధతో కుమిలి కొన్నిక్షణాలు మౌనంగా ఏడ్చింది. మెల్లిగా తన బేగ్ తీసుకుంది. శివరాందగ్గరకు వెళ్ళింది కుపితురాలై.

"మీరింత నీచంగా ప్రవర్తిస్తారనుకోలేదు...మీరు నన్ను యింతకాలం ఒక భోగంవానిలా అర్థం చేసుకున్నారన్నమాట. మీ డబ్బు నాకక్కర్లేదు ... మీ ప్రవర్తన నా జన్మకు మరిచిపోలేను. ఆడదాన్నైనా నాకు వ్యక్తిత్వం, పరపతి ఉంది...నమస్తే!" అంటూ రాణి నోట్లకట్ట శివరాం వైపు విసిరింది. రూపాయి కాగితాలు చెదిరి శివరాం మంచం చుట్టూ పీడకలల్లా ఎగిరేయి. రాణి కోపంతో విసవిస నడుస్తూ వెనుదిరిగి చూడకుండా, ఉబికి వచ్చే దుఃఖం ఆపుకుంటూ బస్సు స్టాండు వైపు నడిచి ఒంటరిగా వెళ్ళిపోయింది.

> ప్రేయసి : మనం పారిపోయి పెళ్ళి చేసుకుందామండీ-
>
> ప్రియుడు : సరే. మరి నీకు వంట రాదన్నావుగా; తిండెట్లా?
>
> ప్రేయసి : ఎప్పుడూ తిండి రంధి. మీకు కావలసింది — పెళ్ళా, తిళ్ళా ???

11

రాణి ఇల్లుచేరి విచారంగా దిగులుగా మంచంమీద పడుకుంది. తలగడలో ముఖం దూర్చుకుని వెక్కి వెక్కి ఏడ్చి తలగడ తడిసిపోయేదాకా. మరియన్న ఆ విషయమేమని ప్రశ్నించింది కాని రాణి మౌనం వహించడంతో ధైర్యం వహించి పదే పదే ప్రశ్నించలేకపోయింది.

జీవితంలో చేసిన నేరాలు, ద్రోహాలు మనిషిని వెన్నంటుతూనే వుంటాయి. సంఘం దృష్టిలో మంచి సులభంగా విస్మరింపబడుతుంది. కాని చెడు మాత్రం తరతరాల మరిచిపోని గాధగా వ్యాపించిపోతుంది. ఎవరి ప్రవర్తన ఫలితాలకు వారే బాధ్యులు గాని తదితరులు కారనే విషయం జగతిలోని ప్రతివ్యక్తిచరిత్ర ఋజువు చేస్తూనే వుంటుంది.

శివరాంమీద కొండంత ఆశలు పెట్టుకుని వివాహ ప్రస్తాపన ఒక నిర్ణీత రీతిగా పరిష్కరించుకోవాలని హుషారుగా రాణి వెళ్ళింది శివరాం యింటికి. శివరాం లోని వ్యంగ్యం, గర్వం, అనుమానాలు రాణిమనస్సు స్పష్టపరిచేలా అవకాశమివ్వలేదు. తన గతచరిత్ర చెప్పుకుని, కష్టసుఖాలు విపులంగా విశదీకరించితే ఆవిషయాలు సహృదయంతో శివరాం పరిశీలించేలా కనిపించలేదు. అటువంటప్పుడు తాను అనవసరంగా వెలితిపడి బ్రతుకు బట్టబయలుచేసుకుని అభాసుపాలవడం జరుగుతుందనుకుంది రాణి.

నిష్కల్మష హృదయాలతో నిండు ప్రేమతో కలుసుకున్న వ్యక్తులు వివాహ జీవితంలో విజయవంతులు కాగలరు కాని అనుమానాలతో, నిగూఢరహస్యాలతో వ్యక్తులు ఎప్పుడూ అన్యోన్యంతో బ్రతుకలేరనేవిషయం నిజం. శివరాంతో జీవితంలో తనకు సుఖవంతమైన బంధం ఏవిధంగానూ యింక ఏర్పడదనే నిశ్చయం చేసుకుంది రాణి.

ఇంట్లోంచి వెళ్ళిపొమ్మని అన్న శివరాం కేకలు రాణిచెవుల్లో ప్రతిధ్వనించాయి. సంఘమే తన్ను బహిష్కరించినట్లు అనుభూతి పొందింది రాణి. బ్రతుకులో హాయిగా ఉండాలంటే సంఘం దృష్టినుంచి ఎన్నో విషయాలు మరుగుపరుచుకోవాలనిపించింది. ఎంత ప్రేమికుడుగా కనిపించినా, సహజ బలహీనతలుగల వ్యక్తిగా సంఘంలో బ్రతికే శివరాం ముందు తన కష్టసుఖాలు, గతచరిత్ర మనిషి తత్వంమీద పూర్తి విశ్వాసం లేనప్పుడు వెల్లడిచేయడం మూర్ఖత్వమని భావించింది రాణి. తన ప్రవర్తనలో కొంత సమయస్ఫూర్తి ఉన్నట్లే సంతోషించింది. ఆశలు రేకెత్తించిన శివరాం తిరిగి తన్ను అవమానపరిచి యింటినుంచి గెంటేయడంతో

రాణి అహంభావం దెబ్బతింది. ఆత్మగౌరవం హృదయంలో రగుల్కొంది. ఇంక శివరాం ముఖం చూడకూడదని నిశ్చయించుకుంది.

ఏదో చిన్న ఉద్యోగంలో జీవితం గడుపుతూ డబ్బుకు ఆశపడి తన అందం ఆధారంగా వ్యక్తులను ఉద్రేకపరిచి మోసం చెయ్యడం నాటకాలద్వారా సులభమైన ప్రచారం పొందడం పరపతిగల స్త్రీ లక్షణాల్లా కనిపించలేదు రాణికి. మరియమ్మ త్రాగుడు, నల్లమందుకే తన సంపాదనలో చాలాభాగం ఖర్చవుతోంది. ఆమె తనకు పూర్తిగా ఒక పిచ్చి బరువుగా చీడపురుగులా కనిపించినా, ఒక మాతృమూర్తి పేరిట ఎన్నో సమస్యలు ఎదుర్కొంటూ స్త్రీకి కావలసిన సమయోచిత పరపతి, హక్కులు వాటంతట అవే లభిస్తున్నాయి. మరియమ్మ ఖర్చుల్ని భరించడం తనకు తప్పని సరి అనుకుంది రాణి.

శివరాంతో వివాహ ఆశలు సన్నగిల్లడంతో తన జీవితంలో అధ్యాయం ఒకటి పూర్తయిపోయిందని విశ్వసించింది. ఇంక వివాహ ప్రసక్తి మరిచి, జీవితంలో క్రొత్త మార్పు తెచ్చుకోవాలనుకుంది. అందుకుతగిన వాతావరణం సృష్టించుకోవాలని నిశ్చయించుకుంది రాణి.

రామనరసు ఆదాయంలో నెలజీతం అంగుతున్నా అది ఖర్చులకే చాలంటలేదు. ముందు చదువులు కొనసాగించి ఉద్యోగం నుంచి విరమించి ఉపాధ్యాయిని వృత్తి అవలంబించి మహిళాసంఘాలలో జేరి వాతావరణం మార్చుకోవాలంటే ప్రాతిపదిక ధనం కావాలి. రాణిమీద మోజు పెంచుకుంటున్న రామనరసును పెళ్ళిచేసుకోవాలనే సంకట స్థితిలో పెట్టి అతని వ్యామోహ బలహీనతను స్వప్రయోజనాలకు ఉపయోగించుకుంటోంది రాణి. చదువుకు కావలసిన ధనసేకరణ యిదే రీతిలో కొన్నాళ్ళు చెయ్యవలసినట్లు తప్పని సరి అనిపించింది రాణికి. ఇటువంటి ప్రవర్తన తన శీలానికి జీవితానికి ముప్పు తేవడమే గాక, సంఘంలో పరపతి పోగొట్టుకు పేపరిస్థితి కూడా ఏర్పడవచ్చునని భయపడింది రాణి. యీ వాతావరణాన్ని త్యజించి ఎవరినైనా ఆశ్రయించి సినిమాలలో జేరి యీ తిరగతి జీవనాన్ని పూర్తిగా మార్చెయ్యాలని ఒక్కొక్కసారి ఆవేశపడింది రాణి. తన కోరికలు రూపం పొందటానికి తగిన ఆశ్రయంకోసం అన్వేషించాలనుకుంటూ ఒక స్థిరనిశ్చయం లేక చికాకుగా బాధపడసాగింది రాణి.

రెండురోజులు గడిచాయి.

ఒక సాయంత్రం శివరాం రాణియింటికి వచ్చాడు. మరియమ్మ తలుపు తీసింది.

"శివరాంగారు వచ్చారే అమ్మాయి!" అంటూ సాగదీసుకుంది మరియమ్మ.

రాణి అవమానంతో కోపంతో ఉద్రిక్తురాలయిపోయింది. మానసికంగా శివరాంతో ఆమె సమన్వయంపొంది స్థిరజీవితం గడపడం అసంభవమని నిశ్చయించుకుంది రాణి. గతం మరచి మరోరీతిలో బ్రతుకు కాలం గడప నిశ్చయించుకున్న రాణికి శివరాంను ఆహ్వానించడం యిష్టంలేకపోయింది.

"అమ్మా! ఆయన్ను వెళ్ళిపొమ్మను... ఇంక ఎప్పుడూ మనింటికి రావద్దను!" రాణి ముఖం త్రిప్పుకుని వెనకకు తిరిగింది.

"రాణీ! శివరాం దీనంగా ఏదో చెప్పబోతున్నట్లు నిలుచున్నాడు.

"నాకు మనశ్శాంతి యివ్వదల్చుకుంటే మీరు వెళ్ళిపొండి తక్షణం!" రాణి ఏడుస్తూ గబగబ మేడమీదకు పోయింది.

"ఏం జరిగింది అబ్బాయిగారు!" మరియమ్మ శివరాంను ప్రశ్నించింది విషయం తెలుసుకుందామని.

శివరాం నిరాశగా కాస్సేపు కుర్చీలో కూర్చున్నాడు. రాణి ఎంతసేపటికి క్రిందకు రాలేదు. బహుశ రాణితో జీవితంలో సంయోగం అసంభవమనుకుని చేతులారా తానుచేసిన తప్పుకు విచారిస్తూ, ఖేదపడి వెళ్ళిపోయాడు శివరాం.

జీవితంలోని ఆశలు నెరవేరనప్పుడు, నిరాశ పెరిగిపోయి, నిర్లక్ష్యం విజృంభించి, మొండితనం యినుమడించే ప్రవర్తనకు దారి దీస్తుంది. రాణి బ్రతుకులో కూడా యీ మార్పులు ఉగ్రరూపంలో కనిపించసాగాయి.

ఇంటరుపరీక్షకు శ్రద్ధగా చదువుతున్నా యింకా చదువులు సాగించడానికి యిప్పటి నుంచి ధనసేకరణ చెయ్యాలని సంకల్పించింది రాణి శివరాం స్నేహం ఏర్పడినప్పుడు దూరంచేసిన స్నేహితుల నందరినీ తిరిగి మచ్చిక చేసుకోసాగింది. నాటకాల ద్వారా వచ్చే సులభప్రచారం స్వీయ పరపతిని హీనపరుస్తోందని నాటకాలకు తన్ను ఉపయోగించే కృష్ణమూర్తిని దూరంగా వుంచింది. ధూమారావు, జగదీశ్వర్, శ్రీనివాసు, రెడ్డి, రావు, రామనరసు, అవసరాలకు ఆదుకునే ప్రతీ మగమనిషిని, తన అందంతో రెచ్చగొట్టి చుట్టూ త్రిప్పుకో సాగింది,రాణి.షికార్లు,సినిమాలు,పిక్ నిక్కు, హోటళ్ళలో ఫలహారాలు విందులు, అనుభవిస్తూ విభిన్నరకాల వ్యక్తులను వెంటబెట్టుకుని విచ్చలవిడిగా సంచరించసాగింది రాణి. బట్టల దుకాణంవాడికి బాకీ వుందని, అర్జంటుగా ట్యుటోరియల్ కాలేజి జీతం కట్టాలి, పుస్తకాలు కొనుక్కోవాలని, దర్జీవాడికి సొమ్ము చెల్లించాలని యింట్లో దినుసులిచ్చే దుకాణదారుడు, పాలవాడు బాధపెడుతున్నారని, నిర్మొహమాటంగా అప్పురూపంలో తనవెంట తిరుగుతూ తనమీద

★ అన్వేషణ ★

మోజు చూపే ప్రతి స్నేహితుని సొమ్ము అడిగేది రాణి. ఆ సొమ్ము తిరిగి రాదనే సంకల్పంలో అడుగుతే ఆమె అభిమానానికి దూగ మధగలను నేథయంతో, స్నేహితులు ఆమెకు డబ్బు యిచ్చేవారు. రిక్షావాడికి కూలి యివ్వ ...ంనుంచి వీధిలో కనిపించే మల్లెదండవాడికూ

ప్రతిచిన్న వస్తువుకూ స్నేహితులనే ఉపయోగించుకోసాగింది. ప్రతివానిని వివాహం చేసుకోమని రెచ్చగొట్టి, అదిఅంతా సుళభంకాని పరిస్థితి గా ఏర్పడినప్పుడు, అతన్ని వేధించి, అసహాయత, అపార ప్రేమ వ్యక్తపరిచి, ఒక స్నేహితుడికి మరొక స్నేహితుడికి తన సంబంధం బట్టబయలు కాకుండా తిరుగుతూ పూర్తిగా జీవితంలో నటకురాలై పోయింది రాణి దర్జీవాడిని సమ్మోహనపరిచి, ఖర్చు లేకుండా రవికలు కుట్టించుకోడం, బట్టల దుకాణదారుమీద అందాలనవ్వులు విరజిమ్మి అప్పుగా తెచ్చిన చీరలకు తిరిగి సొమ్ము వాపసు చెయ్యకపోడం, యింటి దినుసులు యిచ్చే దుకాణదారుని యింటికి రమ్మని కప్పు కాఫీ యిచ్చి, పకోడి చనువు చూపించి ఊహాగానాల్లో అతన్ని వదిలి, యింటి ఖర్చు అడుగకుండా వ్యామోహ మంత్రం చల్లడంలో రాణి నిపుణురాలై పోయింది. బ్రతుకు ఏమైపోతేనేం అనే నిర్భయంతో, ఒడుదుడుకులు తట్టుకోగలననే మూర్ఖ ధైర్యంతో, తాను సున్నితమైన అబలననే విషయమే మరచి, తన అందగర్వంమీద బ్రతకాలని పాటుపడసాగింది రాణి. రాణి ప్రవర్తన మరియమ్మకు అతురాలనచ్చింది. తన అనుభవాలన్నీ రాణి చక్కగా పుణికి పుచ్చుకుంటోందని మరియమ్మ లోలోపల ఎంతో ఆనందించింది.

ఒకరోజు ఆదివారం చర్చికి ప్రార్థనలు జరుపడానికి వెళ్ళి రాణిమరియమ్మ రిక్షాలో ఎదురు వస్తున్నారు. రిక్షావాడు గాలి ఎదురు బరువుకు తట్టుకోవాలని టోపు ముడిచేశాడు. ఎత్తువీధిలో యిద్దరి మనుష్యుల బరువుమోయలేక, క్రిందకుదిగి సైకిలురిక్షా నడపించసాగాడు.

ఎదురుగా యిద్దరు మనుష్యులు వస్తూ మరియమ్మనుచూసి హఠాత్తుగా ఆగిపోయారు. లాల్చీ, పంచ, సిల్కు కండువాతో గిరిజాల జుట్టు పెంచుకున్న నలభై ఏళ్ళ మనిషి ఒకడు మరియమ్మను పలకరించాడు.

'ఏం మంగమ్మా!...ఎన్నాళ్ళకెన్నాళ్ళకు దర్శనం...ఏమిటి విశేషాలు...ఎవరు నీకూతురా'? రాణివైపు విసిరాడు ఓరగా ఓచూపు.

మరియమ్మ నవ్వింది. అతన్ని ఎరుగున్నట్లు ఆనందంగా గబుక్కున రిక్షా ఆపి దిగింది. రాణి ఆశ్చర్యపోయింది. మరియమ్మ గత చరిత్ర కొంత తెలుసున్నా ఆమె పేరు మంగమ్మ అని యింతవరకు రాణికి తెలియనే లేదు.

"ఎప్పుడొచ్చావు రెడ్డన్నా?" మరియమ్మ ఆనందంగా వక్రంగా పెదాలు త్రిప్పింది

"హైకోరులో దావా పడేశాం... అందుకే వచ్చాను...యింకా నాలుగ్రోజులుంటా!...ఎక్కడ మీ మకాం?...నీ

కూతురు చాలా అందంగా ఉందే!" వీధిలో పోయే మనుష్యులు వింటారని కూడా గుర్తించకుండా గట్టిగా వాగేస్తున్నాడు రెడ్డన్న.

"అబ్బ! చాలా కాలానికి కనిపించావే... కోటి ప్రక్కనే ఉంటున్నాం" తీగబడిచేసుకుని అలారా ఒక సారి...అమ్మాయికూడా మాటాగానుంది!" వచ్చింది మరియమ్మ వ్యంగ్యంగా.

"ఏమిటికి? దర్జీ ంచి వస్తున్నావే ప్రొద్దున్నే...తానశం మార్చేసావా మంగమ్మా!...బతే దానిదే!" పక పక నవ్వాడు రెడ్డన్న.


"తెలుతాగా...యింటికిరా రెడ్డన్నా!"

మరియమ్మ మెల్లిగా ఎక్కి, రిక్షాలో కూర్చుంది. రిక్షా కదిలింది. రెడ్డన్న మీసం సవరించుకుంటూ రాణివైపు ఓరగా చూసాడు.

ఆఫీసులో రాణి ముభావతిత్వం ప్రబలి సాగింది. తక్కిన గుమాస్తాలు కూడా గిరిని కొట్టిన సంఘటన జరిగాక, కొంచెం అప్రమత్తులై ఆమెతో పరిచయం పెట్టుకోడం మానేశారు. ఆఫీసులో మరో స్త్రీ సునీత ఉద్యోగంలో చేరింది. ఆడవాళ్ళు దొంగల కొన్నాళ్ళు యిద్దరూ కలిసి మెలిసి ఉండేవాళ్ళు. ఒకరోజు యిద్దరూ కలిసి ఫలహారాలు చేసే సమయంలో మగవాళ్ళ పరిచయాలు ఆడవాళ్ళ శీలంగురించి ప్రస్తావనవచ్చి, ఒకరి నొకరు వ్యంగ్యంగా దూసుకుని, చివరికి ఆగ్రహావేశుల పోయారు మనస్సులో శాంతిలేక అసలే చికాకుగా బ్రతుకుతున్న రాణికి సునీత ఆమెను గురించి చేసిన గుచ్చావలు ఒంట్లో కేళ్ళు. జ్వరులు ప్రాకినంత పనిచేశాయి. ఉద్రేకం ఆపుకోలేక రాణి యుక్తాయుక్తవిచక్షణ జ్ఞానం వదిలి సునీతి జడపట్టుకు లాగి దవడమీద కొట్టింది. సునీత రామనరసుతో ఫిర్యాదు చేసింది. రాణిమీద, ఆమె ప్రవర్తనవల్ల, మోజు తగ్గించుకుంటున్న రామనరసు ఆమెను కూకలేశాడు.

మరోసారి యిటువంటి ప్రవర్తన ఆఫీసులో కనిపిస్తే ఉద్యోగం విరమించుకుని యింటికిపోవలసివస్తుందని బెదరించాడు. రాణి రామనరసు మనస్సు యిదివరకే అర్థం చేసుకుంది. సునీత ఉద్యోగంలో చేరడంతో రామనరసు తనపై మోజు తగ్గించుకోడానికి ప్రయత్నిస్తున్నాడని మాచాయగా గ్రహించుకుంది. కొంచెం జాగ్రతగా మసలడం మంచిదని, మరో అధారము దొరికేదాక రామనరసుతో కొంచెం మంచిగా ప్రవర్తించడం అవసరమని గుర్తించింది. తన అపఖ్యాప్రవర్తనకు క్షమాపణ చెప్పుకుని ఆఫీసులో తన సీటులోకి వచ్చికూర్చుంది.

రాఘవరావు ఆమెను పిలిచాడు. రాణి అతనిమాట వినిపించుకోలేదు హెడ్‌గుమాస్తా అధికారంతో దగ్గరకు రమ్మని అజ్ఞాపించాడు. రాణి హంభావంతో వెళ్ళలేదు. రాఘవరావు ఆకారం చూస్తేనే అసహ్యం కలిగి, తన బ్రతుకు కర్మకాలి యిట్టి వికృతరూపు తోనే స్నేహం చేసుకుని గడపవలసి వస్తోందని ఉడుకుమోతుతనంతో బాధపడింది. చివరకు రాఘవరావే రాణి సీటు దగ్గరకు వచ్చాడు.



చిత్రం: కె. సీతారామారావు.

రాణి ముభావంగా, చికాకుగా తలవంచుకుని కాగితాలు వ్రాయడం మొదలు పెట్టింది. 'రాణీ నీకు సలహా యిద్దామని వచ్చాను.....నీలో యీమధ్య చాలా మార్పు కనిపిస్తోంది...మునుపటి నవ్వు, చలాకీ, అమాయకత్వం నీలో కనిపించటం లేదు...చికాకు, ముభావం, కోపం ఎక్కువై పోతున్నాయి నీలో...అసలు ఏం జరిగింది....అన్నలాటి నాకు చెప్పకపోతే ఎవరు తీరుస్తారు నీ కష్టాలు?...చెప్పమ్మ రాణీ'...రాఘవరావు అభిమానం చూపిస్తూ లాలించాడు.

మీరు స్వంతవిషయాల్లో కలగచేసుకోకండి...నాకెవరిసహాయం అవసరంలేదు?" రాణి చికాకుగా కసిరింది.

'రాణీ! మునుపు నన్ను అన్నగా చేసిన నీ ప్రవర్తన మరిచిపోతున్నావా?... వీధిలో రోజు కొకమనిషితో తిరుగుతున్నావు...అందరూ నిన్నుగురించి ఏమనుకుంటున్నారో తెలుసా? నీ మీద ఎటువంటి చెడ్డ ఉత్తరాలు రామనరసుగారికి వస్తున్నాయో నీకు తెలియదు....రామనరసుగారికికూడా నీ ప్రవర్తనమీద అసహ్యం కలిగింది. ఎప్పుడో నిన్ను ఉద్యోగంలోంచి తీసేసారు!" రాఘవరావు రాణి జీవితరహస్యాలు తెలిసిన హెడ్‌గుమాస్తా ధోరణిలో అధికారంగా మాట్లాడాడు.

"మీ సలహాలు చాలు...మీ పని మీరు చూచుకోండి!" రాణి రివ్వున లేచి బాత్‌రూమ్‌వైపు నడిచింది నిర్లక్ష్యంగా.

రాఘవరావు తప్పనిసరిగా వెళ్ళిపోయి తనసీటులో కూర్చున్నాడు.

కాస్సేపటికి రాణి బాత్‌రూమ్‌నుంచి తిరిగివచ్చింది.

రాఘవరావు ఫైలు పుచ్చుకుని రామనరసు గదివైపు నడుస్తూ రాణిదగ్గర ఒక నిముషం ఆగాడు.

'రాణీ! నీ బ్రతుకు అల్లరిపాలై పోయింది...నిన్ను ప్రమాదాల గురిచెయ్యాలని కొంతమంది కుట్ర పన్నుతున్నారు... జాగ్రత్త!...ప్రమాదంలో పడ్డాక అన్నగా నన్ను రక్షించమంటేమాత్రం నా శక్యం కాదు.' రాఘవరావు డిటెక్టివ్‌లా పోజు పెట్టి, నిట్టూర్పువిడిచి రామనరసు గదిలోకి వెళ్ళిపోయాడు.

రాణి వైపు అసహ్యంగా రాఘవరావు ముఖం చిట్లించాడు. ఈ బెదురులకు ఝడిసే భయభక్తులు తనలో నశించి పోయాయని లోలోపల నిర్లక్ష్యంగా నీల్గింది రాణి.

ఆ సాయంత్రం రాఘవరావు రాణి యింటికి వచ్చాడు. రాణి కోపంతో అరిచింది తనయింటికి రావద్దని... "నేనేం ద్రోహం చేశాను!" రాఘవరావు దీనంగా ముఖం పెట్టి తన తప్పు తెలియజెయ్యమని నిలదీసి అడిగాడు రాణిని.

(ఇంకా ఉంది)



పెళ్లికూతురు

అదుగో ఆసంగీతం వినపట్టంలేదూటండీ—అక్కడే వున్నారు!" అని ఆఖరికి ఆ యింటిని చూపెట్టేరు అక్కడివాళ్లు. ఆ యింటి దగ్గరగా వెళ్ళేను. సంగీతపాఠం విన బడుతూంది. 'సంగీతపాఠం' అని ఎలా చెప్ప గలిగానంటే — ఆ పాఠ్యంలోనూ, గొంతు లోనూ పాటలోనూ, తేడా — కచేరీ చేసే విద్వాంసులకిన్నీ, పాఠాలు చెప్పేవారికిన్నీ వుంటుంది అందుకూ.

కొంచెం లోపలికి తొంగి చూచేసరికి, కర్టెనుకట్టిన ఆగదిలో చుట్టూ ఎంతోమంది; ఆడంగులు ముస్తాబయి సభ తీర్చినట్లనిపించింది. ఏం జరుగుతుందో అని, కాస్సేపు ఆగి ఒక చిన్న కుర్రాడు యివతలికొస్తే దగ్గరికి పిలిచి "ఒయ్! మాష్టరుగారుంటే పిలువు!" అని అడిగేను.

అది విని యివతల ఎవరో అలా అనుకుతారని కాసుక్కూచున్నట్టు, కాస్త గాత్రం ఆపి వింటున్నారు. ఆ అబ్బాయి మళ్ళీ తిరిగివచ్చి—"ఎవరూ అని అడుగుతున్నా"రని చెప్పేడు.

"మీకోసమే అని, మీవాళ్లే అని చెప్ప రమ్మా" అని వేళాకోళంగా అన్నాను... ఎందుకంటే—అది విని ఆ మేష్టరే యివతలికి వచ్చి, 'ఓరి నువ్వట్రా!' అని అంటాడని—

లోపలివాళ్ళేం అనుకున్నారో ఏమో—కొన్ని మొహాలు తెర తొలగించి తొంగి చూసేయి. నావాలకం చూసి అదోలా అయి, చెరగు అడ్డంపెట్టుకుని కిసుక్కుమని నవ్వుకొంటూ మాటపైకి రాకండా—ఏవో సంజ్ఞలు చేసుకొని, ఆ ఆడవాళ్ళందరూ లోపలికి తుర్రుమన్నారు. ఒక నలభైయేళ్ళ న రత్నం తప్పించి. ఇదంతా ఏదో మూకీ చిత్రం చూస్తున్నానా అనిపించింది. అంతలో తెర తొలుగు—ఒక అమ్మాయి యివతలికి వచ్చి, "రండి! రండి! దయచేయండి లోపలికి! మీకోసమే చూస్తున్నాం..." అని పెద్దవారికిమల్లే నన్ను ఆహ్వానించేడు నేను ఆశ్చర్యపోయేట్టు.

నేనసలతనికోసం రాలేదు. అతనెవడో! అంతా కొత్తవాసన వేస్తూంది. నేను విస్తుపోతూ లోపలికి వెళ్ళి "మాష్టరుగారున్నారాండి!" అన్నాను. నా బాధ నాది.

"ఉన్నారు రండి!" అని కుర్చీలో కూచోబెట్టేడు—అక్కడవున్న ఆమె "వచ్చారా! మీ సంగతే అనుకుంటున్నాం" అని అంది.

నా సంగతి వాళ్ళకెలా తెలుసూ! ఇంతకీ వీళ్ళందరూ ఎవరూ? నాక్కావలసిన మాష్టారూ లేడు. వాళ్ళ ఆడవాళ్ళూ కారు వీరు; లేక పోల్చలేకండా యిలా మారిపోయారా? అన్యాయం, వీళ్ళేం పొరబడిలేదు కద! అనుకున్నాను, ఏమో ఆ మేష్టారింకా లోపలే వున్నాడేమో! అన్న ఆశతో.

ఇంతలో ఏదో 'టిఫిను' పట్టుకువచ్చారు. ఆ వెనక—ఓ ఏభైయేళ్ళ మనిషికూడా వచ్చి, "ఓహో! కులాసాకి?" అని కుశలమడిగేడు.

ఇదేమిటో నన్ను వీళ్ళందరికీ తెలుసు గాని—నాకు వీళ్ళు తెలీదేం చెప్పాం? అనుకున్నాను. ఎక్కడా ఏమనడానికీ చుక్క తెప్పకుండావుంది; వాళ్ళని మాటాడనివ్వడంలేదు. ఇందాకటి అబ్బాయి...అక్కతో హార్మనీ పెట్టుకుకూర్చున్నాడు. ఉండబట్టక, శ్రుతివేస్తూ గాలి కొడుతున్నాడు.

ఆ టిఫిను నాముందు పెడుతూ "పుచ్చుకోండి" అన్నాడాయన.

"అబ్బే! ఇప్పుడు ... ఇదేమిటండి! ... నేను...!" అని మొదటే లంకిస్తే యేమనుకుంటారో అని మొహమాటపడుతూ, నా

జన్మలో ఎరగని ఆ గౌరవానికి ఉబ్బి తబ్బిబ్బౌతూ అన్నాను.

"అలా అంటారని తెలుసును! అయినా తీసుకోండి తప్పులేదు" అని బలవంతం చేసేరు... వెనక గుమ్మం అవతల కొన్ని ఆడ వాసనలు విసురుతున్నాయి ఇంక తప్పదని, తాపీగా ఆ టిఫిను పుచ్చుకున్నాను... తరువాత కాఫీ... కళ్ళు కడంగా పెట్టుకున్న గ్లాసు కాఫీ తాగి దింపగానే ఎదురుగుండా ఇద్దరమ్మాయిలు! మరో ఇద్దరు స్త్రీలు వెనక నుంచి తోయగా స్ప్రింగుల్లా, వెనక్కు తన్నుకుంటూ అతి సిగ్గుతో వచ్చి, ముడుచుకుపోయి కూర్చున్నారు. అందులోనూ ఒక పిల్ల మరీని-రెండోది కొత్త చిన్నది. అంత బొత్తిగా అన్యాయం కాదు-మాసేను కొంట్టి చెప్పొద్దూ... ఆ పెద్దదానికన్నా చిన్నదే చక్కగా వుందనిపించింది!...

ఒకామె ఆ పెద్దపిల్ల ముఖం పైకెత్తుతూ— "ఈ పిల్లగురించే నాయనా మీ వాళ్ళకి రాస్త... మాపులు అయిపోతే - నిర్ణయాలు చేసుకోవచ్చు!" అని అన్నది.

—ఆ ముక్క విని, నేను గాలిలో తేలిపోయా. సినిమాల్లోలా నోరు వెళ్ళబెట్టి, పలకరించినా పలక్కుండా, అయిపోతానా అని అనుకున్నాను. ఆఖరికి భగవంతుడిలా తీసుకువచ్చేడా! నేను వచ్చిన పనేమిటి? ఎక్కడికి వచ్చిపడ్డాను? ఏం జరుగుతోంది? తెలుసుకోలేకపోతున్నాను; అప్పటికి విషయం మాత్రం అర్థమయింది. ఇక ఏమంటే ఏం ప్రయోజనం! చెప్పుకోవలసిందేదో ముందే చెప్పవలసింది చెబుతామంటే, చెప్పనివ్వరు, వినరు, అవకాశం యివ్వరు-యిహ అయిందేదో అయిపోయింది. "ఎప్పటికెయ్యది ప్రస్తుత" మన్నట్టు వూరుకొని, చల్లగా జారుకుంటే శుభస్య శీఘ్రం... లేదా - యిప్పుడేం చెప్పినా, వీళ్ళకీ చిన్నతనం, నాకూ చిన్నతనం-యిందులో నా తప్పేముంది?" అని వూరుకున్నాను.

పోన్లే అబ్బాయి శ్రుతి కలపడం అయి, ఏదో పలికిస్తున్నాడు-సరిగమలు.

"పాడమ్మా!" అని ఆ ముకుళించిన ముగ్ధని అడిగేరు. ఆపిల్ల పావుఘంట గింజుకుంది... కాని ఫైల్ అయిపోతుందేమోనన్న భయంతో, గొంతెత్తింది.

ఏదో ఆ పెళ్ళికోసరం నామకా— 'మా అమ్మాయికి సంగీతంవచ్చు' అనే నేటి —ఆడపిల్లలకి పెళ్ళికి కావలసే క్వాలిఫికేషను కోసరం, నెలో - పది రోజులో క్రిందటినుండి నేర్చుకున్నట్టుంది.

కొందరయితే-ఆ నాలుగు రోజుల్లోనూ, ఒకమాస్టర్ని పెట్టి-, ఒక కృతి, ఒక సినీమా పాట, యిలా రకాని కొకటి - కంఠస్థం చేయించి, ఆవేపాడించి 'సంగీతప్పిట్ట' అని అనిపించేస్తారు. అదివిని ఆ పెళ్ళికొడుకు - 'ఏడుకొండలవాడా' అని భార్యారత్నం, పక్కలో కూచుని పాడుతుందని, యిద్దరూ కలిసి డ్యూయెట్లు పాడుకోవచ్చు. అని మురిసిపోతాడు - తీరా ఆ మొవచ్చింతర్వాత, పాపాయి పుడితే జోలపాటకూడా తనే పాడుకోవలసి వస్తుంది.

ఇలా నే ననుకుంటో వుండగా—

"అమ్మాయి థర్డుఫారం చదివింది" అన్నారు. యికోస్టంటు-ఎందుకంటే - సాధారణంగా, ప్రస్తుతం పెళ్ళిళ్ళు జరగాలంటే - ఆడపిల్లలికి కొన్ని క్వాలిఫికేషన్లు కావాలి!

పిల్ల చదువుకోవాలి, అందంగా వుండాలి! సంగీతం రావాలి! పొగ్గా వుండాలి! కట్నంతో సహా వంటలు రావాలి!, అవగా— సీరు వంకాయల 'వంకాయ ముద్దకి' ఎన్ని తులాల మిరపకాయలు!



పిలిచింది...

పెళ్ళికూతురు పిలిచింది

ఉప్పు, ఆవాలు!, పోపూ యిత్యాదులుండాలి! ఎన్ని ఔన్సుల నీరు పొయ్యాలి? ఎన్ని ఘంటలు లేక నిముషాలు ఉడికించాలి? యిలా తూకాలన్నీ కంఠస్తం అయివుండాలి?

యివి యిలా వుండగా – పెళ్లికొడుకుల కోరిక లేమంటే – స్కూలు ఫైను సర్టిఫికేటు కలవాడికి, వెయ్యో రెండు వేలో మధ్య–ఆ పైన, బి. ఏ. లోపునయితే – అయిదూ పదివేల మధ్య – బి. ఏ. పైన అయితే, వాళ్ళ యిష్టా యిష్టాలమీద పదిహేనూ యిరవై వేలకి తక్కువ కాకుండా, కట్నం యిచ్చే స్తోమత కలిగివుండాలి...అసలిదంతా చూస్తుంటే వీళ్ళందరూ కట్నంకోసమే చదువుతున్నారేమో అనిపిస్తూంది ఎంత ఎక్కువ చదివితే, అంతలా లాగొచ్చు, అంచేత, 'చదువుకు తగ్గకట్నం' అనే సబ్జక్టు కనీసం నాండిటైలుగానైనా పెట్టి–వీళ్ళకి నేర్పిస్తే బాగా పనికివస్తుందని అనుకుంటాను.

యింకా ఆలోచిస్తే ఉద్యోగం చేస్తూన్న వాడి కొకలాగ – వుద్యోగం లేనివాడి కొకలాగ కట్నం – ఒక్కొక్కప్పుడు, ఆ వుద్యోగం కూడా పిల తండ్రే వేయించుకోవాలి!

ఇహను పెళ్లికొడుకుల తల్లిదండ్రులో–తను కట్నంతెచ్చి పెళ్ళాడింది కాబట్టి ఆ తల్లి కూడా కోడళ్ళదగ్గిర పుచ్చుకుంటుంది కూతుళ్లకి పెళ్ళిళ్లు చెయ్యాలి కాబట్టి, కొడుకులకి కట్నాలు పుచ్చుకుంటాడు తండ్రి తాము కోరినకట్నం యిచ్చినా కోడలు ఎలావున్నా సంబంధం లేదు, ఒకవేళ కుమారుడికి, కట్నం పుచ్చుకోకూడదని, అభ్యుదయాభిప్రాయం, వున్నా–ఏవేవో సాకులు చెప్పి వాడినివంచి, పెళ్లి పెద్దలవుతారు

పెళ్ళికూతుళ్ళ తల్లిదండ్రు లయితే – "ఆడపిల్ల కడుపున చెడబుట్టింది" "అది ఒక శత్రువు–అది–డబ్బు ఖర్చు చేయించే ఒకపిడ" అని వాళ్ళ వుద్దేశ్యం – ఏదోలా ఆడపిల్లని వదుల్చుకుంటే చాలని చూస్తారు.–అంతే కాని–అంతల ఆ పెళ్ళికొడుకు కెలాంటివాడు? వంశం, గుణం, మర్యాద, వయసు, ఆరోగ్యం–సాంప్రదాయిక ఉద్యోగం, ఉనికి, తాహతు, ఆధారం, ఉందో లేదో అక్కర్లేదు.—అవుసరం లేదు–ఏదోవిధంగా పెళ్ళి చేసి, అయిందనిపించేసి, అత్తారింటికి పంపించేస్తే చాలు–అదెలా చచ్చినా అక్కర్లేదు ...యీ విధమయిన మనస్తత్వాలు యీ

తోజుల్లో వున్నాయి.

ఇలాంటి ఆలోచనలతో నేను ప్రస్తుతం మరిచిపోయేసరికి, యీ ప్రపంచంలో వున్న వాళ్ళందరికీ ఎలా కనిపించేనో ఏమిటో—

"మీరూ మీరూ చూసుకున్నారు కదా! ...ఊఁ...అంటే - ముహూర్తం పెట్టించి, మూడుముళ్ళూ వేయించేస్తాం!" అని అన్నారా పెద్ద.

హతోస్మి! అన్యాయం!! ఘోరం!!, పాపం!!!—ఏ పెళ్ళికొడుకు చూద్దామని యీరోజు ప్రోగ్రాం యిచ్చేడో - నేనిక్కడ ఖర్మంకొద్దీ యిరుక్కున్నాను—ఎంతమోసం జరిగింది. తిసెలా మాటవ్వగలడు?... వచ్చితేమాత్రం? యీ పొరపాటయిందని తెలిస్తే యిస్తారా? అది ద్రోహంకదా? యీ సంగతి చెబితే ఎంత అవమానం? అయినా ఆ వస్తానన్న పెళ్ళికొడుకు ఏంచేత రాలాదో? నాకొచ్చి పడింది? యింగులో నాతప్పుమాత్రం ఏముందీ - వాళ్ళు పెళ్ళికొడుకు రాకకోసం నిరీక్షిస్తున్నారు. నాకేదో పనుండి అక్కడికి వెళితే నన్నే పెళ్ళికొడుకు కనుకోవాలా? అయిందేదో అయింది - యికనైనా బయటపడాలి! అని అనుకొని—

"అలాగేనండి! వెళ్ళగానే మావాళ్ళతో చెప్పి ఉత్తరం వ్రాసాము!" అని అన్నాను అచ్చంగా పెళ్లికొడుకు లాగానే—

"మీ అభిప్రాయం చెబితే అందరం ఆనందిస్తాం" అని అన్నారు. ఏమిటో నానోటంట ఆమాట రాలితే - అంత ఆనందంట—పోనీ అంతలా అంటూంటే చెబుదాం ...అనుకున్నా...కాని ఏమిటి లాభం? తిసెవరు? వారెవరు! ఏమిటి సంబంధం?

అంతా నిశ్శబ్దంగా వింటున్నారు, పెళ్లికూతురు గుండె ఎడవిడంగా కొటుకుంటున్నాయి...కాబోలు ఆ నిముషమే... యిటో అటో తేల్చేసే పుణ్యకాలంలా—

'నాకేమో...బాగానే వుందండి!" అన్నాను సిగ్గుపడుతూ—ఆ సిగ్గు-దానంతటదే నేచురల్ గా వచ్చేసింది ఆశ్చర్యం—

ఆముక్క నానోటంట జన్మించగానే—ఆ అమ్మాయిలు లోపుకి పరుగెత్తేరు.

మరొకటి జాగాలో అక్కడున్నాను కాబట్టి నిజంగా నన్నే పిలిచి, నేనే ఆనందంగా వెళ్ళేమాటుంటే—నన్నే 'నీకు నచ్చిందా?" అని అడిగేమాటుంటే - ఆ నన్నుకాన్ని "బావుంది" అని అనివుండే వాడిని-వాడెవడో ఆ పెళ్ళికొడుక్కోసం-వచ్చిన ఆ అమ్మాయి సిగ్గొచ్చి వెళితే వెళ్లింది గాని యీ పిల్ల కూడా వెనకపోవాలా?

ఇంక వదిలించుకు జారుకుందాం, అనుకుంటూండగా వీధిలో జట్కా ఆగినశబ్దం అయింది—

"ఇదేనండి కామేశ్వరరావు గారియిల్లు!" అని అంటూ జట్కా వీళ్ళ గుమ్మంలోనే ఆపేడు ఆ బండివాడు.

"ఏమిటో!" అని అందరూ అటు తిరిగేరు—

నావయస్సువాడే ఒక కుర్రాడు - అతని అప్పచెల్లెలు కాబోలు మరొక ఆమె ఆ జట్కాలోంచి దిగేరు, వీళ్ళకి వాళ్ళెవరో తెలీదు కాబోలు, ఒకళ్ళముఖా లొకరు తెల్లబోయి చూసుకుంటూ మర్యాదకోసం మాత్రం "రండి లోపుకి" అని అన్నారు. వాళ్లు వచ్చేరు - కూర్చున్నారు -

"బండి లేటుకావడంచాత ఆలస్యం అయిపోయిందండి! ఆ తర్వాత దుర్ముహూరం వుందంటే పిలవలా చూస్తాం అని, ఆస్టేషన్లోనే మరో ఘడియ ఆలస్యంచేసి వచ్చేం. మరి రామనుకున్నారు కాబోలు యింతవరకూ చూసి!" అని అన్నది ఆమె కూర్చుంటూ.

ఆ కుర్రాడు మునిముని నవ్వునవ్వుతూ మూలమూలల గాలిస్తున్నాడు! కళ్లతో—

అది విని వాళ్లందరూ నిలువునా నీరయిపోయి నావేపు అయోమయంగా చూసేరు. నానోట్లో వెలక్కాయ పడింది. నేనేం చెప్పేది. వాళ్ళమొహం ఎలా చూసేదీ— నాగుండె రాక్కుమని ఆగిపోతే బావుండునని అనిపించింది నాదిమాత్రం ఏంతప్పు!... అపద్బాంధవా? యీ అపనిందనుండి, యీ పరాభవంనుండి రక్షించవా? ఏ జవాబు చెప్పి నేను నిర్దోషినని చెప్పుకోనేది? నా నోటంట మాటరాలేదు. అమాయకుడినని నిరూపించుకోడానికి ఋజువులేదు యింక వాళ్ళదృష్టిలో నా అంత మోసకాడూ— దగుల్బాజీ, పోర్జరీ వుంటాడా? అని అనుకుంటున్నాను...వాళ్లేం చేసినా ఒడిపట్టేసి—

వాళ్లు కొయ్యబొమ్మల్లా ఏంచేయడానికి తోచక ఒకరికొకరు చూసుకుంటూ విస్తుపోతున్న సందర్భంలో—

"అందరూ వచ్చినట్టున్నారే!" అని అంటూ, నేననుకున్న మేస్టరు నేనెవరికోసమయితే వచ్చానో, ఆ సంగీతం మేస్టరు నా బంధువూ...అయిన పంతులు...అక్కడికి వచ్చేడు. ఆయన రాగానే నాకూ ప్రాణంలేచి వచ్చింది. కొంచమయినా నా గోల చెప్పుకోవచ్చని—

ఆ సమయానికి పంతులు నాకంటికి గజేంద్రుని కడ్డుపడ్డ సుదర్శన చక్రంలా, ద్రౌపదిని కాపాడిన పట్టుచీరలా అవుపించేడు—నన్ను చూస్తూనే "అరె! చంద్రం! నువ్విక్కడున్నావేంట్రా!" అని వింతపోతూ అన్నాడు. అక్కడున్న వాళ్లందరూ బిక్కచచ్చిపోయి, ఒక్క ఘడియ మూర్ఛపోయినట్టయి, అది కోపమో ఆశ్చర్యమో, ఏడుపో తెలియక—

"ఇతన్ని మీకు తెలుసా?" అని ఆయన్ని అడిగేరు. నామీద వాళ్లకి గౌరవం పూర్తిగా పోయినట్టుంది.

"బాగుంది తెలియకపోవడం ఏమిటండీ! వీళ్ళకికూడా ఉత్తరం రాసారా ఏమిటి? పెళ్ళిచూపులకి రమ్మని! నాతో చెప్పలేదే?" అని మాబాబు హాస్యం ఆడతాడు ధన్యాంటే.

"ఇతనెవరు? యితనికి మేమేం వుత్తరం రాయలేదే!... పిద్దమ్మాయికోసం, చూసిన

★ పెళ్ళికూతురు పిలిచింది ★

సంబంధం వారికి, చూపులకి రమ్మని వ్రాసేం. యివాళ వస్తామంటూ వాళ్ళు రాయగానే, చూస్తూ కూచున్నాం, యింతలో ఈయన వచ్చేడు—యీతనే ఆ పెళ్ళి కొడుకు, ఒక్కడే వచ్చాడు కాబోలునని నమ్మన్నాం. యింతవరకూ జరగవలసిందంతా జరిగింది... కానీ...తను కాదు—ఏమిటిదంతా అని ఒక్క ముక్కయినా అనలేదు చూడండి! ఆ అబ్బాయి! మంచి మర్యాదస్తుని లాగానే వున్నాడు! ఎవరబ్బాయివి బాబూ?" అని అడిగేరు...ఏడవాలో నవ్వాలో తెలియక "అదుగో అసలు వాళ్ళు యిప్పుడు రాగానే తెలిసింది...ఎంత దౌర్జన్యం" అని కూడ అన్నారు.

"ఆఁ ఆఁ! ఆగండి, ఆగండి!! వాడినేం అనకండి! అతనెవడో కాదు — మొన్న చెప్పేనే మా పినతల్లిగారి కొడుకు, చంద్రం. మంచివాడు, బుద్ధిమంతుడూ, మీ రెండో పిల్లకి, ప్రయత్నించండీ అని, వాడే వీడు; వీడినిక్కడ చూసి నాకు చెప్పకుండానే మీరు అతన్ని పెళ్లి చూపులకి పిల్చేసేరు కాబోలు అనుకున్నాను—అయినా చంద్రం! ఘటివాడివే! పిలవకుండానే వచ్చేశావే?" అని అన్నాడు మా బాబు!

నాకు ఎక్కడలేని కోపం వచ్చింది.

"అంతా నీవల్లే వచ్చింది బాబూ! అసలు వీళ్ళెవరో, వీళ్లింటికి ఎందుకిలా వచ్చేనో! యిదంతా ఏమిటో యీ గొడవే నాకు తెలీదు—నిన్ననే నాకీవూళ్ళో ఉద్యోగం అయింది; పోని నువ్వున్నావుకదా! వద్దాం. అంటే, నీ ఎడ్రెసు తెలీదు; నానాబాధా పడి, నీపేరు చెప్పి, "ఆ సంగీతం మాస్టరు ఎక్కడుంటడూ?" అని అడుగుతూ తిరగ్గా తిరగ్గా అదుగో ఆ కిళ్ళీ లకొట్టువాడు చెప్పేడు కదా—

"అదుగో ఆ సంగీతం వినవస్తూంటే అక్కడున్నారు, కలియండి!" అని యీ యిల్లు చూపెట్టేడు.

నిజంగానే యీ యింట్లోంచి సంగీతం వినవస్తూంటే, "యిదే నీయిల్లు కాబోలని వచ్చి చూడగా, యిక్కడ ఎంతో మంది, ఆడవాళ్ళు కూర్చునివున్నారు. మనవాళ్ళెవరూ కాకపోవడంవాల్ల ఒక కుర్రాడ్ని 'మాస్టరుగారిని పిలువు!' అని చెప్పేను లోపుని పాడుతూన్న నువ్వు వస్తావని. మరి వాడేం చెప్పేడో ఏమో! వీళ్ళందరూ వచ్చి నన్ను మోమాటం పెట్టి, బలవంతంగా కూర్చోబెట్టి టీలు, టిఫిన్లూ, యిచ్చి, పెళ్ళిచూపులంటూ, అంతా గబగబా హడావుడిగా చేసేసేరు, అసలు నేనేం చెబుతామన్నా చెప్పడానికి అవకాశం యివ్వలేదు లోపలికివచ్చి చూస్తే నువ్వు కావు, యిదంతా ఏదో మోసం జరిగివుంటుందని, పొరపాటయి వుంటుందని అనుకున్నాను,

కాని ఏం చేసేది? అంతా చెబుదాం అనుకున్నా ఎక్కడా చెప్పడానికి వీలు కానిచ్చేరు కాదు; అంచేత యిలా అన్నిటికీ ఊఁ! అనేసి మర్యాదగా జారుకోడమే ఉత్తమం అని వూరుకున్నాను; యింతలో నే: నా పీకలమీదికి అసలు వాళ్ళు రాడం జరిగింది? యిక నే చెప్పకున్నా వాళ్లు నమ్మరుకదా ... దేముడులా నువ్వొచ్చేవు కాబట్టి యిదంతా చెప్పడానికి వీలయింది లేకపోతే, నేను ఉత్త మోసగాడినని, తన్ని తగిలేద్దురు. అయినా యిప్పటికీ నమ్మకం లేదులే" అని అన్నాను. అంత అన్యాయం చేస్తారా అన్న నిబ్బరంతో.

వాళ్లందరూ అది విని పక్కుమని నవ్వేరు.

"బావుంది చాలా బావుంది ఫార్సు!" అని అన్నాడా పెద్ద.

"అవున్రా! వీళ్ళింట్లో పిల్లలికి పాఠాలు నేనే చెబుతున్నా పాట వినిపించి నేను యిక్కడే వున్నానని కలియమని, ఆ కిళ్లీల కొట్టువాడు చెప్పివుంటాడు. ఇవాళ పనివుండి అదుగో మా అన్నయ్య కొడుకుని పంపేను. పాపం వాడిని నువ్వెపుడూ చూడలేదు! అందుకే పోల్చుకోలేకపోయి వాడు, అని అన్నాడు పంతులు, అక్కడ హార్మణీదగ్గరున్న కుర్రాడు ఏదో రాగం తీస్తున్న వాడిలా నోరు సాగదీసుకు చూపేడు.

"బావుంది. మరేం అనుకోకు నాయనా! యిందులో మా తప్పూవుంది. నువ్వు మాస్టరు గారూ! అని పిలవడంచేత, నేనూ స్కూలు మాస్టర్ని కాబట్టి.....వచ్చేవ్ అనుకొని, రాబోయే అల్లుడివి నీవే కాబోలని, నిన్ను గుక్కతిప్పుకోకుండా చేసేం. నువ్వు సంగీతం మాస్టరు కోసం వచ్చేవని తెలియక పోడం యింతపని జరిగింది. అయినా పోయిందేం లేదులే. కొంప మునిగిపోలేదు, మీవాళ్ళెక్కడా యివాళో రేపో మా అమ్మాయిని చేసుకోమని వుత్తరం రాద్దామని అనుకుంటూ వున్నాం. అనుకోకుండా నువ్వే వచ్చేసేవు. ఎప్పుడో చూడవలసింది యివాళే చూసేసేవు...మా రెండో పిల్లనికూడ. మావల్లే అసలు తప్పుంది. క్షమించు! ఏమీ అనుకోకుమీ." అని నెమ్మదిగా అన్నాడు ఆ పెళ్ళి పెద్ద, కొంపతీసి మావగారవుతాడు కాబోలు—

"ఆడబోయిన తీర్థం ఎదురయిందంటారు, యిలాగే...అల్లుడుగాడు అడక్కుండానే యింటికొచ్చేడు!" అని అంది. అయితే—అత్తగారు నవ్వుతూ.

"మరి వేరే పెళ్ళిచూపులంటూ పెట్టుకో నక్కర్లేదు. అయినా అదృష్టవంతులండీ! కామేశ్వరరావుగారూ! మీ కేశ్రమా పడక్కర్లేకుండా—అమ్మాయే వెతికి తెచ్చుకొంది మొగుణ్ణి అలా కుదిరాలి, సంబంధాలంటే!" అని బాబు హాస్యం చేశాడు.

"బాగుందండీ పంతులుగారూ! ఏదో అనుకోకుండా అర్ధాంతరంగా జరిగిపోయింది. అయినా అబ్బాయిగారి అభిప్రాయమేమిటో! వారి తల్లిదండ్రుల ఉద్దేశ్యం—ఏమీ లేకుండా తప్పుగాదా?" అన్నాడాయన సంప్రదాయం కోసం.

"అవంతా తర్వాత చూసుకుందాం. నే నొప్పిస్తాకదా అయినా అడిగిన కట్నం అందిస్తే సరి! శుభం!...అన్నట్టు...మళ్ళీ ప్రారంభించండీ! పెద్దల్లుడుగారు వచ్చేరు...కదా—?" అని అన్నాడు పంతులు. అందరూ నవ్వేరు.

తెరచాటు లేత పాదాలు నాలుగు, సిగ్గుతో వెనక్కి తప్పుకున్నాయి...గాజుల చప్పుళ్లు గలగలలాడేయి.

ఇదంతా చూసి ఆ వచ్చిన పెళ్ళివారు అంతకన్నా ఆశ్చర్యపోయినారు. నా కాబోయే తోడల్లుడు నావేపు అదోలా చూశాడు. నేను అతనిదగ్గరగా వెళ్ళి—

"కంగ్రాచ్యులేషన్స్ బ్రదర్! ఏమనుకోకు—పెద్దమ్మాయిని అహఁ! వదినగారిని—నేను మీ తరఫున చూసి పరీక్ష చేస్తున్నాను యింక నాకోరిక ఏమంటే—యిప్పుడు నీకోసం—ప్రత్యేకంగా ఏర్పాటు చేయబోయే పెళ్ళిచూపుల్లో...చిన్నమ్మాయిని, నా తరఫున చూసి 'పరీక్ష చెయ్యి' అని అన్నాను. అని అనగానే అతడు నవ్వి షేక్ హేండ్ చేశాడు. అందరూ పకపక నవ్వుకున్నారు.

"ఇంకేం అబ్బాయిగారు అమ్మాయిని వచ్చినట్టున్నారు! వాళ్ళవాళ్ళకూడా, లాంఛనాలూ, కట్నాలూ, పెట్టుపోతలూ, కోరినట్టు యిస్తామని వుత్తరాలు రాస్తే, రెండు పెళ్ళిళ్ళూ ఒక్కమాటే—"శుభం మంగళాని భవంతూ" అని కానివ్వచ్చు. ఆలస్యం దేనికి!" అని అన్నారు అత్తగారు...

అందరూ 'తథాస్తు!' అన్నారు.

అందుకే కల్యాణం వస్తే ఆగదంటారు ★

స్నేహితుడు: 'మిస్టర్. నీకు వచ్చే కొద్దిపాటి జీతంతో మీ ఆవిడ నిర్వహించుకు వస్తోంది టయ్యా.'

గృహస్థు: 'భేషుగ్గా బ్రదర్. నాకూ పిల్లలకు అవసరమైనప్పుడల్లా ఆవిడే పెట్టుబడి పెడుతుంది కూడా.'

రాశిఫలాలు

★ దైవజ్ఞ పాతూరి శ్రీరామమూర్తి ★

9-12-1959 బుధవారం మొదలు
16-12-1959 మంగళవారం వరకు.

మేషం:

(అశ్విని, భరణి, కృత్తిక 1 పా.)

ఈ వారం మీరు చాలా ఉత్సాహకరంగా గడపగలుగుతారు. సంఘంలో కొంత వరకు మీ మాటకు, మీ ప్రయత్నాలకు ప్రాముఖ్యం లభిస్తుంది. మీ చుట్టుఉంటున్న మనుష్యులవల్ల ఇంతకుముందు కలుగుతున్న నిరాదరణ, నిరుత్సాహం తొలగిపోయి అనుకూలమైన వాతావరణం ఏర్పడుతుంది. మీవల్ల ఇతరులకు, ఇతరులవల్ల మీకూ పరస్పరం సహాయం లభించగల అవకాశాలున్నవి. ఉత్తరదిక్కునుంచి సంతోష వార్తలు తెలుస్తవి. మీ ప్రవర్తన న్యాయ సమ్మతంగా ఉంటుంది. గాని ఇతరుల దృష్టిలో కొంత కటువుగా ఉన్నట్లు తోచటం, అందువల్ల పరస్పర అభిప్రాయ భేదాలువచ్చి కొన్ని ముఖ్యకార్యాలు ఆగిపోతవనే సందేహం కూడా కలుగుతుంది. మొత్తంమీద శ్రమపడే మాట దక్కించుకోగలుగుతారు. వారం ఆరంభంలో ప్రయాణ సూచన లున్నవి. వృత్తి ఉద్యోగాలలో గొప్ప మార్పులు కనుపించవు. గాని, ప్రశాంతంగా ఉంటుంది. పిల్లల ఆరోగ్యం లోపిస్తుంది. 14, 15 లలో శుభకార్య ప్రసంగాలు, ధనలాభం.

* * *

వృషభం:

(కృత్తిక 2, 3, 4, పా, రోహిణి, మృగశిర 1, 2 పా.)

ఈ సమయంలో మీ ప్రయత్నంతో నిమిత్తం లేకనే మీ వృత్తి వ్యాపారాలలో మంచి అవకాశాలు లభిస్తవి. అయితే మీరు మాత్రం ఇతరుల సలహాలను పాటించక మీ వీలునుబట్టి ఫలితం పొందటానికి ప్రయత్నించండి. కుటుంబ విషయాలలో సంతృప్తికరమైన సమయం. వ్యవహార రంగంలోమాత్రం మీరు అనుకున్నంత త్వరలో ఏ పనీ జరుగదు. ఇతరులతో కలిసిచేయు పనులు అనుకూలించకపోవటమేగాక చిక్కులకు దారి తీయగల అవకాశాలున్నవి. మీరు సమయానుకూలంగా నడచుకోనటంవల్ల కష్టనష్టాలనుంచి తప్పించుకోగలుగుతారు. ఆదాయం బాగుంటుంది. బంధుమిత్రుల వద్దనుంచి మీకు రావలసిన ధనం విషయంలో ఆటంకాలు తొలగిపోయి సక్రమంగా చేతికి రాగల పరిస్థితి ఏర్పడుతుంది. ఒక ప్రక్క మీరు ప్రశాంతమైన పరిస్థితులు కల్పించు కుంటామనుకుంటు బాధ్యతతో కూడిన కార్యక్రమాలలో దిగుతారు. అందువల్ల వివిధమైన చిక్కులు ఉండవు. కాని కొంతకాలంవరకు మనస్సుకు, దేహానికి విశ్రాంతి లభించదు. 10, 11 లలో సంచారం, కారణంలేని సందేహాలు, కష్టవార్తలు.

* * *

మిధునం:

(మృగశిర 3, 4 పా. ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పా.)

ఎప్పటికప్పుడు ముందు ఏం జరుగుతుందో నని ఆందోళన చెందుతూ వుంటారు. కాని తీరా ఆలోచిస్తే యదార్థమైన కారణం మాత్రం కనుపించదు. చివరి సమయంవరకూ మీరు తలపెట్టిన పనులు ఏ విధంగా నెరవేరుతవోనని అనుకుంటూ ఉంటారు. కాని దైవబలం వల్ల అన్ని రంగాలలోను విజయం పొందగలుగుతారు. శ్రమ, ఇతరులతో పోటీలూ, తరచు కలహ ప్రసంగాలు మాత్రం కనుపిస్తూ ఉంటవి. అధికారుల వల్ల మీ పనులు నెరవేరుతవి. వ్యవహార పత్రాలు, వ్యాపార సంబంధమైన ఉత్తరాలు మొదలయినవి వ్రాయు సందర్భాలలో జాగ్రత్తగ ఉండండి. రక్తదోషంవల్ల గాని, అతిగా శ్రమ చేయుటంవల్ల గాని, అనారోగ్యం చేయు సూచనలున్నవి. ధనాదాయం ఇంతకు ముందుకన్నా కొంత మెరుగుగా ఉంటుంది. కుటుంబంలో సుఖసంతోషాలు లభిస్తవి. మనశ్శాంతితోపాటు పదిమందిలో మంచి పేరు సంపాదించుకోగల అవకాశాలు లభిస్తవి. విలువగల వస్తువులు కొంటారు. అనుకూలమైన ప్రయాణాలు చేస్తారు. 13, 14 లలో ఖర్చులు అధికం, శుభవార్తలు, కార్యసిద్ధి.

* * *

గ్రహస్థితి

కన్యలో రాహువు, తులలో శుక్రుడు, వృశ్చికంలో సూర్య, కుజ, బుధ, గురువులు, ధనస్సులో శని, మీనంలో కేతువు, మీన మేష వృషభ మిథునాలలో చంద్రుడు.

కర్కాటకం:

(పునర్వసు 4 పా, పుష్యమి, ఆశ్లేష)

ప్రస్తుతము మీకు పరీక్షా సమయము తోస్తుంది. మీ ఆలోచనలకు ఒకరూప రాకముందే మీ అభిప్రాయాన్ని మార్చుకోవలసి వస్తూ ఉంటుంది. మీకు అన్నివిధాల సహాయముచేయ తగినవారికి ఈ సమయంలో చిక్కులు రావటంవల్ల మీ కికీడు? మీరు ఆధారపడవలసి వస్తుంది. ఫలితం చేతికి అందబోతున్నట్లు కనిపిస్తుంది గాని, చివర సమయంలో ఆటంకాలు వచ్చి మనస్సుకి బాధ కలుగుతుంది. కుటుంబంలో విశ్రాంతి లభిస్తుంది. పిల్లల మూలంగా ఆనందం కలుగుతుంది. వృత్తి వ్యాపారాలలో మీ ప్రయత్నాలు ఫలించబోతున్నట్లు కనుపిస్తవి గాని అంతమాత్రం చేత తొందరపడి శక్తికి మించిన పనులను పైన పెట్టుకొనటం మంచిది కాదు. భార్యా విషయాలలో అనుకూల సమయం. పదిమందికి మీ సలహా, మీ సహాయం ఉపయోగిస్తవి. పేరుప్రతిష్ఠలు బాగా పెరుగుతవి. అధికారులతో పరిచయం లభిస్తుంది. 12, 13 తేదులలో శుభకార్య ప్రయత్నాలు, ధనలాభం, వృత్తిలో అభివృద్ధి.

* * *

సింహం:

(మఘ, పుబ్బ, ఉత్తర 1 పాదం)

సాటివారిలో ఉన్నత స్థితిని పొందగల సమయం. మీరు యోచించే ప్రతి పనీ సుఖంగా జరిగి గౌరవం పొందగలుగుతారు. మీబుద్ధిచాతుర్యానికితోడు ప్రక్క వారి సహాయ సంపదలు కలసిరావటంవల్ల కుటుంబంలోను, వృత్తి వ్యాపారాదులలోకూడా సంతృప్తికరంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. కుటుంబంలోనివారి ఆరోగ్యం బాగుంటుంది. విలువగల వస్తువులుకొంటారు. విలాస వినోదాల నిమిత్తం ఖర్చులు పెరుగుతవి. బంధుమిత్రుల వద్దనుంచి అనుకూల వార్తలు తెలుస్తవి. ధనాదాయం క్రమక్రమంగా పెరుగుతుంది. కాని ఖర్చులు మించిపోటంవల్ల కొంత శ్రమ కనుపిస్తుంది. సంగీత సాహిత్యరంగాలలో ఉత్సాహదాయకంగా ఉంటుంది. పేరుప్రతిష్ఠలు లభిస్తవి. దక్షిణ దిక్కునుంచి ధనలాభం కలుగుతుంది. పైకిమాత్రం మీ దయాదాక్షిణ్యాలు కోరుతున్నట్లు నటిస్తూ మిమ్ములను వంచించటానికి ప్రయత్నిస్తారు. జాగ్రత్తగా ఉండటం అవసరం. 9, 10, 11 లలో పుణ్యకార్యాలు, అకస్మాత్తుగా ధనలాభం, మిత్రలాభం.

* * *

కన్య: (ఉత్తర 2, 3, 4 పా, హస్త, చిత్త 1, 2 పా.)

పూర్తిగా ప్రతికూల సమయం కాదు కాని ఉత్తమమైనకాలం అని నమ్మటానికి అవకాశం కనుపించదు. ఒక విధంగా ధనము గౌరవం, మాట పలుకుబడి పెరుగుతూ ఉన

★ రాశిఫలాలు ☆

వృత్తికి మరొక ప్రక్క విరోధులవల్ల ఆటంకాలు, పనులలో పోటీలు, స్వల్ప విషయాలలో పట్టుదలలు వస్తూ ఉంటవి మొత్తం మీద మీ ధైర్యసాహసాలు ఈ సమయంలో బాగా ఉపయోగపడుతవి. ఆత్మీయులతో వచ్చిన పేచీలు క్రమంగా తగ్గిపోయి మనశ్శాంతి లభిస్తుంది. శుభప్రద కార్యాలు జయప్రదంగా జరుపగలుగుతారు. సాధ్యమైనంతవరకు ఇతరుల వ్యవహారాలలో మధ్యవర్తిత్వం వహించడంవంటి పనులకుపోవద్దు. తక్కువ అంతస్తులో ఉండే మనుష్యులతో పేచీలురాకుండా చూచుకోండి. వారం ఆరంభంలో మనశ్శాంతి లోపిస్తుంది. కాని రెండవ భాగంలో కుటుంబంలోని వారివల్ల బయటివారివల్ల కూడా ఆదరాభిమానాలు లభిస్తవి. పిల్లల ఆరోగ్యం బాగుంటుంది. 14, 15 లలో మిత్రులవల్ల కార్యసిద్ధి, వ్యవహార విజయం. పత్రికాద్వారా శ్రవణం

తుల:

(చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు)

ఈ వారం కార్యభారం అధికంగా కనిపిస్తూ ఉంటుంది. వృత్తికి సంబంధించిన పనులలో పొరపాట్లుచేసి పశ్చాత్తాపపడవలసి వస్తుంది. బంధుమిత్రులవల్ల ఆదరాభిమానాలు లభించగల సమయం. కుటుంబంలో పుణ్యకార్యాలు జరుగుతవి. పండితులు, మహాత్ములు అయినటువంటి వారి పరిచయం లభిస్తుంది. ప్రస్తుతం మీరు అనుకున్నంత విశేషమైన ధనాదాయం వుండదు. కాని శ్రమ వృధా అయిందని అనుకోవలసిన అవసరము లేదు. ఆత్మీయుల వల్ల ఆదాయము, కార్యసిద్ధి కలుగుతవి. మీ ఆరోగ్యం బాగుంటుంది. విశ్రాంతి లేకుండా కార్యకలాపాలలో మునుగుతూ తేలుతూ ఉండటంవల్ల దేహశ్రమ అధికంగా కనుపిస్తుంది. వారం రెండవ భాగంలో మనస్సులో ఆందోళన కనుపిస్తూ వుంటుంది. కాని తలపెట్టిన పనులు మాత్రం యథాప్రకారం జరుగుతూ ఉంటవి. అనుభవంలో కొత్త విషయాలు తెలుసుకోగలుగుతారు విలువగల వస్తువులు కొనే సమయాలలో మోసం జరుగకుండా చూచుకోండి. 11, 12 తేదీలలో అతి శ్రమ, శరీరమునందు ఆయాసములు, అగ్ని మొదలైన వాటివల్ల బాధ కలుగగల సూచనలున్నవి.

వృశ్చికం:

(విశాఖ 4-వ పాదం అనూరాధ జ్యేష్ఠ)

మానసికంగా కొంత విశ్రాంతి లభిస్తుంది. మీరు బుద్ధిబలంతో మీమీద ఉంటున్న కార్యభారాన్ని తగ్గించుకొని అపులవల్ల మాట రాకుండా చేసుకోగలుగుతారు ఫలితము బాగుంటుంది. క్రొత్త మనుష్యులతో స్నేహం ఏర్పడటం మాత్రమే కాక, వృత్తి ఉద్యోగాలలో కూడా చెప్పుకోదగిన మంచి మార్పు రాగల అవకాశాలున్నవి. కుటుంబంలో సుఖసంతోషాలు లభిస్తవి. కుటుంబ నిర్వహణ భారం అవుతుందేమోనని మొదట భయం కలుగుతుంది కాని ఆత్మీయుల సహకారం లభించటంవల్ల అన్ని పనులు సులభముగా జరుపుకొని శారీరకంగానూ మానసికంగానూ సౌఖ్యం పొందగలుగుతారు. పశ్చిమ ఉత్తర దిక్కులనుంచి శుభవార్తలు, ధనాదాయము రాగలవు. వారం రెండవ భాగంలో మీకు అవకాశాలు తక్కువగా ఉన్న సమయంలో ఇతరులకు సహాయం చేయవలసి రావటంవల్ల ఆందోళన కలుగుతుంది మీ ఆరోగ్యంలో స్వల్పమైన మార్పులు వచ్చి తిరిగి వెంటనే స్వస్థత చేకూరుతుంది. 10, 11 లలో వస్తునష్టం, శుభవార్తలు.

ధనుస్సు:

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా)

ప్రస్తుతం మీ లోపల మీరు ఎంత బాధపడుతూ ఉన్నా బాహ్యరంగంలో మీ దర్పంమాత్రం తగ్గదు. మీకు సంబంధంలేని కార్యభారం పైనవేసుకుంటూ ఉంటారు. మీవల్ల ఉపకారం పొందినవారు కూడా మీకు కొన్ని సందర్భాలలో అపకారం తలపెట్టటంవల్ల మీ వ్యాపార వ్యవహార కార్యకలాపాలకు కొంత ఆటంకం కనుపిస్తుంది. కుటుంబంలోనివారి ఆరోగ్యం లోపిస్తూ ఉండటంవల్ల ఉత్సాహం తగ్గుతుంది. ముందు అనుకున్న ప్రకారం సకాలంలో మీ పనులను నెరవేర్చుకోలేకపోతారు. అయితే నిబ్బరంతో ఉండి ఇతరుల చేతికి అందకుండా గౌరవాన్ని నిలబెట్టుకోగలుగుతారు. కోర్టుకచేరీలలో ధనవ్యయము, శ్రమ కనుపిస్తూ ఉంటవి. సాధ్యమైనంతవరకు కలహప్రసంగాలు రాకుండా చూచుకోవటం అవసరం. ప్రయాణ సూచన ఉన్నవి. వృత్తిలో కొంత అభివృద్ధి కనుపిస్తుంది. గాని ఆదాయం మామూలుగానే ఉంటుంది. 14 15 లలో మనస్సులో ఆందోళన, శ్రమతో కార్యసిద్ధి, విలువగల వస్తువులు కొంటారు

మకరం:

(ఉత్తరాషాఢ 2, 3, 4 పా, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా)

ముఖ్యంగా మీరు వ్యవహార విషయాలలో జాగ్రత్తగా ఆలోచించుకుంటూ, మంచివారి సలహా ప్రకారం నడచుకోవటంవల్ల విజయం సాధించగలుగుతారు. లోగడ మిమ్ములను బాధిస్తున్న సందేహాలు తొలగిపోతవి ఆదాయం విశేషంగా పెరగకపోయినా ఎంతమాత్రం ఇబ్బందిపడకుండా మీరు తలపెట్టిన కార్యక్రమాలను సులభంగా సాగించుకోగలుగుతారు. ఇంతకుముందు ప్రయత్నించి జరుగక నిలచి ఉన్నటువంటి ముఖ్యమైన సమస్యలు ఈవారారంభంలో ఒక నిర్ణయానికి వస్తవి. అయితే అందువల్ల మీకు విశేషంగా ప్రయోజనం కనుపించదు. కుటుంబంలో అన్నివిషయాలలోను ప్రశాంతమైన పరిస్థితులు ఏర్పడుతవి. ఈ సమయంలో ముఖ్యబంధువులుగాని, స్నేహితులుగాని మీకు దూరం కావటంవల్ల తాత్కాలికంగా చింత కలుగుతుంది. వాయుప్రకోపంవల్ల మీ ఆరోగ్యం కొంత చెడే అవకాశాలున్నవి. ఆహార విహారాలలో జాగ్రత్తగా ఉండటం అవసరం. 9. 10 తేదీలలో కారణంలేని పేచీలు, ఆదాయంలో వృద్ధి.

కుంభం:

(ధనిష్ఠ 3, 4 పా, శతభిషం, పూ. భాద్ర 1, 2, 3 పా.)

ఈ వారం విశ్రాంతి ఉండదు. ఏదో ఒక ఆలోచన. ఉపయోగించినా, ఉపయోగించకపోయినా తీరుబాటులేని కార్యభారం మిమ్ములను వదలకుండా ఉంటూ ఉంటవి. అనేకమంది మిమ్ములను ముఖప్రీతి మాటలతో ఉత్సాహింగించి తమ కార్యం సాధించుకొనటానికి యత్నిస్తారు. సాధ్యమైనంత వరకు మీ రహస్య విషయాలలో ఎవ్వరికీ వరసం లేకుండా చూచుకోండి. బంధువుల వల్ల నిష్ఠురాలు రాగలవు కాని అందుకు భయపడితే మీ ధనం వృధాగా ఖర్చుచేసుకోవలసి వస్తుంది మీ ఆరోగ్యాన్ని గురించి నిర్లక్ష్యంగా ఉండతగిన సమయం కాదు. వేళకు సరిగా నిద్ర, ఆహారము మొదలయిన సౌకర్యాలు కుదరక ఇబ్బంది పడవలసి వస్తుంది. ప్రతిక్షణము ఆదుర్దాపడుతూ శ్రమను సహించి పనిచేసినా ఫలితంమాత్రం సామాన్యంగానే ఉంటుంది ముఖ్యంగా నిదానం మనోనిబ్బరం ఇవి అవసరం, దక్షిణ దిశనుంచి శుభవార్తలు తెలుస్తవి. 14 15 లలో విలువగల వస్తువులు కొంటారు. శుభవార్తలు.

మీనం:

(పూ. భాద్ర 4 పా, ఉ. భాద్ర, రేవతి)

ముందుకు పోవలెనని ప్రయత్నిస్తు ఉంటారు. అందుకు తగినటు అవకాశాలు కూడా కూడవచ్చినట్లు కనిపిస్తు ఉంటవి కాని చివరకు ఏదో ఒక చిన్న కారణం అభ్యంతరం అవుతూ ఉంటుంది పెద్ద మనుష్యుల ఆదరము, అభిమానము బాగానే ఉంటవి కాని తీరా పనికావలసినప్పుడు మాత్రమే చిక్కులు వస్తవి. మీ వృత్తి ఉద్యోగాలలో నెమ్మదిగా ఉంటుంది. పాటివారి సహాయంతో ఎంతటి పనినికూడా అవలీలగా చేయగలుగుతారు. సత్పురుషుల సహవాసము, గ్రంథపరిశీలనము, సాహిత్య గోష్ఠి మొదలయినవాటితో కాలం ప్రశాంతంగా జరుగుతుంది వ్యవహార విషయాలలో అనుకూలమైన సమయమే గాని, అందువల్ల అధికంగా ప్రయోజనం ఉండకపోవచ్చు. విలువగల వస్తువులుగాని, డబ్బుగాని అజాగ్రత్తవల్ల పోయే అవకాశాలున్నవి. 9, 10 తేదీలలో మనస్సుకు నిలకడ ఉండదు. ఉపయోగంలేనిపనులయందు ఆసక్తి.

కనువిప్పు

ఆమంచర్ల కృపానిధి

అక్బరు తన అంతఃపుర ఉద్యాన వనములో ప్రకృతికి పులకితుడై- విహారిస్తున్నాడు. రంగురంగు పువ్వులతో, సువాసనలను గుమ్మరిస్తున్న ఉద్యానవనములో విహారిస్తున్న అక్బరుకు తాన్ సేన్ యొక్క సంగీతము వినవలెనని కుతూహలము కలిగింది.

కలగడమేమిటి! వెంటనే ఆ ఉద్యానవనములో తాన్ సేన్ యొక్క గానసభ యేర్పాటు చేయబడింది.

అంతఃపురములో నివసించే ముఖ్యులు ఆ గానసభకు హాజరయ్యారు. అక్బరుకోరికపై తాన్ సేన్ తన మృదుమధురకంఠముతో కొన్ని గీతాలు పాడరు. ప్రక్కనున్న పురప్రముఖులు ఆ పాటలకు తన్మయులయ్యారు. ఆ పాటలకు అక్బరుకూడ తన్మయుడై తాన్ సేనును మెచ్చుకొని, "తాన్ సేన్! ప్రతిదినము కంటె ఈదినము నీవు పాడిన పాటలు అద్భుతంగా వున్నాయి. ఇటువంటిగానమును నీకెవరు నేర్పారయ్యా?" అని ప్రశ్నించాడు. అప్పుడు తాన్ సేన్ అతి వినయముతో—"మా గురువుగారైన స్వామీ రామదాసుగారు నాకీ విద్యను ప్రసాదించారు"అని జవాబు చెప్పాడు.

తాన్ సేన్ గానమునకే అద్భుతపడిన అక్బరుకు, స్వామీరామదాసు యొక్క గానమును వినాలని కుతూహలం కలిగింది. వెంటనే తాన్ సేన్ తో - "తాన్ సేన్! నీవు ఈ దినము మీ గురువుల వారిని ఇచ్చటికిఆహ్వానించు.ఆయన గానము వినాలని నాకు కుతూహలముగా వుంది" అన్నాడు అక్బరు. అపుడు తాన్ సేను రాజుతో ఇట్లన్నాడు-"ప్రభూ! ఆయన తననివాసస్థలమైన దేవళమును విడిచి ఎచ్చటికిని వెళ్లరు. ఆయన ఎప్పుడును దైవధ్యానమందే నిమగ్నులైవుంటారు."



తాన్ సేన్ ఇచ్చిన జవాబుకు అక్బరుకు కోపమురాలేదు. రామదాసుయొక్క గానము వినవలెనను కుతూహలముతో అక్బరే అచ్చటికి వెళ్ళుటకు సిద్ధపడ్డాడు. కొంత పరివారము, అమూల్యములైనబహుమతులను తీసుకుని, తాన్ సేన్ వెంట రామదాసు యొక్క దర్శనమునకు బయల్దేరాడు.

స్వామీ రామదాసు నివసించు ఆలయమునకు వెళ్లి ఆయనకు నమస్కరించి తన కోరిక తెలిపాడు. అక్బరుకోరికను మన్నించాడు రామదాసు.అతిశాంతంగా, తన కంఠంతో దేవునిపై కీర్తనలను రామదాసు ఆలపించాడు. ఆ గానమాధుర్యమునకు ఆశ్చర్యపడ్డాడు అక్బరు. తన్మయుడయ్యాడు. వెంటనే ఆయనను మెచ్చుకుని తను తెచ్చినబహుమతులను ఆయనకు సమర్పించాడు.

బహుమతులేకాక, తన మెడలో గల విలువైన రత్నాలహారాన్ని ఆయనకు బహుమతిగా, ఆయన మెడలో వేశాడు అక్బరు. చిరునవ్వుతో ఆ అమూల్యమైన వస్తువులను గ్రహించాడు స్వామీ రామదాసు. ఆ విలువైన బహుమతులను వెంటనే ప్రక్కనున్న అక్బరుసేవకులకు పంచిపెట్టాడు. తన మెడలో గల విలువైన రత్నాలహారాన్ని లక్షలఖరీదు చేస్తుందని తెలిసినప్పటికి దానిని చేతిలోకి తీసుకున్ని అచ్చటనే వున్న ఒక జింకపిల్ల మెడలో వేశాడు.

ఆ జింకపిల్ల అక్కడనే చెంగు చెంగున ఎగురుకుంటూ, కొంతసేపయినతరువాత అడవిలోకిరత్నాల హారంతో పారిపోయింది.

అంత విలువైన హారాన్ని ఆ విధంగా చేసినందులకు అక్బరు మనస్సు కొంచెం బాధపడింది. అది పోతే పోయిందనుకుని, వేరొక రత్నాలహారాన్ని తన మెడలో నుంచి తీసి ఆయనకు సమర్పించి స్వీకరించమని కోరుటకు అక్బరు రామదాసుదగ్గరకు వెళ్ళాడు.

రాజు మనస్సులోని విషయాన్ని గ్రహించాడు స్వామీరామదాసు. రాజు రత్నాలహారంకోసం బాధపడుతున్నాడని గ్రహించి, అతనిని

గేయకథా మంజరి

పాము-తేనెటీగ

చిట్టడవికి నట్టనడుమ
చెట్టు మొదటి పుట్టలోన
చెట్ట ్రతాచు పామొక్కటి
చేయును కాపురమూ.

చెట్టుకొమ్మమీద తేన
పట్టులోన తేనెటీగ
రట్టు రవ్వ లేక ఎట్లొ
నెట్టును జీవితమూ.

ఈగ రాగ పోగ, పొగరు
నాగుపాము బుసకొట్టుచు
మిలమిలమని నాలుకలను
ఝుళిపించును; జడిపించును.

చాలకాల మీ తీరున
సాగిపోయె నొక్కనాడు:
పొగరుబోతు పాముకింక
తగిన శాస్తి చేయాలని

తలచి తేనెటీగ దాని
తలపై ్రవాలింది వేగ.
పంతమూని పడగపైన
చింతనిప్పు పెట్టినట్లు

కంటకాలు గుచ్చినట్లు
అంటిపట్టి కుట్టె నిగ.
పడగపట్టి ఈగ పట్టు
విడువకుండ చెడకుట్టగ

గాడి పొయ్యి మండినట్లు
కాలిపోయె పాము ఒడలు.
తొందరలో, ఆ తందర
బిందరలో ్రతాచుపాము

తెలివిమాలి ఒక యోచన
చేసెను నేగిరమే.
'అడవిలోన దావాగ్నిని
పడిపోతే పాము ఈగ

నుసి కాదా? మసియైనా
కసి తీరకపోదా?'
బిర బిరమని తోచె నూహ
చరచరమని సాగె పాము

అగ్గిలోన పడి తానే
బుగ్గై పోయెను పాపం!
పడిపోయే పాము తలను
విడి పోయెను తేనెటీగ

పీడ విరగడైనదనే
వేడుకతో నాడె పాడె.

నీతి

'తెచ్చుకొన్న కోపము తనపాలి
శాపమగును' గాన సారమతులు
'కోరి తెచ్చుకొనకు కొరగానికయ్యాలు'
మీరిపోరు వారిమేర లెపుడు.

— శుభశ్రీ

...కడ వున్న ఒక శిలాఫలకంపై కూర్చున్నాడు. అక్బరు అక్కడ కూర్చున్నాడు.

తరువాత స్వామీ రామదాసు మధురమైనకింఠముతో ఒక పాట పాడాడు. ఆపాట మాధుర్యానకు ముగ్ధుడయ్యాడు అక్బరు. అటువంటిసమయంలో ఆపాట యొక్క మాధుర్యమునకు అడవిలో నివసించే జింకలన్నీ ఆ ప్రదేశమునకు వచ్చి స్వామిచుట్టూమూగాయి. అవి తలలు వంచి ఆ పాటను వింటు న్నాయి. అక్బరు వాటిని చూచి ఆశ్చర్యపోయాడు. ఎందుకంటే ప్రతీ జింక మెడలోను ఒక రత్నాలహారం వుంది. అన్నీ తనిచ్చిన రత్నాల హారములలాగే వున్నాయి. వాటి వైపు చూచి, "ఇవిగో మహారాజా! నీయొక్క రత్నాలహారాలు" అని రామదాసు అన్నాడు.

అప్పుడు అక్బరుకు కనువిప్పు అయింది. తనిచ్చిన రత్నాలహారమే స్వామికి విలువైనది అనుకొన్నాడు ముందు. కాని, దైవమహిమ చేదాని కంటే ఎన్నోరెట్లు విలువైన హారములను గడించే శక్తి రామదాసుకు కలదని అక్బరు తెలుసుకున్నాడు. "క్షమించండి స్వామీ!" అంటూ అక్బరు స్వాములవారి కాళ్ళపై పడ్డాడు. "లే! నాయనా!" అంటూ అక్బరుని ఆశీర్వదించాడు స్వామీ రామదాసు

పట్టణానికి తిరిగిపోతేటప్పుడు అక్బరు "తాన్‌సేన్‌తో-తాన్‌సేన్! నీవు ఎందుకు పూర్తిగా మీ గురువు యొద్దనుంచివిద్యను నేర్చుకొనలేదు?" అని ప్రశ్నించాడు. "దానికి ఒక కారణముంది మహారాజా!" అని తాన్‌సేన్ అన్నాడు. "ఏమిటా కారణము?" అక్బరు ప్రశ్న. తాన్‌సేన్ అక్బరు ప్రశ్నకు ఇలా జవాబిచ్చాడు-"ప్రభూ! చిత్తగించండి. నేను భారతదేశ చక్రవర్తిని మెప్పించుటకొరకే పాడుచున్నాను కాని మా గురువులు జగద్రక్షకుడైన భగవంతుని మెప్పుకొరకు పాడుచున్నారు. అదే మా యిద్దరికీ, మా పాటకి భేదం!" ★

కుక్క చేసిన మేలు

చేబ్రోలు పాపారావు

ఓ యబ్బో! యిప్పటి మాటా యిది! గడచిపోయిన మహా చరిత్ర నోకసారి చాల పుటలు వెనుకకు త్రిప్పి పరిశీలించితే విచిత్ర నగరం యెదుటబడుతుంది. చిత్రగుప్తుడు దానికి రాజు. అతడు కడు లోభి. ఆ రాజు పాలనలో ప్రజలకు సుఖం యే కోశానా లేదు. ఘోరమైన పన్నుల దాడికి తట్టుకోలేక ధనవంతులు సైతం దరిద్రులుగా మారారు.

అటువంటి గడుసరి దినాల్లో విచిత్రనగరంలో ఒక భిక్షగాడుండేవాడు. మంచి దృఢకాయుడు. చింపిరిజుత్తుతో, చిరిగిపోయిన బట్టలతో చూడడానికి అసహ్యంగా వుండేవాడు. రోజంతా భిక్షాటన చేసి రాత్రికి నగరి వెలుపల నున్న పాడుబడ్డ దేవాలయంలో బస చేసేవాడు.

ఎక్కడ సంపాదించాడోగాని ఓ మేలుజాతికి చెందిన అందమైన కుక్కపిల్ల వాడి వెంట తిరుగుతుండేది. సూదికుట్లుచే బరువెక్కి, శిథిలావస్థలోనున్న ఒక జోలె, సొట్టలు పడ్డ మరొక గిన్నె, ఆ కుక్కపిల్ల మాత్రమే వాడి ఆస్తి. రోజంతా తిరిగి సంపాదించిన కొద్ది పాటి అన్నంలో కుక్కపిల్ల కర్థభాగమిచ్చి పోషించేవాడు.

ఒకరోజు సాయంత్రం ఒక రాజోద్యోగి ఆ దేవాలయం కేసి వచ్చాడు. అప్పుడే నగరమంతా తిరిగి రిక్తహస్తాలతో అసంతృప్తి వ్యక్తం జేస్తూ ఆలయం జేరిన భిక్షగాడు స్తంభానికి వీపానించి కూర్చున్నాడు. యజమానిని చూస్తూ కుక్కపిల్ల సమీపంలోనే పండుకొనివుంది.

రాజోద్యోగి కుక్కపిల్లనుచూచి తను పెంచుకోవాలనుకొన్నాడు. భిక్షగాడిని పిలచి "నీకే తిండి దొరకని ఈ రోజుల్లో కుక్కపిల్ల నీకెందుకు, తను దూరటానికే కంత లేనపుడు మెడ కొక డోలన్నట్లు, దాన్ని నీ వేం పోషిస్తావ్! నా కిచ్చేయ్ రెండు కాసు లిస్తా" నన్నాడు. దానికి భిక్షగాడు యిన్నాళ్ళు కలసిమెలసి తనతో తిరిగి తన బ్రతుకులో భాగం పంచుకొన్న కుక్కపిల్ల నివ్వనని గట్టిగా చెప్పాడు. కాని రాజోద్యోగి దౌర్జన్యంగా కుక్కపిల్లను తీసుకొని రెండు నాణేలు వాడికేసి విసరి వెళ్ళిపోయాడు. కుక్కపిల్ల పుట్టెడు విచారంతో వెళ్ళిపోయింది. అదిలేమి భిక్షగాని కడుపు తరుక్కుపోయింది.

కాలచక్రం దొర్లిపోతున్నది. భిక్షగాని పరిస్థితి విచిత్ర పరిణామం దాల్చింది. ఆ రోజుల్లో భిక్షం దొ కడం కష్టతరమైంది. న్యాయంగ భుక్తి ఆర్జించే విధాన మా రోజుల్లో కరువై పోయింది. తుదికి ఆకలికి తట్టు కోలేక భిక్షగాడు ఆహారపదార్థాల దొంగిలించడం మొదలెట్టాడు. ఆకలిబాధ యెంతకైనా దా తీయిస్తుంది.

క్రమేపి భిక్షగాడు దోపిడిదారుగ మారిపోయాడు. ఇప్పుడతని నివాస విచిత్రనగరానికి సమీపంలోనున్న ఘోరారణ్యం. ఒకనాడతనికి ఓ తలపు కలిగింది. పెద్ద దోపిడీచే ఆ ధనంతో దూరదేశంపోయి న్యాయంగా నలుగురిలో బ్రతకాలని.

ఆలా నిశ్చయించుకొన్న భిక్ష గానికి రాజుగారి ఖజానా కంట బడింది. ప్రజలనుంచి పన్నులద్వారా గుంజబడిన ధనంతో నిండిన ఆ ఖజానాని దోయటానికి నిశ్చయి చాడు. ఓ కాళరాత్రి అతికష్టంమీ

చప్పున చెప్పుకోండి!

ఈ క్రింద విజ్ఞానదాయకమైన వివిధప్రశ్నలున్నాయి. వాటికి సమాధానాలు మీకు తెలిసినవే. తెలియకపోతే జవాబులు 64 వపేజీలో చూడండి.

(1) ఆఫ్రికాలో కీకారణ్యాలగుండా ప్రవహించేనది.
(2) దక్షిణ అమెరికాలో ఒక చిన్న ఎడారి పేరు.
(3) తొమ్మిదిమైళ్లు మాత్రమే వెడల్పుగల జలసంధి.
(4) స్వతంత్ర భారతదేశపు తొలి గవర్నర్ జనరల్.
(5) 'పెన్సిలిన్' కనిపెట్టిన శాస్త్రజ్ఞుడు.
(6) 80 లో 5% ఎంత?

★ కుక్క చేసిన మేలు ★

సింహాద్వారందాటి ఖజానాను సమీపించాడు.

కాని...అక్కడ ఒక విచిత్ర సంఘటన జరిగింది. భిక్షగాని కుక్కపిల్లను తీసుకుపోయిన రాజోద్యోగే ఖజానా సంరక్షకుడు. అతడు కుక్కను వెంటబెట్టుకొని ఖజానా ద్వారాని కడ్డంగా పడుకొని గుర్రుపెట్టి నిద్రపోతున్నాడు.

కుక్క లోనికి ప్రవేశించిన దొంగని చూచింది. పూర్వపు యజమానియని యిట్టే పసిగట్టింది. వెంటనే అది సందేహంలోపడిపోయింది.

అంతలోనే కుక్కను గమనించని దొంగ ఖజానా కొకసారి ప్రదక్షిణం చేసి అనువైనచోట ఖజానాకు కన్నంవేసి లోనికి ప్రవేశించాడు.

అప్పుడు తనేంచేయాలో కుక్కకు తోచలేదు. మొఱగకుండా పాత యజమానికి మేలు చేయాలా? తన విధ్యుక్తధర్మం నెరవేర్చి నూతన యజమానికి మేలు చేయాలా? ఎటూ తేల్చుకోలేకపోయింది.

పూర్వపు యజమాని నిస్వార్థి. నేను అతనికి మేలుచేసేదేమీ లేదని తెలిసికూడా కష్టపడి సంపాదించిన కొద్దిపాటి అన్నంగూడా ప్రేమగా నాకుపెట్టి పోషించాడు. ఆకలి బాధతో దహించుకుపోతున్నా నన్ను అమ్మడానికి నిరాకరించాడు. అటువంటి త్యాగికి కీడుచేయటమా?

కానీ...

నూతన యజమాని తనకు మేలు చేస్తాననే నన్ను ప్రేమగా పెంచుతున్నాడు. విశ్వాస జీవిననే ఉద్దేశంతోనే రెండు నాణాలకు నన్ను కొన్నాడు. అటువంటివానికి నమ్మకద్రోహం చేయడమా? దొంగ మొదలైతే నాకేం యజమానికే మేలు చేయాలి. కానీ...

ఇట్లాలోచనలతోనున్న కుక్క తుదికేదో నిర్ణయించుకొని భూమి కంపించేలా మొఱిగింది. తన అఱుపు విని దొంగ పారిపోతాడని దాని వూహ అయివుంటుంది. కాని అలా జరగలేదు.

అఱుపు విని ఖజానా రక్షకుడు తత్తరపడి లేచాడు. దొంగ బిత్తరపోయాడు. ఖజానా రక్షకుడు ఖజానా చుట్టూ తిరిగాడు. అతడి పిల్లికళ్ళకు దొంగవేసిన కన్నం కనబడింది.

లోపలే దొంగ వున్నాడని యెంచుకొన్న ఖజానారక్షకుడు సమయంకోసం నిరీక్షిస్తూ కన్నం ప్రక్కనే కత్తియెత్తి నిలబడ్డాడు.

కుక్క తన యత్నం క్రొత్తగా మారడంతో కంపించిపోయింది. క్షణాల్లో తన పూర్వపు యజమాని తల తెగిపోతుంది. ఒకప్పుడు తనను ప్రేమగా పెంచిన యజమాని ఘోరంగా చనిపోతుంటే తను బ్రతికుండగా చూడలేననుకొంది. యేదో నిశ్చయించుకుంది.

దొంగ బయటికి రావడానికి తెగించాడు. అతని తల బయటికివచ్చింది. యిరకేముంది! అతని తల తెగిపో... కాని అదే సమయంలో కత్తి క్రిందకి తలదూర్చిన కుక్క తల తెగిపోయింది.

ఆ క్షణంలోనే దొంగ రత్నాలు, వజ్రాలమూటతో బయటికి వచ్చి కాలికి బుద్ధి చెప్పాడు. వింతగా మారిన తన యత్నానికి స్తంభించిపోయాడు ఖజానా రక్షకుడు. అప్పటికే గుంపెడు రాజభటులచట పోగయ్యారు.

కుక్క రక్తంలో తడిసిపోయింది. అంత బీభత్సంలోగూడ దాని కంటినుండి తన ధర్మం నెరవేర్చాననే తృప్తితో స్రవించిన రెండు ఆనంద బాష్పకణాలు దివిటీల వెలుగులో మిలమిల మెఱిశాయి. ★

బంధుప్రీతి

ఒకానొక రచయిత కీర్తికండూతికొద్దీ ఆంగ్లమూలాలు చూసి తర్జుమా చేసి 'మన పశుజాతి' అనే గ్రంథం వ్రాసి దాని ఆవిష్కరణ సభలో ఇలా ప్రసంగించాడు.

"నేను చాలా శ్రమించి వ్రాసిన ఈ పుస్తకంలో కేవలం పెంపుడు జంతువులనేగాక, అడవి దున్న, అడవిపంది, ఎలుగుబంటి, ఖడ్గమృగం వంటి క్రూర జంతువులకుకూడా స్థానం కల్పించాను."

వెంటనే సభలోనుంచి ఒక పెద్దమనిషి ఏ పూర్వగాథను పురస్కరించుకునో చటుక్కున యిలా అన్నాడు. "తమకు గల బంధుప్రేమ అట్టిది, ఎక్కడికి పోతుంది జాత్యభిమానం."

★ జీవనరాగం ★

(20-వ పేజీ తరువాయి)

ఉన్నావని చెప్పాను. చేరదీసి పెంచినవారు నిజంగా నాకు రక్తరీత్యా బంధువులు కారట! వారు ఆత్మ బంధువులనీ నేను ఆపల్నాటి ప్రాంతంలోనే వారికి దొరికిన అనాథశిశువునని చెప్పింది మా అత్త. మొన్న నీమ్యా పెద్దదిక్కు ఆ అత్తయ్య నన్ను ఒంటరి దాన్ని చేసి వెళ్లిపోయింది. అప్పుడు ఆవిడ చెప్పిన మాటల్లో కొన్ని మాత్రం మీకు వ్రాస్తున్నాను. కాగా నా తల్లిదండ్రు లెవరో ఎక్కడ ఉన్నారో తెలియదు.

ఎవరు ఏ కారణంగా ఈ లోకంలోకి వస్తారో, ఎందుకు కొన్ని అనుబంధాలతో ఈ మజిలీలో కొన్నాళ్లుండి, తరలిపోతారో ఎన్నటికీ తెలియని సత్యం. 'అటూ ఇటూ సుషుప్తి. మధ్య సంధి జ్వరం జీవితం.' అన్న షేక్స్పియర్ మాటలు చూడండి... ఎంత చక్కగా నిర్వచించాడో జీవితాన్ని ఆ మహాకవి. నేను ఒంటరి దాన్నయిన మాట నిజం. ఆ మాటకొస్తే ఈ లోకమే ఒంటరిది! దాన్ని సృష్టించిందెవరో! సృష్టించి ఎప్పుడు తరలిపోయారో—

ఒకప్పుడు నా మనస్సులో మీతోబాటు నా అత్తకూడా ఉండేది. ఈ క్షణంలో నా మనఃప్రపంచంనిండా మీరే. నా తనువొక వేణువై మీగూర్చిన పరిపరి ఊహాగానాలు లోలో నాలో చెలరేగుతున్నాయి.

తప్పులుంటే మన్నించండి - ఏవేవో పిచ్చిపిచ్చి మాటలన్నీ వ్రాశాను. జీవితం సంధి జ్వరం కదూ మరి! కనుక పిచ్చి మాటలు తప్పవు. మీరు త్వరలో తిరిగివస్తే ఇక ఔషధం నాకు వేరే ఏంకావాలి?

మీరు ఆరోగ్యంగా ఉండి ఉంటారు. అసలే అజాగ్రత్త మనుష్యులు. ఈ ఉత్తరాలు ఎక్కడైనా పారేస్తారేమో బయట అని భయపడుతున్నాను.

అన్నట్టు ఒక్కమాట. నా మనస్సు పూర్తిగా నా దగ్గర ఉండటంలేదు. అక్కడ మీరున్నచోటనే అదీ ఉండి ఉంటుంది. దాన్ని కనిపెట్టి మళ్లీ నాకు అందించాల్సిన బాధ్యత మీది.

మీ,
రాగిణి.

జాబు చదవగానే రఘూకు రాగిణిని గురించి ఆదుర్దా కలిగింది. ఒంటరి పిల్ల - ఎక్కడ ఉంటున్నదో, ఆమెకు మరెవరు దిక్కు. తనే దిక్కని ఆమె అంటుంది. తనను గూర్చి తనకే విశ్వాసం లోపించింది రఘూకు.

అయినా రాగిణి బ్రతుకనేర్చినది. విద్యావతి. సంఘంలో ఆమెకు పేరు ప్రతిష్ఠలున్నాయి. కావలసిన ధనసాధన సంపత్తి ఉంది. లేనివి సమకూర్చుకోగల అవకాశాలు ఆమెకు ఉన్నాయి.

రాగిణి జీవితంగూర్చి జాలిపడవలసినది ఎంతో ఉంది. అయితే అది అప్రస్తుతం. తల్లి తండ్రీకూడా పోయారేమో తెలియదు. అయితే యేం? ఇంతకూ తన మాటేమిటి? తన జీవితంకూడా దాదాపు అటువంటిదే. తానూ ఒంటరివాడే. ఒక ఒంటరి బ్రతుకును మరొక ఒంటరి బ్రతుకు ఆదుకోగలదా, వెలితి తీర్చగలదా.

రఘూ మనస్సులో చర్చ జరిగింది. బయట రావి అన్నె విడిచి కుటీరంలోకి వచ్చాడు. చేతులో జాబు పెట్టె తెరిచి అందులో పడేశాడు. ఉన్ని రుమాలు తలకు చుట్టుకుని దొడ్లో వంట చేస్తున్న వెంకన్న దగ్గరకు వచ్చాడు. 'ఎక్కడికిపోయి వస్తున్నావు వెంకన్నా' అడిగాడు రఘూ.

క్షణం తటపటాయించి 'ఏంతుకు గుడ్డ చుట్టారు బాబూ, తలభారంగా ఉందా' అని ఎదురుప్రశ్న వేశాడు వెంకన్న. ఆ ప్రశ్నలో ఏదో శోధిస్తున్నట్లు తోచింది రఘూకు.

'నేనడిగింది వినిపించిందా వెంకన్నా' సూటిగా దట్టించి అడిగాడు రఘూ.

వెంకన్న సహజంగా నవ్వేసి 'మీరు కనిపిస్తారేమోనని అందాకా పోయివచ్చాను' అన్నాడు.

రఘూ కొంచెం తికమకపడ్డాడు. 'అందాక' అంటే ఎందాకానో తెలియలేదు. ఇందాక తను, రజని ఎత్తిపోతలపైన కూర్చున్నప్పుడు అటు వచ్చాడా - తనను చూశాడా? అప్పుడు అక్కడ ఎవరో కదలినట్లయింది. బహుశా వెంకన్న కాదు కదా.

ప్రియుడు: 'ప్రేయసీ, నీవు నా మనస్సులో ఎప్పుడూ నిలచిపోతావనుకో...'

ప్రేయసి: 'తిరా చేస్తే ఇదా నీ ప్రేమ. ఇంత తేలిగ్గా చూస్తావనుకోలేదు. నేనేం ఈగనా దోమనా నీ చిన్న మనస్సులో నిలచి పోవడానికి ..'

ఈ మాటలావిడ ముఖం కందగడ్డలా చేసుకు మరీ అంది.

'నేనిటు వెళ్లాను' అన్నాడు రఘూ ఉత్తర దిశ చూపిస్తూ.

'నేనిటు వెళ్లాను' అన్నాడు వెంకన్న దక్షిణ దిశ చూపుతూ. ఆ మాటలు వారి ధర్మాలు ఉత్తర దక్షిణ ధ్రువాలని వెల్లడించి నట్లున్నాయి.

* * *

రజని సరాసరి గూడెం ప్రవేశించలేదు. ఆమెలో ఆమెకు ఏవో యుక్తి ప్రశ్నలు. ఆమె చంద్రవంక వాగు దాటింది. కొండ మలుపు తిరిగింది. దూరంగా గూడెం వెన్నెలలో తడుస్తూ కనిపించింది. అక్కడ తురాయిచెట్లు ఎన్నో ఉన్నాయి. గాలితో పెడెక్కిన ఆమె కళ్లలో నిప్పుల వంటి తురాయి పూలు చిందిన — ఉష్ణం ఉష్ణేన శీతలం అన్నట్లు మనస్సు చల్లబడి నట్లున్నది ఆమెలో ఏవో మధుర స్మృతులు పెల్లుబికి నట్లయినది. ఆమె ఒక తురాయి చెట్టు కానుకుని ఏదో ఆలోచిస్తున్నది.

వెనుకనుంచి రాజులు వచ్చాడు. ఆ... ఆమె గమనించలేదు. రజని చెవిలో చిన్న ధ్వని దూరినది. ఉలికిపడిచూస్తే పాటపెట్టె భుజాన పెట్టుకొని రాజులు. పాటపెట్టెను చూసి ఆమె ఆశ్చర్యపడినది. రాజులును చూసి భయభ్రాంతి అయినది. అతను ఆమె చెవి వెనుక పాటపెట్టెమీట నొక్కాడు ఆమె రెండడుగులు ముందుకు వేసినది. రాజులు దారికి అడ్డుగా ఆమె కెదురుగ నిలచాడు. ఆమెకళ్లు అతను అడుగకుండానే తెలిసినవిషయమే తెలియజెప్పినట్లున్నాయి తన తప్పు లేదని విన్నవించినట్లున్నాయి తికమకపడి అయోమయమైనట్లు కదలలాడినాయి. ఏమిటీ సరసమని కస... నట్లున్నాయి.

ఎదురుగా నిలబడిన రాజులు ఆమెలో తన దశావతారాలు చూసుకున్నాడు. ఆమె చోళీఅద్దాలలో పదిమందిగా తాను తనకే కనిపించాడు. ఆమె హృదయమంతా తానే ఆవరించినట్లు, అనువణువునా తానే నిండి ఉన్నట్లు ఆ అద్దాలు చెబుతున్నాయి. ఆ అద్దాలు ఆమె మనస్సుకు దర్పణాలు అయినాయి.

ఆమె కనుల నీరుతిరిగి అతని విశాల వక్షస్థలంలో తలదాచుకున్నది.

ఆ గుట దిగువన ఒక ఆడలేడి చంద్రవంక వాగు ఒక్కదూకున దాటలేక జంకొందలి కాళ్ళతో వెనుకాడింది. మరొక మగజింక తోడుగా ఆ లేడదరికి వచ్చింది. కొత్తగా జతకట్టిన ఆ కురంగీ ద్వయం చంగున ఒక్క గంతులో వాగు దాటింది. పొట్టితోకలు ఊపుకుంటూ కలసి పొదలోకి పరుగెత్తినాయి.

దేవుడు చెట్టుదరికి వచ్చేసరికి వారికి ... తపం పట్టుకున్నది. చెట్టు తిన్నె మీద కాళ్లు మడచి పంగంలా కూర్చున్నాడు నాయకుడ

★ జీవనరాగం ★

రజనీ, రాజులూ చెట్టు ముంగల ముంగాళ్లపై మోకరిల్లి లేచేలోపల తిన్నదిగి ఎదురుగా నిలచాడు నాయకుడు. మొదట అని గండ్రముఖంలో కోపం చూడలేక జంకించి తరువాత తెప్పరిల్లి రాజులు ధైర్యం చేసి విన్నవించాడు.

దేవుడు చెట్టుకింద నిల్చి, దేవుడిపై ఆన బెట్టి, చేతులో చెయ్యి వేసి, అగచెయ్యి గిల్లి చూసి – మరీ ఒకమాట చెప్పాలన్నాడు రాజులు. చెప్పిందంతా విని చేటు లేవొద్దని శాసచేయించుకున్నాడు. ఇవన్నీ వింటూ రజని రాజులు వెనుక నిలబడింది.

చీకటిపడినా, రజని యింటికి రాక పోవటంతో రాజులు ఎతిపాతల లోయ లోకి వెళ్లాడు. నాయకుడే చూసిరమ్మని పంపాడు. ఆటపేరుతో సంబరపడి రజని శ్వేతం నాయకుడికి మొదట యిష్టమే అయింది. రోజా గూడెం విడచి అంత దూరాన ఈ పాటలేమిటో ఆట వేభావం రాజులుకు మొదటినించీ ఉన్నది. నాయకుడిమాటకు అతడు ఎదురు చెప్పలేదు.

ఆ మునిమాపున రాజులు చాటుగా పొదల మాటుగా వెళ్లి చూశాడు రజని నిష్కల్మష హృదయాన్ని అర్థం చేసుకున్నాడు. పాట పోయి మాట మీరిన రఘూపై అతని కసి బుస్సుబుస్సుతో బుస్సకొట్టింది. రఘూ రజని చేతిని పట్టుకున్నప్పుడు ఆమె తిప్పికొట్టిన అందం - రజని అందం కాగా, అతనికి ఆనందం కలిగింది. పిల్ల మాణిక్యం నిగ్గైనదీ, శౌర్యమైనదీ అనుకున్నాడు. జాతిపేరు లపెట్టిన కూన పులి అనుకున్నాడు. మెల్లిగా తను పక్కకు తప్పుకున్నాడు. రజని తాచుపాములా వెళ్లిపోయింది. రఘూ భయ పడి కంగారుగా వెళ్లిపోయాడు.

నెయ్యంచేసినడెండం నెయ్యి తాగిన చందం గాన రాజులు మునిపంట నొక్కిన పెదవి జారవిడిచాడు. దానికి కారణం ఒక్కటే. రజని 'పుడుతూనే తనది' అని రఘూకు తెలీదు. రాజులు చెయ్యి కలుపుకో వేసిన కట్టు రజనికి ఉందని తెలుస్తే దొర అలా చేసేవాడు కాడు.

మగసిరి అంటే ఆకొర ఎదటనే, ఈ దేవుడి చెటు సాక్షిగా తనూ, రజనీ పెళ్లి చేసుకోవాలి. రజని మెళ్లో తాళి కట్టాలి. అంతకు మించి దొరకి తాను ఏమీ బగులు చెప్పనక్కరలేదు. రాజులు నాయకుడి పాదాలమీద ఆనపెట్టాడు. పెళ్లి వెంటనే జరిపించమన్నాడు. ఈడొచ్చిన పిట్టల్ని చెట్టుకూ పుట్టకూ విడిచిపెట్టవద్దన్నాడు. నాయక్ రజనిని అక్కునజేర్చి తలపైముద్దిడు కున్నాడు. ఆమె కోసమక్క పటి ఆడిం చాడు. రాజులు బుజం తట్టి ఈ దేవుడి చెట్టు కింద పున్నమెల్లిన ఎనిమిదోనాటికి దొర అయ్యవారై ఈ పెళ్లి జరిపిస్తాడు. వచ్చిన పెద్దలు తరిస్తారు. నా ఎదలో బరువు తీరుస్తారు అన్నాడు. రజనీ రాజులు నాయ కుడి కాళ్లకు చేతులాన్చి కళ్లకు అద్దుకొ న్నారు. నాయకుడు పట్టరాని సంబరాన పెదవి బిగబట్టి ఇద్దరినుగుళు ఢీకొట్టించాడు. ఆమె పక్కన నవ్వింది ఓరగా రాజులువంక చూసి. రాజులు దీటుగా కోరమీసం దువ్వి నీపని చెబుతాలే యికనుంచీ అన్నట్లు కళ్లతో తీయగాహెచ్చరించాడు. ఆహెచ్చ రింపు చూసి అచ్చమరులు పెచ్చురేగిన మచ్చ రింపు మందలించగా, తాను మున్నరెచ్చిన తాచుపామై పడిపంపులుపోయి సొంపుగా గుడిసెలో దూరింది రజని.। రాజులు అర్జునుడి లాగా, ఆమె ఉలూపిలాగా ఆ క్షణంలో

మేష్టారు:-తాగుడు మనుష్యునకు శత్రువు.

విద్యార్థి:-ఐతే! శత్రువును ప్రేమించమని బైబిల్ చెప్తుతుందండీ.

* * *

శేఖర్:-మన మేష్టారికి దృష్టి సరిగా లేదు కదుటోయ్?

వేణు:-అవునోయ్! నిన్నటి దినం ఆయన 'జూ'లో ఏనుగును భూతద్దంతో చూస్తూండడం చూశాను.

క్షణంసేపు నాయకుడి కళ్లల్లో తాండవించారు.

మరునాడు చీకటితో గూడెంనాయకుడు రఘూ కుటీరానికి వచ్చాడు. అప్పటికి వెంకన్న గుడిసె విడచి నీళ్లకై ఏటికి బయలు దేరుతున్నాడు. సంబరాల తర్వాత వెంక న్న మళ్లీ వాళ్లను కలుసుకోలేదు. కైమోడ్పు దండంపెట్టిన నాయకుడితో కలసి ఏటికి దారితీశాడు వెంకన్న. అప్పటికి సూ ర్యుడు ఉదయించలేదు. దూరాన విజయ పురి పల్లెపట్టులో కోళ్లు ములికూతలు కూస్తు న్నాయి.

వచ్చిన కారణం అడిగాడు వెంకన్న. సమవయస్కతవల కలిగిన అంతర్యంతో ఏటి గట్టున నాయకుడు వెంకన్నకు ఆ క్రితం సాయంత్రం, జరిగిన విషయాలు సవిస్త రంగా వివరిస్తుండగా కృష్ణవేణి కలకలంతో గలగలా కదలిపోతున్నది.

అప్పుడు వెంకన్న మనస్సులో ఆలోచనలు సుడులు రేగాయి. తలపంకించాడు. మొదట నాయకుడికి తన ఆనందం తెలిపాడు. రజని పెళ్లి రాజులుతో కావటం నాయకుడికి మల్లే తనకూ ఆనందం కలిగిస్తున్నదన్నాడు. దెబ్బతిన్న త్రాచులై చివ్వన రేగి చేటు తిసుకురానందుకు ప్రశంసించాడు.

తొలినాడు సంబరంలో మాట అంబరం లో మెరపులా మెరసింది. మబ్బులో ఉరు ములా మొరసింది. రజనిని గూర్చి పతిన చీకటి ఊహాలు తెముల్చుకోవాలని వెంకన్న లో నాటినుంచీ ఒకకోరిక బుసకొట్టిన నల్లి కళ్ల పాములా మెదలుతున్నది. ఆ చీకటి తొలగితే వెలుగు వస్తుందా?

'రజని దేవుడిచ్చిన బిడ్డన్నావు చూడు. నీ కన్నబిడ్డకాదా నాయకుడా' వెంకన్న

తాను సామాన్యంగా అడగలేననుకున్న, అడుగుదామనుకున్న ప్రశ్న సూటిగా వేశాడు.

నాయకుడు ఉలిక్కి పడ్డాడు. 'నా కన్నబిడ్డే దొరా — కాదని నేనంటినా' అన్నాడు. 'మరి దేవుడిచ్చిన బిడ్డేమిటి?' అన్నాడు వెంకన్న. 'కన్నబిడ్డలంతా దేవుడిచ్చిన బిడ్డలు కారటా దొరా, నీ తల్లికి నువ్వు గాకుంటవా — నా తల్లికి నేను గాకుంటనా.'

ఈ మాటలకు వెంకన్న మనస్సులో చీకటి తునాతునకలై వెలుగు చీకలైనది. ఆధారములేని అనుమానానికి ఒక నిటారు నీడ పడినది.

నాయకుడు కంటనీరెట్టి అనలేక ఈ మాటలన్నాడు. 'ఏడుగురు బిడ్డలు పుట్టి ఇంట దీపం నిలకపోగా ఈ చిన్నది కడసారం పుట్టి తల్లి పోగా, గుణంపుట్టి సెల్లబిడ్డ దీప మారిపోతదని బయపడి దేవర చెట్టుకు మొక్కుబళ్లు చెల్లించుకోగా దేవుడిచ్చిన బిడ్డ — నా చిన్న బిడ్డ — ఒక్కగానొక్క కూన — పుడుతూనే రాజులయ్యా కొప్పుకున్న మనవు' ఆర్ద్రమైన కళ్ళలో తిరిగిన కన్నీళ్ళతో డగ్గుత్తికతో ఆ మాటన్నప్పుడు వెంకన్న మనస్సులో మిగిలిపోయిన చీకటి పటాపంచలై వెలుతురు నిండింది. బయట ప్రపంచం చీకటి కాకుండా సూర్యోదయమైంది—

తన జీవితానికి సార్థక్యం వార్థక్యంలో కూడా కలుగలేదు. ఇక పంచత్వమే అతని జీవితానికి సార్థకత-రఘూపై వెంకన్నకు పుత్రప్రేమ ఉన్నది. నాయకుడు చెప్పిన కథకు, పన్నిన వ్యూహానికి అతనికి పిత్రు బాధ్యత ఎక్కువైనట్లు—నిండిన కడవ బరువుతో అడుగుసాగించి కుటీరానికి పోతున్నాడు వెంకన్న. రజని పెళ్లి ముందుగా రఘూకు చెప్పకుండా - అదృష్టవంతుడైన అతని చేతనే రాజులూ, రజనీలు వివాహితులు కావాలని - అది అతనికి గుణపాఠం కాగలదని సుగాలీలు, నమ్ముతున్నారు. రఘూకు ఒక చక్కని అనుభవం కాగలదని వెంకన్న అనుకున్నాడు. ఇదే నాయకుడు పన్నిన వ్యూహం!

రాగిణి మద్రాసునుంచి ఎన్ని జాబులు వ్రాస్తున్నా రఘూ సమాధానం యివ్వని కారణం, రజనీ వ్యామోహమని అతను భావించాడు. కుటీరంలో రఘూ యింకా నిద్ర లేవలేదు. పుట్టుచప్పుడు కాకుండా తనకుతనే సమాధానించుకుని సవరించుకుని రాగిణి ఉత్తరాలు కొన్ని పెట్టె తెరచి చూశాడు వెంకన్న. కన్నకడుపులా బాధ పడ్డాడు, మనసులో చీకటి కొంత పల్చ ఆవరించింది. (సశేషం)

★

★ సుభద్రా పరిణయం ★

(24 - వ పేజీ తరువాయి)

అమ్మతో చెప్పేరు తనని అమ్మ, పక్కింటి పిన్నిగారు, చెల్లాయి తీసుకెళ్ళి అతని కెదురుగా కూర్చోపెట్టేరు.

ఆమె సిగ్గుతో బరువెక్కిన కనురెప్పలను కొంచెంమీదకి ఎత్తి అతన్ని చూసింది. అంతే! ఆ ఎత్తినకళ్ళు కొంతసేపటివరకూ అలాగే వుండిపోయేయి. అతను కూడా అలాగే స్తంభించిపోయేడు. ఆమె పెదవులు నిశ్శబ్దంగా "కృష్ణారావు" అనే పేరుకు సరిపడ్డట్టు అల్లలాడేయి. ఆమె హృదయం ఆనందంతో పరవళ్ళుతొక్కింది. గబుక్కున అచేతనంగా వుండిపోయిన ఆమె కళ్లు దింపేసి రెప్ప వేసింది.

ఇంతలో పక్కింటి పిన్నిగారు "ఇదిగో మా అమ్మాయి పేరు సుభద్ర. ఈ పిల్లే పెళ్ళికూతురు. ఏదమ్మా కొంచెం మొహంఎత్తు," అని సిగ్గుతోను, ఆనందంతోను కందిపోయిన ఆమె ముఖాన్ని కొంచెం మీదకి ఎత్తేరు. ఇద్దరి పెదిమలమీదా చిరునవ్వులు మెరిసేయి.

"అదేమిటండోయి. ఆ అమ్మాయి పెళ్ళికూతురని మాకు తెలియదనుకుంటున్నారేమిటి, అలా చెపుతున్నారు. లేక పెళ్ళికూతురుని మార్చేస్తారేమో అని మాకు భయమనుకున్నారా? అని అన్నాడు అతని మేనమామ.

"అందుకు కాదులెండి. ఈమధ్య మా వెంకట్రావు కూతురి పెళ్ళయేక ఆ పిల్ల మొగుడు, పెళ్ళిచూపులవాడు ఈ అమ్మాయే పెళ్ళికూతురని చూపించలేదని చెప్పేట్ట. అందుచేత అలా అన్నాను," అన్నారావిడ.

"అయితే అలా తప్పుపట్టినవాళ్ళు మరి ఇతనే మా అబ్బాయి. పేరు ఫలానా! ఇతనే పెళ్ళికొడుకని చెప్పేరా?" అని ఎదురు ప్రశ్న వేశారాయన.

"అబ్బే! వారు మొగపెళ్ళివారు కదండీ" అన్నారావిడ.

అందరూ నవ్వుకున్నారు. "ఏం అలా తప్పుపట్టా. అసలు అబ్బాయి చూడక్కర లేదు. ఫొటో పంపమని రాగానుంటే ఎలాగా వచ్చేడుకదా అని తీసుకొచ్చే" నన్నారాయన.

సుభద్ర నక్కడనుంచి తీసుకెళ్ళిపోయేరు గదిలోకి. తండ్రి వచ్చి ఆమె వుద్దేశ్యం అడిగేడు మిగతా విషయాలు మాట్లాడానికి. తన అంగీకారం తెలియచేసింది. మరి నెలరోజులలో వివాహం జరిగిపోయింది.

2

కృష్ణారావు, సుభద్రని తీసుకుని ఖరగ్పూరు బయలుదేరేడు. కటక్ లో సరోజ స్టేషనుకొచ్చింది.

"ఏమే సరూ! శుభలేఖ పంపినా రాలేదు. ప్రజెంట్సు యివ్వబడతాయనా?" అంది సుభద్ర.

"వేరే పనివుండి రాలేకపోయేనే. నీ కివ్వడానికి ఇప్పుడు తెచ్చేన్లే ప్రజంటు" అంటూ తను తెచ్చిన పేకెట్ ఆమెకు ఇచ్చింది. "ఏమే ప్రజంట్సు పుచ్చుకోవడమేనా లేకపోతే మీవార్ని చూపించుతావా?" అంది.

"నువ్వావేళ పొరపాటు పడ్డాయనే" అంటూ కంపార్టుమెంటులోకి చూస్తూ "కొంచెం ఇలారండి" అంది. అతన్ని సరోజకి పరిచయం చేసింది. రైలు కదిలింది. "ఇద్దరికిద్దరూ ఒక్కలాంటివాళ్ళే జత పడ్డారు" అంది సరోజ. అందరూ నవ్వుకున్నారు.

ఖరగ్పూరులో దిగి ఇంటికెళ్లేసరికి క్రిష్ణ వాళ్ళ మామ్మగారు పుస్తకం చదువుకుంటున్నారు.

"ఏం నాయనమ్మోయ్. పుస్తకం చదువుతున్నావు" అన్నాడు.

"భాగవతంరా! సుభద్రా పరిణయ ఘట్టం" అందావిడ. సుభద్ర, కృష్ణారావు ఒకర్నొకరు చూసి నవ్వుకున్నారు. ఆ నవ్వులో అంతరార్థం కృష్ణ భోజనాలదగ్గర చెప్పేవరకు బోధపడలేదు.

ఆ సంగతి తెలిశాక ఆవిడ "ఔరా! ఎంత గడుసుదానివే" అని బుగ్గలు నొక్కుకుంది. అందరూ నవ్వుకున్నారు. ★

అతను ; 'మా ఆవిడకు హిస్టీరియా - చస్తున్నా - ఏం చేయాలో తోచటం లేదురా.'

మిత్రుడు : 'దానికి విచారగమెందుకురా? హిస్టీరియా రోగులు 120 ఏళ్ళు బ్రతుకుతారట!'

అతను : 'ఆవిడెన్నాళ్లుంటుందని కాదు నాబాధ. ఈ పరిస్థితిలో నేనెన్నాళ్ళుండగలనా అని-

★ హరివంశం ★

(27-వ పేజీ తరువాయి)

ప్రయోగించాడు. అగద విష్ణువుకు తగలలేదు. విష్ణువుకు ఇంకో శరీరమైన గరుడుడికి తగిలింది. గరుడుడికి దిమ్మతిరిగింది. సొమ్మసిల్లి నేల మీదపడ్డాడు. విష్ణువు కాలనేమి బలసామర్థ్యాలు విస్మయాన్ని కల్గించాయి. రాక్షసులు రాళ్లు విసిరి విష్ణువును చీకాకుపరిచారు. విష్ణువు పని అయిపోయిందని వాళ్లు అనుకున్నారు. వాళ్లు శంఖాలు ఊదారు, మృదంగాలు మ్రోగించారు. మహోత్సవంతో నృత్యం చేశారు. దేవతలకు ఇది భయకారణమైంది. వాళ్ళు కదిలిపోయి వారు. చలించిపారు. భగవంతుణ్ణి ప్రబోధించారు: "ప్రభూ! నువ్వు మహాబాహుడివి. మధుకైటభులను నాశనంచేశావు. నరసింహమూర్తివై హిరణ్యకశిపుని డొక్కలు వ్రక్కలించావు. వీడువాడి పిశునం. కట్టి

అనద పురుగు. వీడు నీతో లెక్కా! జయ! భగవన్! జయ!" అంటూ ప్రార్థించారు.

తనకు ఇంకో శరీరమైన గరుడుణ్ణి ఈ స్థితికి తెచ్చిన కాలనేమిపై భగవంతునికి అమితమైన ఆగ్రహం కల్గింది. ఆయన గరుడుని బలాన్ని క్షీణించనీయలేదు. పూర్వంకంటే ఎక్కువైన సత్వాన్ని అతనికి ప్రసాదించాడు. శత్రువు పరమదుర్గతుడు. వీణ్ణి ఇక బ్రతికనిచ్చి లాభంలేదు. భగవంతుడు గరుడుని కాయాన్ని, తన కాయాన్ని పెంచివేశాడు. దిశలు, విదిశలు ఆయనకు బాహువులైపోతున్నాయి. ఆకాశం ఆయన వక్షస్థలవ్యూహంగా అమరిపోతున్నది. పృథ్వి అతని పాదపీఠం అవుతున్నది. మూర్ధం ఊర్ధ్వాన్ని దూసుకుపోయి మహర్వాటిని తూటుచేస్తున్నది. వేయి సూర్యులదీప్తితో వెల్గుతున్న ఆ మూర్తిని చూసి దేవతలు వెరగుచెందారు. రాక్షసులు విహ్వలులై భయాన్ని పొందారు. మళ్ళీ ఈయన విశ్వవిక్రమణ కర్మకు దిగుతున్నాడు. ఈ రూపం పరమచోద్యంగావుంది అనుకున్నారు ఋషులు. ఋషులు, దేవతలు—"పరమేశ్వర! కృపార్ద్రమైన నీ చూపు మాపైనించు, దైత్యులపై నీక్రోధాన్ని నించు, లోకాన్ని అఖిలాన్ని రక్షించు—" అంటూ ఆయన్ను ప్రణుతించారు.

విష్ణువు తన తేజంతో ప్రత్యర్థి తేజాన్ని తిరోహితం చేసివేశాడు. సుదర్శనం చేత్తో పుచ్చుకున్నాడు. ఆ సుదర్శనం సూర్యరశ్మిసమప్రభమై, వేయి అంచులతో, వేలకొలది రాక్షసులను తునిమి వారి మేదో మాంసాలతో దిగ్ధమైన దవషంచేత సకల చరాచరభూత భయావహంగావుంది. దేవతలు, ఋషులు, సుదర్శనాన్ని స్తుతించారు: "సుదర్శనమా! భగవంతుని ఆయుధాలలో నువ్వు ఉత్తమ ఆయుధానివి. విశ్వకర్మ సూర్యుణ్ణి సానబట్టి ఆయనయొక్క తేజోరజః పుంజాలతో నిన్ను సృష్టిచేశాడు. యుగాలుగా దానవలోక శిరఃకృంతనంలో నువ్వు ఆరితేరివున్నావు. ఇప్పుడు ఈ కాలనేమి ఆ సర్వరాక్షసలోకంలోను భయంకరుడు. వీణ్ణి తునిమి లోకాలకు మేలుచేకూర్చు."

విష్ణువు చక్రం పట్టగానే రాక్షసలోకం అంతటా ఉత్పాతాలు పుట్టాయి. ఆ సుదర్శనం భగవంతుడు ఏమిరూపం తల్పమంటే, ఆ రూపాన్ని తాలుస్తుంది. విపక్షిలో కొన్ని ఎట్లా హతంచెయ్యమంటే, అట్లా హతంచేస్తుంది. భగవంతుడు దాన్ని ప్రయోగించి ఇప్పుడు ముందు కాలనేమి బాహువులు నరికివేశాడు. పదంపడి వాడి తలలలో ఒక్కొక్క దాన్నే నరుక్కుంటూ వచ్చాడు. పిమ్మట వాడి అసలు తలను నరికివేశాడు. ఇదంతా ఒక్క నిమేషమాత్రంలో జరిగిపోయింది. అంతలో ఒక విచిత్రసంఘటన జరిగింది. భగవంతుడు ఇట్లా మొండుగా తునిమినా కాలనేమిశరీరం రక్షణక్షేత్రంలో నిల్వలేదు. ఆకాశంలోకి ఎగిరి పూర్వంలాగా వంద తలలతో, వంద భుజాలతో ఉద్ధతమై కొంతసేపు ఆకాశంలో నిల్చింది. గరుత్మంతుడు వాని యీ చేతను సహించలేకపోయినాడు. తన రెక్కలను పెంచాడు. అవి మహావిస్తీర్ణాలైనాయి. వాటిని ప్రసరించి, ప్రళయవాయువులు వీచే సందర్భంలో పుట్టే సంక్షోభాలు పుటించాడు. అంత సంక్షోభంతో పైకి ఎగిరాడు. రాక్షసుని వక్షాన్ని ఒక్క తాపు తాగాడు. దానితో కాలనేమి గాలులు తరిమిన మేఘంలాగా చితికి విశీర్ణుడై కాలగోచరుడై పోయినాడు.

తర్వాత విష్ణువుకు తక్కిన పని తేలిక అయిపోయింది. విశ్వం అంతా ఆయనే వ్యాపించి వున్న కారణంచేత తక్కుంగల రాక్షసబలం ఎక్కడికీ తప్పించుకొని పోలేకపోయింది. వారిని విష్ణువు గదతో మొత్తి, చక్రంతో తరిగి, ఖడ్గంతో తునిమి, లోకాన్ని నిర్ధావనంచేశాడు. ఇట్లా లోకానికి తారకామయం నివృత్తిమైపోయింది.

నారదుడు ఈ ఇతిహాసాన్ని విన్పించి—"భగవన్, ముందు కర్తవ్యం ఏమిటి?" అన్నాడు.

"నారదా! నేను ఒప్పుకున్నానుగదా! నేను అవతరించకపోతే భూలోకంలో రాక్షసవధం పూర్తికాదు. అయితే నేను ఎక్కడ పుట్టాలి? అందుకు తగినక్షేత్రం ఏమిటి?—ఈ సంగతులు ఆలోచింపవలసివుంది."

విష్ణువు ఈమాట అనగా అందుకు ఉపాయంపూర్వమే ఏర్పడివున్నదని బ్రహ్మ అన్నాడు. కశ్యపుడు, అదితి అప్పుడే లోకంలో అవతారం ఎత్తివున్నారని ఆయన విన్నవించుకున్నాడు. పూర్వం వరుణుడు యజ్ఞం చేస్తూవుండగా, కశ్యపుడు అతని యజ్ఞధేనువులను అన్నింటిని తోలుకుపోయినాడు. కశ్యపుడు బ్రహ్మర్షి. ప్రజాపతి. ఆయన్ను వరుణుడు ఏమిచేస్తాడు! నాదగ్గరకు వచ్చాడు. వచ్చి—"అయ్యా! పద్మగర్భ! కశ్యపుడు నాకు చేస్తున్న మేలును చూచావా? అది ఇట్లావుంది. అవి యజ్ఞధేనవులు. వాటిని తోలుకుపోయినాడు. ఇప్పించవయ్యా అంటే, ఆయన భార్యలు అదితి, సురభి అందుకు అంగీకరించడంలేదు. యజ్ఞాలలో కామాలను పిండే మొదవులు అవి. ఆ గోవుల తేజమే నాకు ఎప్పుడూ రక్షగా వుంటున్నది. నీమాట వింటాడేమో చూచి. నా ఆవులను నాకు ఇప్పించు—అని అర్థించాడు. అసలు నా ఆవులను పట్టుకొనడం ఇంకొకడికి సాధ్యమా! తపస్విగుడైన కశ్యపునికే సాధ్యం. ఇంతవరకు తాను కోరుకున్నట్లు, నా ఆవులపాడి త్రాగినాడుగదా, ఇప్పుడైనా వాటిని నాకు వదలరాదా?—"అని విహ్వలుడై ప్రాధేయపడ్డాడు. "లోకంలో ఎంతటివారైనా ఇంత తప్పుచేస్తే, మీవంటి పెద్దలు వారిని దండించడం అంటూ ఆచారంగావుంది. ఇప్పుడు కశ్యపుని అంతటివాడే ఇంతపని చేస్తే, ఇతరులు ఎంతలు ఎంతలు చేయరు? లోకాలకు ఇక సేతువు అంటూ ఎక్కడ? నువ్వు సర్వలోక పితామహుడివి. నీకు పుణ్యం వుంటుంది. నాగోడు కొంత తీర్చిపెట్టు"—అని గద్గదికగా ప్రార్థన చేశాడు.

నేను వరుణుని గోడు విని, భవిష్యత్కార్యం ఆలోచించి, కశ్యపునిమీద కోపావేశాన్ని ప్రదర్శించాను. ప్రదర్శించి—"వరుణుడా! నీవుఇట్లా గోడుపడవద్దు. నేను కశ్యపుణ్ణి శపిస్తున్నాను. ఏ ఆత్మతో ఆయన నీ గోవులను హరించాడో, ఆ ఆత్మతో నే, శ్రేయోతుడైన ఆయన భూమిలో ఆయతమతియై, గోపవర్యుడై జన్మిస్తాడు. ఆయన ఆ ఇద్దరు భార్యలు వున్నారే—అదితి, సురభి—వారుకూడా, ఆయనతోపాటే భూమిలో మనుష్యమాతులై జన్మిస్తారు ఆ ఇద్దరు స్త్రీలు, వారి మాటవిని ఆయనా చేసిన తప్పు చిన్నది కాదు. అందుకే నేను ఈశిక్ష ఆయనకు విధించాను. ఇక నువ్వు వెళ్ళు"—అన్నాను.

వరుణుడు వెళ్ళిపోయినాడు. గోవుల సంగతి మరిచిపోయినాడు. ఇప్పుడు ఆ గోవులుగూడా భూలోకంలో అవతరించి వున్నాయి. నా శాపంవల్ల కశ్యపుడు భూలోకంలో వసుదేవుడై యదువంశంలో, వృష్ణికులంలో సముద్భవం చెందాడు ఇప్పుడు కంసుని గోవులకు అధికారిగా ఉంటున్నాడు. అదితి, సురభి, దేవకి, రోహిణి అయి పుట్టివున్నారు. భగవన్! నీ తేజాన్ని రెండు అంశాలుగా విభాగించి వసుదేవుని వీర్యాన్ని అవలంబించి దేవకీ రోహిణుల గర్భాలలో ఉదయించవలసివుంటుంది. ఆ వరుణుని గోవులే ఇప్పుడు అక్కడ గోవులై జన్మించాయి. వాటిని పాలిస్తూ నీ బాల్యం అంతా లోకానందదాయిగా నడపవలసివుంది."

బ్రహ్మవాక్యాన్ని విని దివిజ సమాజం అంతా తలవూచింది. భగవంతుడు వారి నిర్ణయాన్ని శిరసానరించి సభను చాలించాడు.

నీల స్నిగ్ధ విలోల కుంతలములన్
ఉన్నిద్రోరు బర్హస్ఫురచ్ఛాశంబున్
నవరుహామాలికాలలిత వక్షోభాగమున్
కాంతిమచ్చేలాందోళిత చారుకటిమునునై

ఓం! శ్రీ! బాలగోపాలకార మచింత్యమయ్యేతు భువిన్ కేలీతిథికవాస్త్ర శ్రీనా.

(సశేషం)

వనితా లోకం

అనుభవం నేర్పే పాఠాలు

జయశ్రీ సారథి

(‘ఆడదై పుట్టేకన్న అడవిలో మ్రానై పుడితే మేలు’ అంటారు మనవాళ్ళు. అవును. చిరకాలంగా స్త్రీ కొన్ని సాంఘిక హక్కులకు నోచుకోనిమాటనిజం.

ఆడపిల్ల పుట్టిందని ఆనందించే తల్లితండ్రులు చాలా అరుదుగా ఉంటారు. ఆడపిల్లల పెళ్లిచేస్తే ఆతండ్రి ఒక మహావిజయం సాధించినట్లే భావిస్తాడు. ఆడపిల్లల పెళ్లిళ్ల గొడవ—కన్నవాళ్లకు గడ్డు సమస్యగా పరిణమించింది.

హిరణ్యాక్షవరాలు, యక్షప్రశ్నలు వేసే మగపెళ్లివారికి గుణపాఠం చెబితే అంతేకన్న ఈ సమస్యకు వేరే పరిష్కారం అవసరంలేదు.)

మొన్నామధ్య పక్కింటి లెక్చరరుగారికి మూడో ఆడపిల్ల పుట్టింది. "మళ్ళీ ఆడపిల్ల పుట్టిందే! ఇంకే ముగ్గురికీ, మూడు పదివేల కట్నాలు కూడబెట్టాలా. లేకపోతే యిప్పటి నుంచి మొదలెట్టవోయ్" అన్నారు స్నేహితులు. "ఆ! యిప్పుడా అవసరం లేదులెండి. వరకట్న నిషేధ బిల్లు పాసు అయిందిగా. మా పిల్లలకు మేము కట్నాలివ్వం చదువులు చెప్పించేస్తాం. ఆతరువాత వాళ్ళే మొగుళ్లను చూసుకుంటారు." అని చిన్న లెక్చరిచ్చారాయన. మనసులో యెలాఉన్నా పైకి మాత్రం నిబ్బరంగా అనేశారామాటలు.

ఆడపిల్ల పుట్టిందనగానే "అయ్యో! ఆడపిల్లా!" అనేరోజు యింకా పోలేదు. మా అమ్మమ్మ అలా యెందుకంటారో, కారణం చెప్పింది. ఆడపిల్ల అనే మాటలో "ఆడ", "అంటే" "అక్కడ" అనే అర్థం ఉందిట. అక్కడ అంటే అత్తవారింట. అందుచే ఆడపిల్ల అంటే పరాయియింట ఉండవలసినపిల్ల. ఇంటికి పుట్టి, కని, పెంచి, పెళ్లిచేసి అత్తగారికి పరాయియింట పడెయ్యాలిగదా! అని పెద్దవాళ్ళు అంటారు గాని వేరే కారణం లేదంటుంది అమ్మమ్మ. కాని దానికన్నా ముఖ్యమైన కారణాలు చాలా ఉన్నాయనిపిస్తుంది నాకు.

ఆడపిల్లను పెండ్లి చేసి, అత్తవారింటికి, పంపి పెద్దబాధ్యత తీర్చుకున్నామని సంతృప్తి చెందుతారు మన తల్లిదండ్రులు "ఆడపిల్ల పెళ్ళి జీవితంలో తల్లిదండ్రులకూ, ఆడపిల్లకూ కూడ ఒక పెద్ద పరీక్ష లాంటిది. దాని అదృష్టం పెళ్ళిలోనే తెలుస్తుంది" అని ఒక వేడి నిట్టూర్పు విడిచింది. సంవత్సరం క్రితమే నన్ను శ్రీమతిని చేసి, ప్రశాంతిని పొందిన మా అమ్మ. ఆ నిట్టూర్పు వేడి గాలిలో ఆమె అనుభవించిన బాధలు, భయాలు విడిచిపెట్టేసిం దనిపిస్తుంది.

పెళ్ళితో ‘ముడి’

"పెళ్లి కాకమునుపు, ఉద్యోగం దొరకని కొడుకు" ఒకే నావలో పయనించేవాళ్ళు. పెండ్లి అయి, ఉద్యోగం దొరకని కొడుకైతే, యిక అసలు వక్కరలేదు—ఈమాట నేను మధ్యతరగతి కుటుంబాలను దృష్టిలో పెట్టుకొని, అంటున్నాను. లోకప్రతీరును, బాగాఆకళించి, జీర్ణించుకొన్న మా అమ్మ "మా పిల్లకు బి. ఏ. పూర్తవుతేనే గాని పెండ్లి చేయమని ఒక తీర్మానాన్ని యీలోకం ముందు పెట్టేసింది. అదివిన్న లోకులు "ఎందుకమ్మా! బి. ఏ. చదువు. దానికి బి.ఏ. చెప్పిస్తే, ఎమ్. ఏ. వాణ్ణి తెమ్మంటుంది. వాడికి వేలుపొయ్యాలి. మొగుడు కూడా లేడాయె. ఎక్కడనుంచి తెస్తుంది మాటలు." ఆ! యిక దానికి పెళ్ళి చేసుంటే ఆవిడ, ఏదో ఉద్యోగంలో చేర్చి. అదికాక ఆవిడ, కొడుకులు చిన్నవాళ్లు తిండాఎని యెన్ని ఈ మాటలు వి ‘వైర్ లెస్’ ద్వారానో మా అమ్మకు అందుతూండేవి. అది విన్న మా అమ్మ "మా తాతా! మొగుడు లేకపోగానే నలుగురూ, నాలుగుమాటలెలాఅంటారో. ఆయన ఉంటే యెవరైనా మన గురించి, యిలాంటి మాట లనగలరూ? అని కంట తడిపెట్టుకొనేది మా చిన్నప్పుడే చనిపోయిన మా నాన్నను తలచుకుని.

హిరణ్యాక్ష వరాలు

చదువు అయింది. ఇక పెండ్లికొడుకును వెదకాలి. పెండ్లి చేయాలి. ఒక్కతే ఆడపిల్ల. మంచి సంబంధం చూచి చేయాలి అనే ఆశ సహజంగా ఉంటుంది తల్లిదండ్రులకు. పెండ్లికొడుకుల ఆశలు అనంతాలు. ఇక అమ్మాయి యేదో ఒకదానితో సంతృప్తి చెందుతుంది గాని, అబ్బాయిల ఆశలకుతా లకు కళ్లెంలుండవు. అబ్బాయి తల్లిదండ్రులు కోరేవి హిరణ్యాక్షవరాలు. "పిల్ల గ్రాడ్యుయేటు అయివుండాలి. పెద్దకళ్ళు, మరీ అంత పొడుగూ, పొట్టి కాకుండా, లావూ, సన్నం గాకుండా అంతా ‘నార్మల్ సైజు’లో (ఈ ‘నార్మల్’ అనే పదాన్ని నిర్వచించటం చాల కష్టం) ఉండాలి. ఇన్ని వచ్చిన వెనుక "కట్నాల విషయం మాట్లాడుకుందాం లెండి" అంటారు. మాకు తెలిసిన పెళ్లికొడుకు ఒకనికి క్రీడాప్రావీణ్యం (స్పోర్ట్స్ మన్ స్పిరిట్)" అంటారె అది కొంచెం యెక్కువ పాలులో ఉన్నట్లుంది... కొంచెం లావుగా, బొద్దుగా ఉన్న అమ్మాయి అయితే ‘ఫుట్ బాల్’ అని సన్నంగా, పొడవుగా ఉంటే అమ్మాయికి ‘టెన్నిస్ కోర్టు’ అని పేరు పెట్టి ప్రచారం చేశాడు. పేర్లు పెట్టటంలో కొడు

వకు గల ప్రజ్ఞకు పొంగిపోయి, వాళ్ళబ్బాయి వాడుకు యిలా అన్నాడని అందరితో చెప్పుకొని, గర్వించేది.

స్వయంవరాలు


ఇంకొక పెళ్ళికొడుకు మాకు దగ్గరబంధువే 'స్వయంవరం' ప్రారంభించాడు. సినిమాల్లో రాజకుమారునిలా ఒక రాకుమారిని మనోఫలకంలో చిత్రించుకొన్నట్లున్నాడు ఆయన. ఒక డజనుమంది కన్యలతో ఇంటర్వ్యూలు సలిపాడని, లెక్కలవల్ల తేలింది. ఆ అబ్బాయి చూడటానికి బాగానే ఉంటాడు. ఏదో ఒక యూనివర్శిటీలో యూమన్యతే యింజనీరుగా గుర్తింపబడ్డాడు. ఇక మా బంధువుల యిళ్ళలో పెండ్లో, యింకేదైనా సందర్భంలో, నలుగురూ కలసే అవకాశమో వచ్చినప్పుడు ఈయన హాజరు దక్కని చుక్కల వేటకోసం! ఎంతోమంది అమ్మాయిలను తనకు పనికిరారని నిర్ధారణ చేశాడు. ఆ అబ్బాయి చిట్టచివరకు "బ్రహ్మ సృష్టిలో పరిపూర్ణత్వమే" లేదనే సత్యవాణిని యేదోవిధంగా తెలుసుకొన్న ఆ చిన్నవాడు తన తండ్రులు 10,000 రూ॥ లకు ఒక కన్యామణిని "ఎన్నిక" చేస్తే ఆ అమ్మాయి తాను యిదివరకు చూసిన అమ్మాయిలకంటే అన్నివిధాలా తక్కువ (ఒక డబ్బులో తప్ప) అని తెలిసుండీ కూడా వివాహం చేసుకున్నాడు. ఇలా పనిచేస్తున్నాయి అబ్బాయిల మనోవృత్తుల మీద కట్నాలు!

అమ్మలక్కలు

వరాన్వేషణలో పోటీలు యెదుర్కోవాలి తల్లిదండ్రులు. ఒక సంబంధం మనం చూస్తున్నామంటే దానికి మనతో పోటీగా మరొకరు. పూర్తిగ నిశ్చయం అయింది గదా! అని నిబ్బరంగా ఉండటానికి వీల్లేదు. అన్నీ నిశ్చయంఅయిన సంబంధాలు తప్పించి, తమ సంబంధానికి వాళ్ళని ఒప్పించచేసే వాక్చాతుర్యంగల మనుషులు, అమ్మలక్కల తెగకు చెందినవాళ్ళు ఉంటారు. ఈ పని చేయటానికి అవతలపార్టీ వాండ్లు యిలాటి వారిని ప్రత్యేకంగా నియమిస్తారు. ఇక వాళ్ళు మొదటి సంబంధాన్ని తప్పించటానికి వేసే యెత్తులు, అమానుషంగాను, అసభ్యంగాను ఉంటాయి. "ఎత్తుకు పై యెత్తు" వేసే వాళ్ళు లేనిపక్షంలో, వీళ్ళకి పూర్తిగా 'శ్రీ' యిచ్చి విడిచిపెడితే, "నీటిలో నిప్పు" పుట్టించి, దహింపజేస్తారు. వాళ్ళకు యిదివరకే తెలిసిఉంటుంది; వాళ్ళు ఫలానా అమ్మాయిని చూస్తున్నారని. ఏమీ తెలియనట్లు వాళ్ళ యింటికి వెళ్ళి, అంత భోగట్టా ఆవిడ దగ్గరనుంచే లాగుతారు. తరువాత "ఓహో! వాళ్ళ అమ్మాయినా మీరు చూస్తున్నారు? ఆపిల్ల యేం బాగుండదండీ. మీ అబ్బాయికి. యేమీ యీడు, జోడుగా ఉండదు సన్నగా, బండాలా ఉంటుంది.

ఎప్పుడూ ఇంతే—11

శంకర్



పైగా నలుపు. మా అబ్బాయి యిదివరకే చూశాడా పిల్లను. ఇక బి. ఎ. చదివిన ఆ అమ్మాయికి యెంత మిడిసిపాటు అనుకున్నారు! మరి చదువుకున్నా మీ అమ్మాయి యెలా ఉంది? ఆ అమ్మాయి నలుగురితో కలసి, మెలిసి, పనీ, పాటా చేసి, మీకు యింత వండిపెట్టుతుందని మాత్రం అనుకోవదు" అంటారు. ఎదుటవాళ్ళు యిలాంటి విషయాల్లో బాగా అనుభవం సంపాదించిన వాళ్ళయితే, వీళ్ళ అస్త్రాలు వాళ్ళమీద యేమీ పనిచేయవు. వాళ్ళు కొంచెం లోకానుభవం లేని వాళ్ళయితే, ఆ టోపీలో పడి. ఆపిల్లంటే ఒక భయంకరరూపం యేర్పరచుకుంటారు. అసలు చదువుకున్న పిల్లంటే భయపడేవాళ్ళు మనలో చాలా కాలం ఉన్నారు. అలా కొంతమంది నా విషయంలో కూడా అట్లా అంటే మా అమ్మ అనేది. "చదువుకోకపోతే యీ కాలం పెళ్ళి కాదని, చదువులు చెప్పిస్తే, చదువు మా కొద్దనీ అంటారు. కొంతమంది చదువుకున్న పిల్లే కావాలంటారు. ఎవరిని మెప్పించగలం?" అని. నిజమే! లోకాన్ని మెప్పించటం చాల కష్టం. అది విభిన్నమైన అభిరుచులు గల వ్యక్తుల సముదాయం.

ఇక కొంత మంది అమ్మాయిలకు పెళ్ళి వంకలు చూస్తే, నవ్వాలో, యేడవాలో తెలియదు. చేసుకోవటానికి యిష్టం లేకపోతే, యేదో ఒక కారణం చెప్పి, తప్పించుకోవాలి గాని, అమ్మాయిలోని లోపాలు, యింకా యేమైనా తల్లిదండ్రులలోని లోపాలు యెత్తిచూపి, వాళ్ళని నవ్వులపాలు చేయనక్కరలేదు. ఒక అబ్బాయి అమ్మాయిని చూసి, ఆ అమ్మాయి వేషభాషలు చూస్తే, ఆమె శీలం, అనుమానంగా ఉందట. అందుచేత వద్దన్నాడు. ఆయనగారు వేసిన పేరు నిరాధారమైనదైనప్పటికీ రామబాణం లా పనిచేసి, ఆ అమ్మాయికి కొన్నేళ్ళవరకూ పెండ్లి కాలేదు.

లోగుట్టు కథ

ఆపిల్ల తల్లి మాకు తెలిసినావిడ. ఉసూరుమంటూ ఒక సారి వచ్చి, మాతో చెప్పుకుంది. ఇట్లా చాలమంది అమ్మాయిలను, యేదో సాకుతో తప్పించుకుంటూ, కాలయాపన చేస్తూన్నందుకు కారణం యేమిటా? అని ఒకసారి అనుమానంతో ఆ అబ్బాయి అంతరంగిక వ్యవహారాల పెట్టెను రహస్యంగా, మారు తాళంతో తీసి. పరిశోధించారు. అప్పుడు ఒక పెద్ద కట్ట ప్రేమలేఖలు, వాళ్ళ అబ్బాయి యింకొక సుందరి కలసి, తీయించుకున్న ఫోటోలు, బయట పడి, అతని ప్రేమ వ్యవహారాన్ని బహిరంగం

ఆడపిల్లలు - అనుభవం నేర్పే పాఠాలు

చేశాయి. మరి ఈ అబ్బాయి వ్యవహారాన్నే మానాలి?

"స్త్రీ-పురోగమనం" అనే నినాదాలు చేసేవారు వారి పురోగమనానికి, తగిన చక్కని పరిస్థితులు కల్పించి, ప్రోత్సహించాలి. పురుషుల దృక్పథాల్లో మార్పులు వచ్చి, వారు పురోగమించి, స్త్రీలను పురోగమింపజేయాలి. నరనారులు కలియుక నవజీవన మెట్లా నిర్మించటం? స్వర్గతుల్యమైన నవజీవన నిర్మాణానికి, నరనారులు పరస్పరం సహకరించాలి, పురోగమించాలి. ★

అందానికి అలంకారానికి

వాడిపోని పూలు

'చిత్ర'

స్త్రీలు సాధారణంగా సిగలో ముడుచుకోడానికి పువ్వులను ఉపయోగించడం మనకు పరిచితమే. కాని గృహాలంకరణకు కూడా పువ్వులు అమూల్యమయిన వస్తువులు. చిన్న కుండీల్లో పూవులను అమర్చి గది నడుమను గాని, ఒక మూలను గాని ఉంచితే చాలా శోభిస్తుంది. కాని ఇలాంటి అలంకరణ చాలా కొద్దిమంది ఇండ్లలో మాత్రమే కానవస్తున్నది. కొందరికి ఆ యావలేక, కొందరికి ఓపిక లేక, మరికొందరు పిల్లలబారినుండి వాటిని రక్షించలేక, ఇంకా కొందరు రోజూ పూవులను మార్చలేక ఈ అలంకరణను మానుకొంటున్నారు. కొందరు కాగితపు పూలను చేసి శాశ్వతంగా కుండీల్లో ఉంచుతున్నారు. లేదా వాటిని కొని గోడలకు తగిలిస్తున్నారు. కాగితపుపూవుల అలంకరణలో తప్పు లేదని కాదుగాని, అచ్చని పూవులనే ఉంచినందువల్ల ప్రకృతి రమణీయత లభిస్తుంది. అయితే, దీనికి అధిగమించవలసిన సమస్య ఒక్కటే. కోసిన పూవులు వెంటనే వాడిపోకుండా చూడడం. లేకపోతే, ఉదయం కుండీలో పెట్టిన పూవులు మధ్యాహ్నానికే వాడిపోతూ ఉంటే వాటిని మారుస్తూ వుండడానికి ఎవరికి తీరిక ఉంటుంది?

స్వభావసిద్ధంగానే కొన్ని పువ్వులు త్వరగా వాడిపోయేవి ఉన్నాయి. ఉదాహరణకు మందార (దాసాని), చంద్రకాంత, పువ్వుచెండు (పోలిపోక) మొదలయినవి. కొన్ని ఆర్కిడు పువ్వులు చాలా కాలం వాడకుండా ఉంటవి. హెలిక్రైసం వంటి పువ్వులు ఎంతకాలమయినా వాడవు. కాని మనం పెంచే పూవులు ఈ నిత్యయౌవనాలకూ, క్షణిక జీవులకూ మధ్యస్థంగా ఉంటాయి.

పూవుల జీవితప్రమాణాన్ని పెంచాలంటే మొక్కలను పెంచేటప్పటినుండీ శ్రద్ధ వహించాలి. పూతకు వచ్చిన చెట్లకు నీరు మితంగా ఇవ్వాలి. అమ్మోనియం సల్ఫేటు వంటి నైట్రోజనుగల ఎరువులను నిలిపివెయ్యాలి. ఎక్కువ నీరుపోసిన చెట్ల పూవులు కొంచెం త్వరగా వాడిపోతాయి. నేలలో దుంపలుండే చెంగల్వవంటి పూల మొక్కలకు పొటాషునూ, మిగిలినవాటికి ఫాస్ఫరసునూ గలిగిన ఎరువులను వేస్తే మంచిదంటారు. డచ్ దేశపు తోటలవారు పూతకు ముందు మొక్కలకు చాలా కొద్ది ప్రమాణం కాల్షియం నైట్రేటు వేసిన నీటిని పోస్తారట. మామూలుగా నేలను పెంచిన చెట్ల పూవులకంటె, ఆహారద్రావణాలను వేసి తొట్లలో ఇసుకలో పెంచిన మొక్కల పూలు ఎక్కువకాలం నిలుస్తాయట.

పువ్వులలోనూ వాటి కాడలలోనూ నూటికి 75 పాళ్ళకు పైబడి నీరుంటుంది. ఈ నీటితో నిండివుండుటవల్ల అవి బిర్రుగా ఉంటాయి. కాని మొక్కలలో నీరు స్థిరంగా నిలబడి ఉండదు. ఒకవైపు నుంచి ఆవిరిగా గాలిలోకి పోతూవుంటే, రెండవ వైపున నేలలోనుంచి మళ్ళీ లోపలికి నీరు వస్తూ వుంటుంది. పూవులను, కాడలను కోసినప్పుడు నేలలోనుంచి వచ్చే నీరు ఇక రాదు. కనుక పూవులలోంచి ఆవిరిగా నీరు బయటకు పోయినకొద్దీ, అవి ముఖాలు వేలవేస్తాయి. గాలి వేగం, వేడి హెచ్చినకొద్దీ నీరు ఆవిరిగా పోవడం ఎక్కువగా ఉంటుంది. అలాగే గాలిలో తేమ తక్కువగా ఉంటె నీరు ఎక్కువగా పోతుంది. కాడలను కొయ్యగానే నీటిలో ముంచి ఉంచితే, ఆవిరిగా పైకిపోయిన నీరు మళ్ళీ భర్తీ అయ్యే అవకాశం ఉన్నది.

ఇందులో గమనించదగిన విషయాలు కొన్ని ఉన్నవి. కాడలను కోసి నీటిలో ముంచేలోగా కోసిన కొనకుండే కొంత నీరు పోయి నీరు ఎక్కే గొట్టాలలో కొద్దిగా గాలి చేరుకుంటుంది. ఈ గాలి, కొమ్మలోని నీటికీ కుండీలోని నీటికీ గల సంబంధాన్ని తెంచి అడ్డంగా నిలిచేటందువల్ల నీరు కొమ్మలోకి ఎక్కదు. కనుక ఏం చెయ్యాలంటే, ఒక బేసినులో నీరుపోసి, పూల కొమ్మలను కోసి తెచ్చి దానిలో పడవెయ్యాలి. ఆ కొమ్మలు నీటిలో ఉండగానే, వాటి చివరలను మరొక అంగుళం కొయ్యాలి. ఆ కోత వాలుగా కొయ్యడం మంచిది. కుండీని బేసినులోని నీళ్ళలోకి దించి, కొమ్మను నీళ్ళలో ఉండగానే కుండీలోకి మార్చాలి. ఈ పని జరిగేటప్పుడు ఒక్క క్షణపాటు కాలంకూడా కొమ్మయొక్క తెగినకొన నీటి బయటికి గాలిలోకి రాకూడదు. కొమ్మలను పదునైన కత్తితో కొయ్యవలెను గాని కత్తిరించకూడదు. కత్తిరిస్తే, కాడలు నలిగి, నీటి గొట్టాలు మూసికోవచ్చును.

కొన్ని కొమ్మలను కోస్తే వాటిలోంచి 'పాలు' వస్తాయి. ఆ పాలు తెగిన భాగమంతా కమ్ముకొని నీటి గొట్టాలను మూసేస్తాయి. ఇటువంటి కొమ్మలను అడుగునుంచి ఒక అంగుళం పైవరకూ చీలిస్తే ప్రయోజనం ఉండవచ్చును. కొమ్మను కోయగానే, ఆ కొనను దీపపుమీద గాని వేడి నీటిలో గాని ఒక్క నిమిషమునుంచి పాల గొట్టాలను మూసివేయవచ్చును. ఈ ప్రక్రియ ముఖ్యంగా పాయిన్‌సెటియాకు, యూఫోర్బియాకూ బాగా పనిచేస్తుంది.

ఇలాగే, మందార (డాసాని), డాహ్లియా, పువ్వుబంతి పూల కాడలను కోసినవెంటనే మొదళ్లను మరుగు నీళ్లలో ఒక్క నిమిషంనుంచి, చన్నీళ్లలో పడవేస్తే, మరీ అంత త్వరగా వాడిపోకుండా ఉంటాయి. దీనివల్ల నీటి గొట్టాలలో చేరిన గాలికూడా బయటకు నెట్టివేయబడుతుంది.

కుండీలో పెట్టబోయేముందు, నీళ్లలో మునిగే మేరకు ఆకులను తీసివెయ్యాలి. లేకపోతే అవి కుళ్ళిపోతాయి

సరళ సలహా!

జీవితం సుఖమయం ఎలా చేసుకోవాలి? ఈ ప్రశ్నకు ఎంతమంది సమాధానం చెబుతారు చెప్పండి

కొన్ని ప్రశ్నలు అడగటం జవాబు చెప్పడం వీటితో సమసిపోయేవి కావు. అనుభవంలో తెలుసుకోవాలి. నిత్య జీవితానికి సంబంధించిన అనేక ప్రశ్నలకు దైనందిన అనుభవంలో వాటికి ఉంటాయి సమాధానాలు.

ఆయన ఆఫీసునుంచి ఇంటికి వస్తారు సాయంకాలం. పొద్దున్నించీ పనిచేసి అలసి విశ్రాంతికోసం, హాయికోసం కదా ఇంటికి వస్తూ వస్తూ చేరుకోవడం. ఇక యింట్లో ఈవిడకూడా పిల్లలతో, పని పాటలతో సతమతమై ఉంటుంది. చిరాగ్గానే వుంటుందనుకోండి. ఆయన చిరాగ్గా ఉన్నప్పుడే మనమేం సుఖపడుతున్నామూ అని ఈవిడా చిరాగ్గా ఉంటే ఏదో భగ్గుమనక తప్పదు.

అలాకాక, ఆప్యాయంగా ఎదురేగి ఒక్క చిరునవ్వు నవ్వండి. ఆయన చిరాకు పేరే చందనమూ, చంద్రబింబాలూ అనవసరం.

ప్రేమాజనకత్వం ప్రతాపం చూపించడంలో లేదు. సానుకూలంలో-సహనంలో ఉంది. కాదంటారా?

అందానికి అలంకారానికి వాడిపోని పూలు

ఆకులు తీసినతరువాత లోతైన పాత్రలో మెడదాకా ముంచి చల్లని మూల కొన్ని గంటలుంచాలి. పూవులను ముట్టనీయరాదు. కొయ్యగానే కుండీలో పెట్టిన వాటికంటే ఇవి ఎక్కువకాలం నిలుస్తాయి.

కుండీలు పరిశుభ్రంగా ఉండాలి. వాటిలోని నీటిని రోజూ మార్చాలి. లేకపోతే కాడలు కుళ్ళిపోతాయి. కుళ్ళేటప్పుడు పెరిగే సూక్ష్మ క్రిములు నీటి గొట్టాలను మూసివేస్తాయి. రాగి పాత్రలలో ఉంచిన నీటిలో కొమ్మలు అంత త్వరగా కుళ్ళవు గనుక ఎక్కువకాలం బాగుంటాయి. నీటిలో పర్మాంగనేటు, ఆస్పిరిన్ మొదలయిన పదార్థాలను వేయమని అంటారుగాని వాటివలన నిజంగా ప్రయోజనం కనపడలేదు.

పూవులు రంగురంగుల రేకులను దాల్చేది బహుశః పుప్పొడిని తోడితెచ్చే తుమ్మెదల కోసమే కాబోలు. పెళ్ళికాగానే పిల్లలు సొగసులు తగ్గించినట్లే, పుప్పొడి రాలగానే పూవులు రేకులను రాలుస్తాయి. కనుక మొగ్గ విచ్చుతూ ఉండగానే పుప్పొడి తిత్తులను కత్తిరించి తీసేస్తే, పువ్వు పుప్పొడికోసం నిరీక్షిస్తూ చాలాకాలం సౌరభాన్ని నిలుపుకొంటుంది. ముఖ్యంగా కొన్ని ఆర్కిడు పూవులలో ఇది స్ఫుటంగా కనిపిస్తుంది. మిగిలిన పూవులకు కూడా ఈ ప్రక్రియ చేయడం మంచిదే.

బహుశః కొలది కాలంలోనే మనకు ఈ బాధలు తగ్గవచ్చు. ప్లాస్టికును పువ్వులపై పల్చని పొరగా వేస్తే, అవి ఎక్కువకాలం నిలుస్తాయి. పాలీ వినైల్ రెసిన్ అనే ప్లాస్టికును పూవుల పైనను, కాడల పైననూ చిమ్మి వాటిపై పల్చని పొరగా ఏర్పడేటట్లు చేయవచ్చును. ఆ పొరలోంచి పువ్వు స్పష్టంగా కనిపిస్తుంది. ఈ పొర కనిపించదు. మెత్తగా ఉంటుంది, సాగుతుంది, నిప్పంటుకోదు. దీని ఎమల్షనులో పూవులను ముంచి తీస్తే చాలునని కూడా తెలుస్తున్నది. ఇది విరివిగా అమ్మకంలోకి వస్తే అందరూ దాన్ని వాడి, పూలు వాడకుండా చూసుకోవచ్చును. ★

యువతి మంచి భవితవ్యం గల పురుషుణ్ణి కోరుకుంటుంది. వయసుమళ్ళిన స్త్రీ ఒక పురుషునితో తన భవితవ్యం గూర్చి కలలు కంటుంది.



ముస్తాబు ద్రవ్యముల చరిత్రలో ఇంతవరకు తయారుకాని కొంగ్రొత్త ఫేస్ పౌడర్లు!

గోకుల్ శాంటోల్ టాయిలెట్ పౌడరు:

శుద్ధమైన చందనపు చెక్కల పౌడరుతో (మైక్రోనైజ్డ్) చాల ఇంపైన ఘాటైన చేర్చబడి. తయారుకాబడిన పౌడరు. మీ ముఖ కాంతితో మెరుగు చూపుట, చెమటను అపుట, చాలకాలము వాసన యుండుట దీని ముఖ్య విశేషములు. చెమట పొక్కులను అవుచేయును,

గోకుల్ శాండల్‌వుడ్ టాయిలెట్ పౌడరు:

శుద్ధమైన చందనపు చెక్కలనుండి తయారుకాబడిన పౌడరు ఫేస్ పౌడరులకు వలయునంత సున్నితము చేయబడినది.

గోకుల్ బ్యూటీ పౌడరు:

పరిశుద్ధమైన పసుపుకొమ్ముల నుండి తయారుకాబడిన పౌడరు, వివిధ వాసనలతో గలవు. మీ ముఖవర్చస్సును పెంపొందించునట్టియు, క్రిమి సంహారక శుభ్రంగాను చేయు గుణముల గలది. దీని పరిమళ గంధమునకు విలువయుండును.

టి. యస్. ఆర్ & కో, కుంబకోణమ్

C. L. Mani

శాఖాచంక్రమణం :

నచ్చినకోడలు వచ్చింది

మా ప్రక్కయింటిలో మాకు దూరపు బంధువులయిన పిన్నమ్మగారు ఆవిడ కూతురు, అల్లుడు కాపురముండేవారు. పిన్ని కేమో ఈ కుమార్తె ఒక్కర్తె కాక ఇంకొక కుమారుడుకూడా ఉండేవాడు. పిన్ని వయస్సులోనే విధవరాలుఅయిన కారణముగా పిల్లల పెంపకము బాధ్యత దగ్గరనుండి పెండ్లిండ్ల వరకు ఆమెపైననే యుండెను. ఎలాగయిన కూతురుకు మాత్రము మంచిసంబంధము చూచి పెండ్లిచేసింది. ఇక పోతే ఉన్న ఒక్క కొడుకు బి. యి. చదివి జూనియర్ ఇంజినీయరుగా ఉద్యోగం చేస్తున్నాడు. కుమారుడి చదువు విషయములో ఉన్న భూమి, ఇల్లు అన్నీ హరించుకుపోగా గత సంవత్సరమునుండి ఆమె కూతురు పంచన నే పడియున్నది. అబ్బాయి ఉద్యోగములో చేరి ఒక్క నెలే అయిన కారణముగా, ఇంకా కాపురము పెట్టనందున ఈమె అప్పటివరకు కూతురుఇంటిలోనే యున్నది.

పిన్నికేమో కుమారుడి విషయము పెద్ద బెంగయయింది. అసలు కారణం ఏమంటే ఆ అబ్బాయిని తల్లి చిన్నతనంనుంచి ఎక్కువగా గారాబం చేయుటంచే తల్లి మాటకు ఎదురు చెప్పడము బాగ అలవాటయిపోయింది. పెద్దవాడయినకొద్దీ ఈగుణముకూడా హెచ్చుతూ వచ్చినది. ఉద్యోగంలో చేరి మూడు నెలలు పూర్తిఅయ్యేటప్పటికి అనేక సంబంధాలు వచ్చినవి. కట్నంగా ముప్పయి వేలకు పైగాఇస్తామన్నావారు కూడా వున్నారు. కాని ఆ అబ్బాయేమో అప్పుడే పెండ్లి వద్దు అని భీష్మించుకు కూర్చున్నాడట. ఇందుమూలంగా పాపం! ప్రక్కింటిపిన్ని కంట తడిపెట్టని రోజే లేదు. ఉన్నటుండి ఒకరోజు పిన్ని ఒక ఇన్లాండుకవరు చేతో పట్టుకుని వచ్చి నా చేతికిచ్చి "ఈ ఉత్తరం కాస్త చదువు." అని అర్థించింది. తీరా చదివి చూస్తే తేలిన విషయము ఆ అబ్బాయి పెండ్లి సంబంధము స్థిరముచేసికొన్నాడట. పెండ్లికూతురు అదే ఊరిలో గత ఏడుమాసములుగ తనకు పరిచయమైన కంట్రాక్టరుగారి ఒకే ఒక్క కూతురుట. బి. ఏ. ఆనర్సు పాసయినదట చూడటానికి బావుంటుందంట. వాళ్ళ నాన్న తదనంతరము యాభైవేల రూపాయల విలువచేసే ఆస్తికి అధికారిణి అవుతుందట. "మా పిన్నమ్మ బెంగ, బాధ అన్నీ ఈ ఉత్తరంతో తీరిపోయినాయి అన్నాను. దానికామె" అదెట్లాగ. ఆ పిల్ల చదువుకొన్న పిల్లాయె. మనకు అణిగిమణిగి వుంటుందని ఏముంది! అయినా నా బ్రతుకు ఎప్పుడూ ఇలా పరులపంచల్లోనే పడివుండవలసిన గతి వుంటే ఎవరు తప్పించుతారు" అని కంట తడిపెట్టుకుంటూ వెళ్ళిపోయింది. ఈ పిన్ని బాధ న్తం చూచి నాకు నవ్వాలో, ఏడవాలో కూడ తెలియలేదు.

ఆ మాసంలోనే ఒక మంచి ముహూర్తాన పెండ్లి జరిగిపోయింది. పెండ్లి అయినాక మరునాటికి వధూవరులు ఇరువురు వాళ్ళ అక్కగారింటికి వచ్చారు. ఊరిలో వారం దుగు వెళ్ళి పెండ్లికుమార్తెను చూసివస్తున్నారు. నేనుకూడ, మా అమ్మతో కలసి వెళ్ళి చూసివచ్చాం. ఆ అమ్మాయి మాత్రం గా కేమో చాల బావుందని అనిపించింది. అందానికి తగినట్లు అతిగా అనిపించనట్లుగ చక్కగా అలంకరించుకొనినది. అమ్మాయిని చూచినతర్వాత పిన్ని చాల సంతోషించి యుంటుం దనుకొన్నాను. కాని నాకు ఆశాభంగమే కల్గినది; పెండ్లి వారంతా వెళ్ళిపోయినాక ఒకరోజు సాయంకాలం

సరోజినీరెడ్డి

మా యింటికి వచ్చినది. "ఏం! పిన్నమ్మా వచ్చిందా మా వదినె నీకు," అన్నాను. "ఎట్లాగయినా చదువుకొన్నవనే గర్వమూ, కలవారియింటి ఆడబిడ్డ మనుగదా! అనే అహంకారం ఎక్కడికి పోతవే!" అన్నది. దానికి నేను "ఇక్కడ ఇంకా యీ మూడురోజులున్నదో లేదో, అప్పుడే నీ కేమర్థమయివుంటుంది? అసలు ఇంతకీ ఆ అమ్మాయి నీతో అట్టే మాట్లాడి కూడా వుండదు" అన్నాను. "హూ! అన్నము వుడికిందో లేదో చూడటానికి ఒక్క మెతుకు పట్టుకచూస్తే చాలదటే! ఒట్టి పత్తె కాలపు పిల్లలాగున్నావు!" అని అంటూ వెళ్ళింది.

పిన్ని, కొడుకు, కోడలు వుండే వూరిలోకి వెళ్ళి కాపురం ఉండటముతో మళ్ళా ఆరు నెలలకి ఆవిడ వచ్చేంతవరకు నాకు వాళ్ళ విషయములు అట్టే తెలియ లేదు. వచ్చినదే మా యింటికి వచ్చిన పిన్ని తనకై తానుగా నే కోడలి ప్రసంగం తెచ్చి తెగ పొగడుతూ వుంది. "అదేంటి పిన్ని, పెండ్లి కాకముందు, అయినాక నాకు చదువుకొన్న కోడలు నచ్చదో అని మొత్తుకుంటుంటివే! అయినా ఒక నెల అయినా ఇద్దరు కలసి మెలసి మెలగంది ఒకరి మన స్తత్వాలు మరొకరి కెలా తెలుస్తవి?" "నిజమే! అమ్మాయ్. నువ్వన్నట్లు ఆ అమ్మాయితో కొద్దిరోజులుంటే గాని బోధపడ లేదు. చదువుకొన్నది కాబట్టి సంసారాన్ని ఎంత సాఫీగా నడిపిస్తుం దనుకొన్నావే! గొప్ప యింటి పిల్ల అయినా తెలివిగా ఆ దర్జాలన్నీ తగ్గించుకొని వచ్చే నెల జీతంలో అన్నీ ఖర్చులకు పోను. పైగా నెలనెలా యాభై రూపాయలు మిగులబెట్టుంది! మనము ముగ్గరమే కదా! ఎందుకు ఖర్చు లెక్క వ్రాసేది అని మా అబ్బాయి నేను అన్నాకూడా వినిపించుకోక, బద్ధకం లేకుండా చక్కగా ఇంటి ఖర్చు అంతా లెక్క వ్రాసిపెట్టుంది. పైగా చాలబాగా వంటచేస్తుంది. ఎక్కడ నేర్చుకొన్నావే ఈ వంట అని నేనంటే నవ్వి ఊరుకుంటుంది. అబ్బబ్బ! మా సుశీలకు నేనంటే ఎంత గౌరవమే! ఎప్పుడూ అత్తమ్మ అంటూ అలుక తిరుగుతుందే! నన్ను ఒక్క పని ముట్టుకోనివ్వదు. ఈ మధ్య అదేదో పుస్తకము చూసి దానిప్రకారం నాకు ఒక ఉల్లన్ బనీను అల్లిచ్చిందే! ఎంత బావుందనుకొన్నావ్! నేను కూతురుదగ్గరకు వస్తుంటే పండ్లు, పూలు, జాకెటు గుడ్డలు పలహారాలు అన్నీ యిచ్చిపంపిందే! అయినాచదువుకొన్న పిల్లలిలా వుంటారని నాకు ముందే తెలిస్తే నేను మాత్రం వద్దులేదని చెప్తునా!" అని పూర్తి చేసింది.

అంతగా నచ్చనికోడలు ఇంతగా నచ్చిందంటే ఆ అమ్మాయి చదువును, గొప్పయింటి హుందాతనాన్ని ఎంత చక్కగా సార్థకం చేసికొందో! అని అనిపించింది. అందరు చదువుకొన్న కోడళ్ళు ఇలా వుంటారని కాదు కాని కొందరయిన తప్పక వుంటారు.


న్యూఢిల్లీలేఖ

(6 వ పేజీ తరువాయి)

తెలుపవలసిందిగా కేంద్రం రాష్ట్రప్రభుత్వాలను హెచ్చరించినది

ఇదికూడా సంక్షేమ రాజ్యంలో ప్రణాళికలకు ఒక ఉదాహరణమే! లక్షలాదిమందికి ఈ దేశంలో తలదాచుకు నేటందుకు ఇళ్ళు లేవు. ధనం లేక పూర్వోత్తర సరిహద్దు ప్రాంతంలో వెయ్యిమంది బానిసలుగా ఉన్నారు. కాగా పోగా ఈ థియేటర్ల సత్వర నిర్మాణానికి ప్రభుత్వ ధనం క్రుమ్మరించడం జరుగుతున్నది. వైద్య సదుపాయాలకు ధనం వుండక పోయినా, ఇలా వృధాచేయడానికి కరువు ఉండదు. ఈ వృధావ్యయం ఎవరైనా విమర్శిస్తే ప్రధానామాత్యులకు మరి కోపం రాక తప్పదు!

దేశీయాంగ వ్యవహారాల మంత్రి లోక్‌సభలో ఒక ప్రకటన చేస్తూ—తమ కుటుంబాల బాగోగులు చూసుకోవడానికి ప్రభుత్వోద్యోగులకు తగు సూచనలు ప్రభుత్వం చేసిందని పేర్కొన్నారు. ఇలాటివి మంత్రులకు చేసివుంటుంది. అదివిచారం కలిగిస్తున్నది! ★



సినీ వార్తా వరణం



చేతనా ఫిలిమ్సువారి "గుళ్ళో పెళ్ళి"లో రమణమూర్తి, కృష్ణకుమారి.

ఓ చిత్రం దెబ్బ తినడానికి పెద్ద నటులు బాధ్యులవడం ఎటువంటిదోగానీ, అయితే పరోక్షంగా వారు బాధ్యులు అని కొందరి మతం.

వారు ఉన్నారన్న ధీమాతో తలా తోకాలేని కథా కమామీషులతో సినిమా తీస్తున్నారు కొందరు. పొరపాటున ఎవరైనా తెలివితో కొత్త కథ వంటిదొకటి పెట్టినా, పెద్ద తారలంతా ఒకచోట పోగై చేయాలి. పేరు కోసం కాల్ షీటు తెల్లవారుతోంది. కథ తిరగదిప్పించి తోక దాకా వచ్చేసరికి ప్రొడ్యూసరు ప్రాణమూ సమాంతరంగా ప్రయాణించి అదే గమ్యాన్ని చేరుతోంది. అయితే వీటన్నిటికీ తారలు బాధ్యులు కారు. వాళ్ళ వల్ల లాభం వస్తుందన్న నమ్మకంతోటే చాలమంది నిర్మాతలు బలవంతాన బుక్ చేసుకుంటున్నారు. అవైన సమయం వస్తే వాళ్ళనీ, తామే సృష్టించుకొన్న వివరయాన్ని శివాజీ గణేశన్ మార్కు డైలాగుల్లో ఆడిపోసుకుంటున్నారు. చిన్న వారలున్న చిత్రం దెబ్బ తింటే, ఎరేసరి, అపుడు సాహసం చిన్న నటుల ముఖారవిందాలు చూసే చిత్రం చిత్రం అయి పూరకుండదంటున్నారు. కాని పెద్ద తారలున్న చిత్రానికి పెట్టే ఖర్చు పారితోషికమే గౌరవ మర్యాదలూ, వాంఛా ఆర్భాటాలూ వగైరాలతో చిన్న తారల చిత్రాల బడ్జెట్లు పోల్చి చూస్తే చాలా దిగువగా ఉంటుంది. చీప్ (చవక) పిక్చర్ అంటూ, చవక బారుగా కూడా తయారు చేస్తున్నారు. కథ దగ్గర్నుంచి లోపలిగానే చూస్తారు. ప్రచారం అంతంత మాత్రం. అన్నిటికన్న ముఖ్యంగా శ్రద్ధకూడా పైకిటు ప్రకాశమే చూపిస్తున్నారు. దానా దినా, అవి ఇవి కూడా చాలవరకు దెబ్బ తింటున్నాయి.

మతాబాలు

తమిళంలో ఈ ఏడాదంతా ఓ పెద్ద దీపావళి. చిన్నపట్నంలో వారానికో చిత్రం మతాబా కాల్చేసింది. వాటిలో పనిచేయ్యనివారికే, కాని చెప్పనివాళ్ళకే ఇక తేలిగ్గా సరదాగా అవుపించినా, ఒక్కొక్క చిత్రం తీసేదబ్బా, పత్రికముక్కే ఒక దెబ్బ. దాని ప్రత్యక్ష ఫలితం, పరోక్ష ప్రభావం ఎంతగానో ఉంటాయి. మొత్తంమీద తమిళ పరిశ్రమలో ఈ నాలుగు ఏనాడు చిత్రాలే బాగా సొమ్ము చేసుకున్నాయి.

ఇలా హిట్ అయ్యే చిత్రాల లాభాలను మాత్రం దృష్టిలో పెట్టుకొని హిట్ తారల రేట్లు రెట్టకురెట్లుగా తారాజువ్వల్లా లేస్తున్నాయి. ఈనాడు ఒక పెద్ద బొంబాయి చిత్రంలో లక్షకు తక్కువ గాకుండా పుచ్చుకునేవారు—హీరో, హీరోయిను, నేపథ్య గాయకు, సంగీత రచయితలున్నారు. అంతకో పాతిక వేలు తక్కువచేసి పుచ్చుకోగలవారు దర్శకుడూ, రచయితా.

ఈ తరువాతి మెట్టుమీద తమిళ పరిశ్రమ ఉంది, ఇందులో చాలమంది తెలుగువాళ్ళే కొబట్టి వీరూ అంతకు నాలుగాకులెక్కువ తక్కువ చదివి ఉండరు. ఇది వరస.

1956 లో అరసజనుమంది సముయోచిత నటీనటులతో చిత్రం తీయడానికి నటుల

(61 వ పేజీ చూడుడు)

1953 లో 'దేవదాసు' తప్ప విడిస్తే కథ చివర నాయికానాయకులు ఖర్మయిపోవటం అనేది, ఇటీవల ఏ చిత్రంలోనూ జరుగపడలేదు. ఎంతలేసి కష్టాలొచ్చినా ఆ గిరిగీలు చేరి దొరికిపోయి కటకట కటకటలాడి కలిసేసుకు చెంపలేసుకు, చిక్కు ముసాలేపోయి మంచివాళ్లలో కొంచెబడిపోయి గ్రూపుఫోటో దిగడానికి ముస్తాబవుతూ ఉండడంవల్లను, మంచివాళ్లని ఎవరూ ఏమీ చేయలేక పోతున్నారు. మంచివాళ్ళు 14 రీళ్లు అష్టకష్టాలూ పడి చేచి కొండంత ఎవరూ చివర జాలిపడుతూ పోవలసిన అవసరం ఉండటం లేదు.—మహా ఐతే ఆ పతివ్రత భార్యలవుతుంగా, చెడ్డపనులు చేసిన (వాళ్ళమూలంగా అని కాదు) గుమ్మళ్ళి సినిమావారు కూడా ప్రేక్షకు మాట అనలేదని బాధపడుతున్నారు లేదా, కొందరూ ఖర్మయిన పావలా అంతా మీదే జాలిపడుతూ ఇంటికి వెళ్తున్నారు.

ప్రధానంగా ఈ దృష్ట్యా విశాలాక్షి (వర్ణం పెళ్ళి) గారి కొత్తచిత్రం 'పెళ్ళి మీద పెళ్ళి' కొత్తగా ఉంటుంది. ఇది విషాదాంత చిత్రం. చూచిన ప్రేక్షకులకు నవ్వులో కొంత ఆయిపోయిన పెగురూ వల్ల గాని, రమణమూర్తికి లభించిన పని వల్ల గాని సామాన్యకన్నీళ్లతో తడిసిపోయినా (తప్ప అని ఈ వాక్యం ఉద్దేశం కాదు) చివరకు ముక్కు పెద్దల కొండిపట్టుకు బలయిన ఇద్దరు అభాగ్య (ప్రేమికులమీద జాలిపడేందుకు చాలా సావకాశముంది. కథ పరిపాటైన బాగానే పొరబాటునసాగినా, మొదటిమీద

పెళ్ళి మీద పెళ్ళి

కథ ●
[illegible] ●
[illegible] ●
[illegible] ●
[illegible] ●


చెప్పదలచుకొన్న మాట మళ్ళీ ఓసారి సూటిగా గాఢంగా మనసుకు తగిలేలా చెప్పారు దర్శకుడూ. నటులు రమణమూర్తి, కృష్ణకుమారీను.

పెళ్ళిమీదపెళ్ళి చిత్రకథ (జే. కృష్ణమూర్తి), పాటమీద పాటగా పేర్చి, వాటికి అటూఇటూ కథముక్కలతో అతుకులు వేసుకుపోతున్నట్టు కనిపిస్తుంది ఆరంభంలో. ఉద్యోగ విజయాలు నాటకంలో పద్యాలల్లే గుప్పించారు పాటల్ని. సగంతరువాత కథకి పట్టుకుదిరి (అనక పాటలు లేవని కాదు) రక్తికడుతుంది. కథ పాతదేఅయినా అందులో మజిలీలూ పాతవే అయినా దర్శకుడు వాటిని కొత్తగా స్వచ్ఛంగా తీర్చిదిద్దారు. పరిభాష ప్రకారం 'చిన్న' నటులు అనిపించుకునే నటులు రమణమూర్తి, చలం, కృష్ణకుమారి, ఎ. వి. సుబ్బారావు జూనియర్ మొంద లైనవారు కూడా కొత్తగా కంటికి నదరుగా తీరుగా ప్రాణానికి హాయిగా ఉత్సాహకరంగా కనుపించారు. ఛాయాగ్రహణం కూడా వారిమీద అభిమానంతో వ్యవహరించి అందంగా చూపించింది. పనిలో పనిగా చల్లటి చక్కటిచెట్లు చేమలను కూడా చూపుతూ వైవిధ్యవంతంగా తిరిగింది.

పాటలకు రూపకల్పన, చిత్రీకరణపట్ల దర్శకుడు తీసుకున్న శ్రద్ధకు ఇవన్నీ తోడై ఆ భాగాలు ఇటీవలి తెలుగుచిత్రాలన్నిటినీ మించి రాణించాయి. ఆటపాటలన్నీ హాయిగా సాగినమీదట, అసలు కథకు వచ్చేసరికి చిత్రం మరో శ్రుతిని ఎత్తుకుంది. ఉద్వేగ సన్నివేశాలను కట్టుకు రావడంలో, అక్కడ ఆయా పాత్రలను నడపడంలో, మాట్లాడించడంలో కొంత ఎక్కువగా కట్టుదిట్టం చేసుకొన్నందువల్ల కొన్ని భాగాలు మాత్రం నిండుగా కనిపించవు.

ఆవిధంగా కొన్ని లోపాలు ఉన్నప్పటికీ, తెలుగుచిత్రాల స్వభావాన్ని బట్టి ఒకవిధంగా సాహసం అనిపించే అంశాలో చేపట్టిన కథనం మెచ్చుకోతగ్గది. కలవారింటి చిన్నవాడొకడు, ఆటపాటల ప్రకారం ఓ బీద పిల్లకు మనసిచ్చి ఆపైన ఆమె మెడ ఫిలిం వృథా చేసుకుండా, హీరోయి సేకదా అన్న ధీమాతో అర్జెంటుగా టాకీగా సంగతి చెప్పేస్తారు. ఆతరవాత కఠినంగా వచ్చి అడ్డుపడ్డ తండ్రిని అంతే మర్యాదగానూ ఎదిరించి, ఆ పిల్లని పెళ్ళిచేసుకుంటాడు. అయితేనేం నీటికీ నాటికీ సమాజాన్ని తిట్టిపోస్తూ, తండ్రి ఎదుట కొడుకు అనరాని మాటలన్నీ అనేస్తూ ఉంటాడు — డైలాగులు బాగున్నాయిగదా అని. అవన్నీ అనేస్తే తమిళ ప్రేక్షకులు చప్పట్లు కొట్టవచ్చుగాక. కాని సినిమా కథల్లో తండ్రులు — అందులో నూ ఎ. వి. సుబ్బారావు జూనియర్ మల్లే తండ్రి వేషం వర్గాగా అభినయించదలచుకొన్న యువకులు ఊరుకుంటారా? ఒక దెబ్బ వేస్తారు. హీరోకి నెత్తిమీద దెబ్బతగలగానే మూసిన ఏమయితే దర్శకుడూ ఊరుకుంటారా? ఊరుకోరు. రాంసెస్ హౌసు కాలంనుంచి దేశవాళీ చిత్రాలన్నిటికీ ఫేమసు అవుతున్న ఘటం — దెబ్బకి పిచ్చెత్తి మతిపోయేది — తక్షణం ప్రవేశపెడతారు. ఆపైన హీరో రమణమూర్తి ఏం మాట్లాడాడో ఏం చెయ్యతి కృష్ణమూర్తికే ఎరుక. పాటో కడదీ పాపాటో కడిది అన్న విలువైన ముక్క మాత్రం వాడిగా వేడిగా చెప్పాడు.

ఈవిధంగా పాతగాడిలో పడిపోయిన చిత్రాన్ని, పాతచిత్రాల పద్ధతిలో పల్లె పడుచు చిన్నపట్నంలో ధర్మ పెంకితో విడిచి మళ్ళీ చూపించిన చిత్రాన్ని ఒక్కమాటుగా ఉద్ధరించి, కుందేటి సుఖాలుమనిపించేలా చేసినది కృష్ణకుమారి మనోరమ— అని నిజమూ అనిపించిన ఆమె నటన,



వరలక్ష్మీ ఫిలింస్ వారి కొత్తచిత్రంలో జగ్గయ్య, జమున

బొంబాయి సినిమా లేఖ

బొంబాయిలో పెద్ద సినిమా తారలకు చుక్కెదురయేలా ఉంది. డిస్ట్రిబ్యూటర్లకూ, నిర్మాతలకూ కూడా పెద్ద తారలమీద మోజు విరిగి, చిన్న వారిమీద పెరుగుతోంది.

ఈమధ్యనే చాలా చిత్రాలు నష్టాలు తెచ్చాయని సినీ రంగప్రముఖులు లెక్కలు కట్టి తేల్చారు. అందులోనూ ఆయా చిత్రాలు వాటి వాటికి ఉండకూడనే ఆదాయం కన్నా పెద్ద రికార్డు పట్టి పెద్దరకాల మతాబాలు కాల్చాయని అన్నారు.

పెద్ద నటులూ పెట్టేలూ వగైరాలతో హిట్ కొట్టాయని చిత్రాలు చాలా దెబ్బతిన్నాయి. కాగా ఫిల్మిస్తాన్ చిత్రం 'దిల్ దేకే దేఖో' అధిక విజయంతో (అది జెమినీ వారి 'పైగాం' కన్న ఎక్కువ కలెక్షను పొందటం) దృశ్యాలనే మారుస్తున్నాయి. పోగా, అసలు పెద్ద తారలున్న చిత్రాలకు పెట్టుబళ్ళు పెట్టే బళ్ళు వచ్చినప్పటికి లాభం లేదట కంపెనీ కమ్మంటాం. పెద్ద నటులంటే చిత్రాలకు డబ్బురాదని సిద్ధాంతం లేవదీసి దాన్ని గోడకేసి మేకు కొట్టి నిలబెడుతున్నారట కొందరిదంతా మాపే.

పైగామ్ విజయం వల్ల తారల చిత్రాల నిర్మాతలకు కొంత ప్రాణం కుదుటపడి ధైర్యం కలిగినా, ఇప్పుడు చిన్న తారలతో కొద్ది ఖర్చుతో తీసే చిన్న చిత్రాలకే పలుకుబడి ఎక్కువగా ఉంది. రాజ్ కపూర్ చిత్రాలకు దొరకని డిస్ట్రిబ్యూషన్ రేట్లు ఈ రకం వాటికి చాలా వస్తున్నాయి. పైగామ్‌లో దిలీప్ తీసుకున్న డబ్బులో దిల్ దేకే చిత్రానికి షమ్మీకపూర్ తీసుకున్నది సగం కూడా ఉండదు. పైగామ్ నాయిక వైజయంతిమాలలో దిల్ దేకే నాయిక ఆశా పరేఖ్ సగం కూడా ఉండదు. అయినా సరే సగం చాలు అంటున్నారు డిస్ట్రిబ్యూటర్లు. ఉన్నంతలో సంగతి ఇది. ఉన్న డబ్బంతా ఒక్క చిత్రం మీదనే పెట్టి దాన్ని నమ్ముకుని మునగడం తేలడం తేల్చుకునే కన్న, నాలుగు చిన్న చిత్రాలకు నాలుగు చిన్న మొత్తాలిస్తే ఏ ఒకటో రెండో లాభించినా నాలుగింటి పై పెట్టిన డబ్బూ వస్తుంది గదా అన్న భావం సర్వత్రా వ్యాపించింది.

ఈ వ్యాపారపు లెక్కలు ప్రేక్షకులకు చిరాగ్గా ఉండవచ్చు. కాని. ఈ ధోరణులు



'నమ్మినబంటు' చిత్రంలో సావిత్రి

ఇలా మారటంవల్ల కొత్తవి వచ్చినా, చిన్న ఎత్తున చిత్రాలు తీస్తారు.

అప్పుడు బెంగతెచ్చుకునే కథల గురించి, కథనం గురించి మరింత శ్రమపడతారు. మంచి చిత్రాలు రావచ్చు.

కొన్నాళ్ళకన్నా, ఈ నాటి డిస్ట్రిబ్యూటర్ల

ఇంటిలో నిజమే అనిపించేలా ఉంది. మతి పోయిన భర్తను లాలించి, మెల్లగా చిన్న నాటి సినీ ప్రణయ సన్నివేశాలు, పాటలు గుర్తుకు తెచ్చి నవ్వుతూ ఏడుస్తూ భర్తకూడ మీద నిలబడి క్రమంగా తన లోకంలోకి తెచ్చుకొనే సన్నివేశంలో ఆమె అతి సహజంగా నటించింది.

రమణమూర్తి దారికే వస్తే, కథ అతి పొడుగుండా, అంతవరకూ హాయిగా కాపురం చేస్తున్న మిక్కిలినేని ఒక్క జాగ్రత్తకరమైన (ఏమాత్రం సమర్థనం కాని) పనితో కథని ఒక్క తోపుతోసి అపవాదు వేస్తాడు. ఆపైన మిగిన ప్రయాణాన్ని సత్యనారాయణమూర్తి కొంపదీస్తూ సంప్రదాయం పాటించి ఒక్క గావుకేకతోనే గుండె ఆగి చనిపోతాడు. ఇంతకన్నా, ఒక్కసారి ఆహ్వానించేకంటే మొండివేసుకుని జరిగి ఉంటే ప్రేక్షకులు బలిఅయి ఉండేవారని కీర్తి. ఇంచాలక, పౌరాణిక చిత్రాలు చూడా మనసు కేవాటికి ఏ లోపం లేకుండా, దాని పొడుగునా నిత్యులాపకరాలు. జీలుగు పాటు కూడా భారతీయ పతి పత్ని కెర్తన్నీ ఎంత్రాయింకీ పనిలా కట్టిపెంచారు. భార్య లా దారాలకు కేవారికి అదే పెద్ద గంట కనిపిస్తుంది. బాగానే ఉంది.


ఇందులో రేలంగి, రమణారెడ్డి ఎక్కడా అని వెతకనక్కరలేదు. కథలో అందంగా అతికిన ఒక్క సిపాయిను రాజబాబు కుమార్ (రమణా) చలం పర్వజన మనోహరంగా నటించాడు. అతిథిగా మీనాకుమారి ఆవే అమ్మాయిని ఆహ్లాదకరంగా పరిచయం చేశారు.

ఇలాంటా కొట్లాటలు ఉండివుండవు అని మీరనుకుంటే పొరబడినట్టే. నాయనగారికే మరోకసారియంలో ఏవిధానా తీసిపోని చేలా విలాసారికి ఆడ్చి ఈ చిత్రం నిడుగోలుగా తీశారు.

రమణమూర్తి ఇంతవరకూ నిర్వహించిన భూమికలలో ఇది ఎన్నతగ్గది. నటించడానికి విశాలమైన అవకాశమున్నది. అయినా కొన్ని పరిస్థితుల మీద తెలుగువాడికి తగని ఉపన్యాసాలు ఏర్పాటు చేసినందువల్ల, కొన్ని సందర్భాలలో పరిస్థితులు ఇంకొంత అసహజంగా ఉన్నాయని అతను పొరబడినందువల్ల ఒకటి రెండు సందర్భాలలో అతినిష్కృతి అద్భుతమైన ఫలితాల నివ్వలేదు. కాని మొత్తం మీద సమర్థమైన నటన ప్రదర్శించాడు. కొన్ని ముఖ్యమైన వేషాలలో తండ్రి పాత్ర రించి. తల్లి దగ్గర సెలవు తీసుకుపోతున్న వేళ కెరాకోకీపురాయింకు కూడా కష్టం చేసు ర్భలా నటించాడు. మితిమీరిన కృత్రిమత్వం నటిస్తే రమణమూర్తి తప్పక రాణిస్తాడని యీ చిత్రం తొలిసారి ఋజువుచేసి, ఒక కొత్త నటుడిని నిజంగా పరిచయం చేసింది. అలాగే మిక్కిలినేని రాధాకృష్ణమూర్తిని కూడా ముగ్గురిలో దుష్టదిపాత్రద్వారా సినీ ప్రేక్షకులకు గట్టిగా పరిచయం చేసింది యీ చిత్రమే అనుకుంటాను. కృష్ణమూర్తి ఆ కొత్త రచయితను కూడా ఈ చిత్రం మెచ్చుకుంది.

'పెళ్ళిమీద పెళ్ళి' పాటమీద పాట పేర్చికట్టిన చిత్రం. మాటతో పాటు పొట్టి వస్తుందిగా అన్నీ అందంగా హాయిగా చేశారు. వీటిలో "ఎన్నాళ్ళో వేచిన" కూడా మెచ్చుకోతగ్గది. సంగీత దర్శకులు రాజన్, నాగేంద్రలు పాటలని శ్రావ్యంగా వినిపించారు. శ్రీనివాస్, నాగేంద్రలు కలిసి పాడిన ఒకపాట, శ్రీనివాస్ సుశీలా కలిసి పాడినవి రెండూ బాగా బాగున్నాయి.

లోపాలు ఎన్ని కొట్టుకొనివచ్చినా ఈ మొత్తంమీద అనేక విధాల ఉన్న తగ్గ స్థాయిలో, కొత్తవాళ్ళతో తీసిన చిత్రం తప్పక చూడదగింది. ★



భరణీ చిత్రవారి 'మగవారి మాయలు'లో కృష్ణకుమారి, రాజారెడ్డి, హేమలత

బొంబాయి లేఖ

పూజాపడుతున్న చిత్రనిర్మాణ బృందాలు ముందుగా ఈ క్రింది విధంగా ఉంటున్నాయి.

హీరోలు: రాజేంద్రకుమార్, చంద్రశేఖర్, షమ్మికపూర్, అజిత్, బల్‌రాజ్ సాహ్నీలలో ఎవరైనా చాలు.

నాయికపాత్రకు - షకీలా, కుంకుం, నంద, సయీదాఖాన్, ఆశాపరేఖ్ లలో ఎవరైనా సరే.

పై కారణాలవల్ల జానీవాకర్ ఉండగల ప్రమాదం తక్కువ.

సంగీత దర్శకులు: మదన్‌మోహన్, చిత్రగుప్త, ఇక్బాల్ ఖురేషి, కల్యాణ్‌జీ ఆనంద్‌జీ, రవి, రోషన్.

దర్శకులు: నానుభాయ్‌వకీల్, నజీర్ హుసేన్, చందర్ సైగల్, కరుణేష్ ఠాకూర్, తారాహరీష్, హరిగోవింద్-సూరజ్ ప్రకాశ్.

పాటలు: ప్రేమ్‌ధావన్, మజ్రూ, రాజేంద్ర కిషన్.

శంకర్ జైకిషన్‌గాని బర్మన్‌గాని సంగీత దర్శకులైతే బాగుంటుందని ఉబలాట పడుతున్నా వారివల్ల చిత్రం భారీచిత్రాల స్థాయికి పెరిగి, మిగతా హంగులన్నిటికీ ఖర్చు పెరుగుతుందని భయపడుతున్నారు.

అలాగే, స్టార్ వాల్యూఉన్న హీరోతో కొత్తఅమ్మాయినో, 'భారీ హీరోయిన్'తో కొత్త చిన్నవాడినో జతచేయటం కూడా మంచిదే అంటున్నారు గాని ఎవరైనా సరే త్వరగా షూటింగ్‌కు కాల్‌షీట్లు ఇవ్వడం వేరేదురావడం ఉంటే వాటికి అనుగుణంగా చిత్రం త్వరగా ముగించడానికి తోడ్పడే వారు కావాలంటున్నారు.

ఇటన్నిటినీ మించి కొత్త నినాదం వస్తోంది: స్పష్టమైన, శుభ్రమైన కథ ఉండాలనీ; అది బాగా ఉండాలని. అప్పైన దానికి కట్టుదిట్టమైన సినిమా కథనం ఉండాలనీను. ★

చిత్రసమీక్ష:

40 రోజులు

సామర్థ్యం ఉన్న కె. ఎస్. సింగ్, నిషి వంటివారు ఎంత చాలా బాగులేని కథలో పడినా, ఎంతచిక్కటి బాక్సాఫీసు ప్రాముఖ్యత మున్న చిక్కడినా ఎంతబాగా నటించి ఎలా నెగ్గుకురాగలరో చూపడానికి వీలు ఉంటుందనిపిస్తుంది జ్యోతి ప్రొడక్షన్స్ వారి "40 డేస్" (నలభై రోజులు) ఇలాగే చూస్తే బాగుండదు కాబట్టి, దీనివాళ్ళు సినిమా కథలో రెండు మూడు విగతవాళ్ళ కథాఖండాలు, పుష్కలంగా డాన్సులూ మిళాయించి, ఆటలూ కొట్లాటలూ వగైరాలతో దీన్ని ముస్తాబు చేశారు. ఇదివినా మిగతా విధాల ఈ చిత్రం, నిర్మాత తేజ్ నాథ్ జారి 'షాహీ మేహమాన్' నాటినుండి తీసినవాటి కన్న వినూత్నం ఎక్కువగా కళ్ళు మిరుమిట్లు గొలిపే ప్రకాశించటం లేదు. "చలనచిత్ర కళలో కొత్తపంథాలు" అను వ్యాసము వ్రాయునపుడు ఈ చిత్రం పేరు ప్రస్తావనకు రాదు.

అయినా, కాలక్షేపం — ముఖ్యంగా సాహసకృత్యాలతో, కొట్లాటపాటలతో కూడినది, బాక్సింగ్ వగైరాలున్నది అంటే ఇష్టపడేవారికి ఇది కళాఖండం అని ధీమాగా చెప్పవచ్చు. ఇందులో ప్రేమ్‌నాథ్ ఒకధనికుడు. అతనిడబ్బు కాజెయ్యడానికని గూఢుడు కె. ఎస్. సింగ్ ఇంకో అమ్మాయితో కుట్రచేసి ఆ పిల్లతో పెళ్ళి జరిగేలా చూస్తాడు. తీరా పెళ్ళి అయ్యాక, ఆమె నిజంగా భర్తను ప్రేమిస్తుంది. అక్కడే కథ అడ్డదిడ్డమై అడవుల్లోకీ, జిప్సీ డాన్సుల సెట్లలోకీ, కౌంట్ ఆఫ్ మాంటి క్రిస్టో కథల్లోకీ, ఒక దెబ్బకు మతిపోయి రెండో దెబ్బకు మళ్ళీవచ్చే పురాతన సినిమా వైద్యంలోకీ సీకొడుచేసి తిరిగ తిరిగివస్తుంది. చివరికి హీరో ప్రేమనాథ్, కౌంట్ క్రిస్టో పద్ధతిలో మారువేషాన శత్రువులమధ్యనే వుంటూ వారిమీద పగతీర్చుకుని అది కడతేరేవేళకు దుష్టులందరినీ కాళ్ళు చేతులూ తన్ని కొల్ఫి దండిస్తాడు. భర్తకి అంతో ఇంతో ద్రోహం చేసిన ఆడపడుచు కాబట్టి, నిషి ప్రమాదవశాత్తు గుండు దెబ్బతిని మరణిస్తుంది. చివరికి మిగిలిందేమిటి? వెండితెరమీద చూడండి — కుతూహలంగా వుంటే

ఉన్నవారిలో దుష్టుడుగా కె. యస్. సింగ్, ప్రేమనాథ భార్యగా నిషి చాలా బాగా నటించారు. ప్రేమనాథ్ చిత్రం నచ్చినట్లు విహరించాడు. చివరకు మిగిలిన జిప్సీపిల్ల మన్మోహగా షకీలా అభినయించింది. ఆమెనృత్యాలు బాగున్నాయి. ఆమె అందంగానూ వుంది. జిప్సీపిల్లడుగా మారుతి అతిగాడి తిని షమ్మి దక్కనిహాస్యం సరఫరాచేశారు. ఈ చిత్రానికి బాబూల్ కూర్చిన సంగీతం చెవికి ఇంపుగా వుంది. ఒకటి రెండు పాటలకు తగుపాటిగా వాద్యాల వెనక దమ్ము లేదనిపించినా, అవీ వినడానికి బాగానే వున్నాయి.

మొత్తంమీద, బాక్సు వస్తువుల పెట్లో డబ్బులు చెక్కసిగాని, జామెట్రిబాక్సు కొనాలని లెక్కసరి గారు స్పెషల్ క్లాసు పెడుతున్నారనిచెప్పి "సదుపాయం" చేసుకుని మరీ చూసితీరవల్సిన సినిమా కాదు.

గమనిక: ఈ చిత్రానికి దర్శకుడు వున్నాడు. పేరు: ద్వారక ఖోస్లా. రచయిత కూడా వున్నాడు: నిర్మాత. —టచ్‌స్టోన్.

రామాయణంపై సాగుతున్న సంగ్రామాయణం

అందరూ కొత్తకథలు అంటారు — రాసే నిర్మాతలేడీ అన్నాడు సినీ కథారచయిత ఒకాయన బాధగా. లోకంలో — అంటే బొంబాయిలో, యూనిట్టంతటికీ — అసలు హీనపక్షం. నలుగురు పెద్దనిర్మాతలు—రామాయణంకథనే సినిమా తియ్యాలని పట్టుపట్టి మరోకథను చెవిన పెట్టడంలేదని ఆయన వాదం.

ఇంతవరకూ ఈ ఊహను కల్లడించిన నలుగురిలో మీకు జ్ఞాపకం ఉన్న పేరు విమల్ రాయ్; మీరు ఇటీవల విన్నపేరు హోమీవాడియా. బహుశా వినిఉండని మరోపేరు అనుపమ్‌చిత్ర, లేక మహేష్ కౌల్. మరొక్కపేరు కె. (మొగలీఅజాం) అసిఫ్!

విమల్ రామాయణం గురించి ఏనాటి నుంచి వింటున్నాం. అప్పటినుండీ అడపాదడపా విమల్ రాయ్ గారు పత్రికల్లో ప్రకటన చేసిగాని, సభలో చెప్పిగాని, ఆ కథవైపు ఎవరూ పోకుండా చూసుకుంటూ వస్తున్నారు. ఛందోబంధోబస్తులేని పద్ధతిలోనో అంత్యప్రాసలేనిపద్యంలోనో గాని సంభాషణలు వ్రాయించి రంగుల్లో తీస్తామంటూ వచ్చారు. ఇన్నాళ్ళయినా ఆయన ఆరంభించనందువల్ల, ఇన్నాళ్ళూ మర్యాదకి ఊరుకున్నవారు ఇక లాభం లేదనుకున్నారు. వారిలో మహేష్‌కౌల్ ఒకరు. ఆయనకూ, ముఖ్యంగా మోకర్తకూ ఇది చిరకాలవాంఛ. అసలు ఇందుకోసమే, ఇందుకు తగినట్లు అనుభవం ...

ఇతర దేశాల చలనచిత్రాల తీరుతెన్నులు

2. సోవియట్ రష్యా

సోవియట్ సామ్య ప్రతిపత్తి శాఖలలో సినిమాకొక ప్రత్యేక స్థానమున్నది. చలనచిత్రపరిశ్రమ అక్కడ అద్భుతమైన విజయాలు సాధించింది.

గడచిన అయిదేళ్ళలో సోవియట్ సినిమా పరిశ్రమ అతిత్వరితగతిని పురోగమించింది. సోవియట్ స్టూడియోలు ప్రతిఏటా నిర్మిస్తున్న చిత్రాల సంఖ్యను గూర్చి మొదట చెప్పాలి. 1958లో 130 కథాచిత్రాలు విడుదల అయ్యాయి. అది 1956లో 65 చిత్రాలను మాత్రమే విడుదల చేశాయంటే యీ రంగంలో జరిగిన ప్రగతి అవగతమవుతుంది. సోవియట్ దేశంలో రష్యేతర రిపబ్లిక్ లలో ఫిల్మ్ నిర్మాణ ప్రగతి మరీ ఎక్కువగా వున్నది. గత సంవత్సరం అవి 69 పెద్ద చిత్రాలను విడుదల చేశాయి. ఇప్పుడన్ని యూనియన్ రిపబ్లిక్ లలోనూ కథా చిత్రాలు తయారవుతున్నాయి. ఇటీవలి సంవత్సరాలలో చిన్న చిత్రాల నిర్మాణం కూడా బాగా ఎక్కువైంది. సోవియట్ చిత్రాలలో కళా సాంకేతిక స్థాయి కూడా బాగా పెంపొందాయని ఇటీవలి చిత్రాలు నిరూపించాయి.

స్వదేశంలోనూ విదేశాలలోనూ బహుళ ప్రజాదరణ చూరగొన్న అనేక కొత్త చిత్రాలను సోవియట్ సినిమా పరిశ్రమ నిర్మించింది.

అక్టోబరు విప్లవ 40వ వార్షికోత్సవం జరిగిన ఏడాది లెనిన్ గురించిన అనేక చారిత్రక విప్లవాత్మక చిత్రాలనూ ("ఉల్యనోవ్ కుటుంబం", "లెనిన్ కథలు") సామ్యవాద నిర్మాణ తొలిసంవత్సరాల గురించిన "కమ్యూనిస్టు" అనే చిత్రమూ, 1905 రష్యన్ విప్లవం గురించి తెలియజేసే "ప్రొలోగ్" "అక్క చెల్లెళ్ళు", "1918వ సంవత్సరం" "నలభైఒకటి" ఇతర చిత్రాలనూ ప్రేక్షకులు చూశారు. క్వయట్ ఫ్లోస్-ది డాన్ వాటిలో చాల ముఖ్యమైనది. షోలొఖోవ్ నవల ఆధారంగా తీసిన చిత్రమిది.

వాస్తవికతను చిత్రించడం, వర్తమాన సమస్యలను ప్రతిబింబించడం — యిటీవలి

తీయగానే, అనుపమ్ (తిలక్) చిత్రఅనే కంపెనీ రంగుల్లో చిత్రాలు తీస్తున్నామని చాటుతున్నారు. రామాయణాన్ని రంగులలో తీస్తామనీ వీరూ అంటున్నారు. అని సన్నాహాలూ చేస్తున్నారు.

పౌరాణికచిత్రాలను చిటికెలమీద తీసే హోమీవాడియా కూడా అమూచే అని అందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అదీ పోటీ తగుల సంగతి!

పోతే, ఎన్నిమాట్లో మనకు తెలియనంత పెద్దఖర్చుతో ఎన్నోళ్ళ శ్రమపడి మొగల్ ఆజం తీసిన కె. ఆసిఫ్ కూడా, అది విడుదల కాగానే రామాయణాన్ని అంతకన్న పెద్దఎత్తున, రంగులలోనే తీస్తామంటున్నారు!

తెలిసినంతలో ఒక్కమాట చెప్పుకోవాలి. ఇటీవలో విమల్ రాయ్ కి రామాయణంపట్ల మోజుతప్ప గురితెలిసిన అభిజ్ఞులు (లేక అయినంతే గిట్టనివాళ్ళు) అన్నారు; ఆసిఫ్ వాడియాలు అవ్యమతిస్థులు అన్నారు. కాగా రచయిత ముఖ్ గామీకన్యకు "యూకారుకు" కథలమీద కొంత ఫిల్మ్ కథాని యూలు అల్లుకుపోవడం సరదా అయినట్లు కనిపించినా అయనకు రామాయణంమీద చాలా గౌరవం దర్శకుడు మహేష్ కౌల్ తులసీ రామాయణం మీద మంచిపరిశ్రమ చేశారు దానిపై బాగా ఉపన్యాసాలు ఇచ్చారు. పరిశోధన జరిపారు.

ఈ విధంగా వీరిలో ఎవరెంతు కర్తలు అంటూ కొన్ని వర్గాలవారు తీర్మానించుకుంటున్నా, మహేష్ కౌల్ మాత్రం విలక్షణమైన మాట అన్నారు "ఒకరు తీయరాదని ఎందుకనాలి! ఎవరి అభిరుచుల్ని బట్టి వారు తీస్తారు. ఎందరు తీసే అంత మంచిది. విస్తృతమైన వెన్నుగాక. లోగా ఇందరు ఇన్నిసార్లు రాముణ్ణి తలచుకుంటే శ్రేయమూ—"

—పురిపార్థసారథి.

★

సరికొత్త నాయకు

గోవింద్ రాజా రాస్

ఈ బొమ్మలో అబ్బాయిపేరు గోవింద్ రాజారాస్. మన దేశం పిల్లాడు. వాళ్ళనాన్న లండన్ లోని బ్రిటిష్ హైకమిషన్ కార్యాలయంలో ఉద్యోగం చేస్తున్నారు. ఆర్థర్ రాంక్ సంస్థ నిర్మించిన ఈస్ట్మన్ కలర్ సినిమాస్కోప్ చిత్రం 'నార్త్ వెస్ట్ ఫ్రాంటియర్'లో గోవింద్ రాస్ ఒక భారతీయ రాకుమారుని వేషం వేశాడు. దీనికి ఐదేళ్ళ పిల్లడు—ముద్దొచ్చేవాడు కావాలని రాంక్ సంస్థ ప్రకటించి అన్వేషణ ప్రారంభించింది. మిత్రుల సలహామీద, హైకమిషన్ లో ఉద్యోగి రాజారాస్ తన పెద్దకుమారుడు ప్రకాష్ ను పంపాడు. అతనిలాగే 40 మంది బాలకులు అక్కడికి వెళ్లారు. రెండవసారి టెస్ట్ కోసం ప్రకాష్ వెళ్తున్నప్పుడు అతని తమ్ముడు గోవింద్ కూడా వెళ్ళాడు. అక్కడ ప్రొడ్యూసర్ మార్సెల్ హెల్మన్, డైరెక్టర్ జె. లీ థాంప్సన్ ఇతన్ని చూడగానే మిగతావారిని ఇంటికి పంపివేశారు.

తరవాత చిత్రనిర్మాణం పూర్తిఅయ్యేలోగా గోవింద్ పెద్దబ్రిటిష్ తారలందరితోనే చెలికాడు. లారెన్ బెకాల్ అతనికి 'రెండో బాబూ' అని పేరుపెట్టి ముద్దుగా చూసుకునేది. బ్రిటిష్ నటుడు కెన్నెత్ మూర్ గోవిందును ఒళ్ళోకూర్చోబెట్టుకుని తన చిన్నప్పటి కథలు చెప్పి, అతని ఇప్పటి కథలు విని కాలక్షేపం చేసేవాడు. 'నార్త్ వెస్ట్ ఫ్రాంటియర్'లో పాల్గొన్న మరొక భారతీయ నటుడు ఐ. ఎస్. జోహార్.





నాజ్ ప్రొడక్షన్సువారి 'మహాలక్ష్మి మహిమ'లో
మన్హార్ దేశాయ్, నిరూపరాయ్.

ఇతరదేశాల చలనచిత్రాలు

చిత్రాల విశిష్టత. వీటిలో "సాగరగీతం," "ఎత్తు", "అది ఇలా మొదలయింది" అనే చిత్రాలు సోవియట్ దేశంలో సామ్యవాద నిర్మాణ స్థాయినిగురించీ, యీ నిర్మాణంలో పాల్గొంటున్న ప్రజలగురించీ తెలియజేస్తున్నాయి.

అంతర్జాతీయ పరిగణన

సోవియట్ చలనచిత్రాలు అంతర్జాతీయ పరిగణను పొందాయి. వివిధ దేశాలలో ప్రతి ఏటా సోవియట్ చలనచిత్రవారోత్సవాలు జరుగుతున్నాయి, అంతర్జాతీయ చలన చిత్రోత్సవాలలో బహుమతులు సంపాదిస్తున్నాయి. 1958లో జరిగిన కాన్స ఉత్సవంలో "ది క్రేన్స్ ఆర్ ఫ్లయింగ్" (ఆంధ్రపత్రిక, జూలై 16) అనే చిత్రానికి ప్రథమ బహుమతి లభించింది. బ్రుస్సెల్స ఉత్సవంలో 'ది హౌస్ ఐ లివ్' అనే చిత్రానికి కార్లోవివారీ ఉత్సవంలో '...డాన్' చిత్రానికి బహుమతులు వచ్చాయి. ప్రపంచ యువజన విద్యార్థి ఉత్సవాలలో అనేక చిత్రాలకు బహుమతులు వచ్చాయి.

1955-1958 మధ్యలో సినిమా ప్రదర్శన కేంద్రాల సంఖ్య 59,800 నుండి 77000 వరకూ పెరిగింది. అంటే దాదాపు 80 శాతమన్నమాట. 90,000 మంది కూర్చునేందుకు స్థలముండే కొత్త సినిమా మందిరాలూ 5 లక్షల మందికి స్థలముండే బహిరంగ సినీమా ప్రదర్శన కేంద్రాలు నిర్మించబడ్డాయి. గ్రామీణ ప్రాంతాలలోనూ, సమిష్టి క్షేత్రాల క్లబ్బు భవనాలలోనూ, ఫాక్టరీ కార్మికవాడలలోనూ ఎక్కువగా కొత్త ప్రదర్శన కేంద్రాలు నెలకొల్పబడ్డాయి. ఏడాదికి సగటున సినీమాలు చూసేవారి సంఖ్యకూ మొత్తం జనాభా సంఖ్యకూ నిష్పత్తి అత్యధికంగావున్న దేశాలలో సోవియట్ దేశ మొకటి.

1965 నాటికి దేశంలో మొత్తం సినిమ ప్రదర్శన కేంద్రాల సంఖ్య 1,10,000 నుండి 1,15,000 లకు పెరుగుతుంది, వీటిలో 95000 గ్రామీణ ప్రాంతాలలోవుంటాయి. అంటే ప్రతి గ్రామంలోనూ, ప్రతి సమిష్టి క్షేత్రంలోనూ, ప్రభుత్వ క్షేత్రంలో ప్రజలు సినీమాలు చూడగలుగుతారన్నమాట.

1965లో సినీమాలకు వచ్చేవారి సంఖ్య 500 కోట్లు అవుతుంది. అంటే 1958 లో కంటె 150 కోట్లు ఎక్కువన్నమాట. నిర్మించబడే చిత్రాలసంఖ్యకూడా బాగా ఎక్కువవుతుంది. 1965లో 204 పూర్తి నిడివి చిత్రాలు నిర్మించబడతాయి. రాబోవు పదేళ్లలో సోవియట్ స్టూడియోలు మొత్తం 972 ఫీచర్ చిత్రాలను నిర్మిస్తాయి.

1958 లో శాస్త్రవిజ్ఞానం మొదలైన వాటిపై తీసిన చిన్న చిత్రాలు 459; వార్తా చిత్రాలు 1218. 1965లో చిన్న చిత్రాలు 800, వార్తా చిత్రాలు 1550 నిర్మిస్తారు.

వైడ్‌స్క్రీన్, సినీరమా యింకా బాగా అభివృద్ధి చేయబడతాయి. సినీరమా కంటె ఉన్నత దశకు చెందిన టాడ్-ఎ. ఓ. పద్ధతి కూడా వృద్ధిచేయబడుతుంది. ★

—ఎస్. కాఫ్తనోవ్,
(సోవియట్ సాంస్కృతికశాఖ ఉపమంత్రి)



శ్రీ రామా ఫిలింస్‌వారి 'భక్త అంబరీష'లో రాజశ్రీ.

వార్తావరణం

(65 వ పేజీ తరువాయి)

వెలు లక్షా ఎనభై వేలంటే, 57 లో అది 8 లక్షల 60 వేలు అయింది. ఈనాడు ఒక పెద్దచిత్రానికి పెద్దతారలు కావాలంటే 4 లక్షల 80 వేలలో సర్దుకోవచ్చునట్లు వారం దరీ మంచిచేసుకు-మంచివేషా లున్నాయని ఆశచూపిస్తే...

లాభాలు

తెలుగుచిత్ర పరిశ్రమ కూడా ఏమంత అద్భుతంగా, పట్టపగ్గాలేకుండా, దాచుకుందిని చోటు చాలనంతగా, దిక్కుతగిలేటంతగా డబ్బు గడించటం లేదు.

చాలా చిత్రాలు సుమారుగా నడిచాయి కొన్ని పెట్టిన డబ్బుమీద వడ్డీ అనిపించే టంతగానే గిట్టుబాటయ్యాయి. కొన్ని బాగా డబ్బులిచ్చాయి ఉన్నంతలో చెప్పుకోతగ్గ ఆర్థిక విజయం సాధించినవి ఈ ఏడాది మొత్తంమీదమాటే అన్నపూర్ణావారిమూడో చిత్రం 'మాంగల్య బలం', పి. ఎ. పి. వారు అనేక అనివార్య కారణాలను, ప్రతికూల పవనాలనూ తట్టుకోనిఓరిమితో మూడేళ్లు నిలబడి శ్రమపడి తీసిన 'ఇల్లరికం', రాజ్యశ్రీవారు మూడు నెలలలో తీసిన 'శభాష్ రాముడు'

* * *

ఈ రోజున, ఈ స్థితిగతులు పరిశీలిస్తున్న నిర్మాతలు చిత్రం తీయడం అంటే భయపడుతున్నారు. డబ్బు చాలినంతవున్నా ధైర్యం చాలటంలేదు ఆ రెండూ కూడ దీసుకు పని ఆరంభించినా పెద్ద నటులందరినీ ఒక ఖరీదికి తెచ్చేసరికి ప్రాణం చాలా పోంది. వచ్చే ఆగస్టు 28-న హీరో హీరోయిను, విలను, రేలంగి, పెరుమాళ్ళు ఉండగల స్థానాలను తెలుసుకొని వారందరితో మాట్లాడి మహోపధి నిర్వచనం రాజకీయాలలో అగ్రనాయకుల సభను తలదన్నేలా ఉంది ఈ లెక్కలు కట్టేవారిని ఈ హాయ్యర్ మాథమాటిక్స్ వేదాంతంలోకి తీసుకెళ్లా వున్నాయి ..

ఇటువంటి పరిస్థితులలో తారలు కంగారుగా వచ్చి అప్రమితంగా పనిచేస్తారని తెలిసి కూడా, "కథకు మామిషు" మీద శ్రద్ధ చూడం లేదు చాలామంది నిర్మాతలు ఇంత గంద్రగోళంలోను బాధించే అంశం ఇది.

* * *

పరిశ్రమస్థితి ఒకవిధంగా దిగులుగా కోడం కం స్టుడియోలలో నిరుత్సాహకరంగా న్నా కొత్తచిత్రాల, కొత్తనిర్మాతల సంరంభం ఇటీవల పుంజుకొంది. పేరుగల పెద్దసంస్థలూ కొత్తచిత్రాలకు సన్నాహాలు ఆరంభించాయి.

గతసంవత్సరం హిందీ "సువర్ణసుందరి", కూ. మూఢం తమిళంలో "పట్టంటి ఆమ్మాయి" చిత్రాల నిర్మాణంతో తెరిపి లేకుండా పనిచేసిన అంజలీపిక్చర్సువారు, నవంబరు 26 న కొత్తచిత్రం (అరవది) ఆరంభించారు. ఈసారిసాంఘిక చిత్రం. ప్రస్తుతం తెలుగులోనే తీస్తున్నారు. నిర్మాత, సంగీత దర్శకుడుఅయిన ఆదినారాయణరావే దీనికి కథ వ్రాశారు. మాటలు ఆత్రేయ, పాటలు సముద్రాల రాఘవాచార్య వ్రాస్తున్నారు.

తొలిరోజున, సముద్రాల వ్రాసిన ప్రార్థన గీతం రికార్డ్ చేశారు. ఘంటసాల, సుశీల, సరోజిని, కమల, శశికళ ఈపాట పాడారు. ఈ చిత్రానికి వేదాంతం రాఘవయ్య దర్శకుడు.



విక్రమ్ ప్రొడక్షన్సువారి "మహిసాసురమర్దని"లో రాజకుమార్

శ్రీ రామకృష్ణఫిలింస్ అనే కొత్తసంస్థ కూడా వారి తొలిచిత్రాన్ని పాట రికార్డింగ్ తోనే ఆరంభించింది.

ఈచిత్రానికి 'ఇల్లరికం' చిత్ర కథారచయిత సదాశివబ్రహ్మంగారు కథ, మాటలు, పాటలు వ్రాస్తున్నారు మొదటిపాట రికార్డింగ్ నవంబరు 20 న భరణిలో జరిగింది. సంగీతదర్శకుడు టి. వి. రాజు. సుశీల పాడింది

ఈచిత్రంలో ఎన్. టి. రామారావు ముఖ్యపాత్ర నిర్వహిస్తారు. దర్శకుడు మధుసూదనరావు (సతీతులసి).

జగపతి పిక్చర్స్ వారి తొలిచిత్రంకూడా మధుసూదనరావు దర్శకత్వాన తయారవుతోంది. రెండు సెట్లపై పనిచేసి నాలుగు రీళ్ళు తీశారు. ఆరుపాటలు రికార్డుచేశారు. జగ్గయ్య, రేలంగి, సూర్యడి, రమణారెడ్డి, ముక్కామల, డా॥ శివరామకృష్ణయ్య, సీతారాం, మాస్టర్ సత్యం, జమున, గిరిజ, ఛాయాదేవి, ఋష్యేంద్రమణి పాల్గొంటున్నారు.

కథ సదాశివబ్రహ్మం, ఆరుద్ర రూపొందించారు. మాటలు ఆరుద్ర, సదాశివబ్రహ్మం, పాటలు ఆరుద్ర వ్రాస్తున్నారు. సంగీతదర్శకుడు సుసర్ల దక్షిణామూర్తి.

హైమవతీ ఫిలింస్ వారు 'దేవయాని' చిత్రం నిర్మాణానికి సన్నాహాలు చేస్తున్నారు.

కళ్యాణి (అక్కచెల్లెళ్ళు) పిక్చర్సువారు తమ రెండవ చిత్రం (జానపదం) పేరు 'చందమామ రావే జాబిల్లిరావే' అనేది, "గంధర్వ సుందరి"గా మార్చారు. ఇందులో జమున, రమణమూర్తి, రమణారెడ్డి, ఇ. వి. సరోజ, పండరీబాయి, మిక్కిలినేని, బాలకృష్ణ మొదలగువారు పాల్గొంటున్నారు.

ఆ మధ్యనొకనాడు, ఒక నిర్మాత "రేణుక" చిత్రవార్తవిని, (కె. ఎస్.) ప్రకాశరావు పౌరాణికం తీస్తున్నారా అని ఆశ్చర్యపోయివచ్చి నమ్మక, పకపక నవ్వి "ఇంకానయం, రైటరు నరసరాజు గారన్నారు కాగు" అన్నాడు. "అంటాను, నరసరాజు గారే రచయిత" అన్నారు ప్రకాశరావు నవ్వకుండా తొణకకుండా.

దర్శక రచయితలు కె. ఎస్. (ద్రోహి, దీక్ష) ప్రకాశరావు, డి. వి. నరసరాజు పౌరాణికం తీయడానికిదే తొలిసారి. అందువల్ల చాలమంది ఈ చిత్రం కోసం ఎదురుచూస్తున్నారు వీరంతా, ఫిబ్రవరి దాకా ఈ మోజులో ఉండవచ్చు. చిత్రం ఇంచుమించు పూర్తి కావచ్చింది. సమర్థులైన నటులలో శ్రద్ధగా తీర్చి దిద్దుతున్నారు.

చిలకమర్తి కవుల వేషాలు కూడా (సినిమాలలో దేవతల ప్రాధాన్యం దివలోకపు మోడాలమబడి ఉండేదు) వారికి కథలో ఉన్న ప్రాధాన్యాన్ని బట్టి అందంగా తీరుగా ఉండే వారిచేత వేయించి అన్నీ అందంగా ఉండేలా చూచుకుంటున్నారు. అందువల్ల ఈ చిత్రంలో చాలమంది పెద్ద తారలు అతిథులుగా కనిపిస్తారు.

ప్రకాశరావుగారి దర్శకత్వాన చేతినా వారు తీస్తున్న సాంఘిక చిత్రం "సుఖో పెళ్ళి" కూడా పూర్తి కావచ్చింది. ఇంక పది కాల్ షీట్ల పని ఉంటుందని నిర్మాత ఎస్. వెంకటేశ్వరరావు చెప్పారు. కృష్ణకుమారి, బాలయ్య, రమణమూర్తి, రమణారెడ్డి, మిక్కిలినేని, చదలవాడ, పేరుమాళ్లు, సూర్యకళ, శోభ, నిర్మల నటిస్తున్నారు. కథ, మాటలు, పాటలూ అనిసెట్టి, సంగీతం రమేష్ నాయుడు రచియించారు. ఇది కూడా ఫిబ్రవరి ప్రాంతాలలోనే రావచ్చు. ★

ఉత్తరాలు

(3-వ పేజీ తరువాయి)

ఉన్నాము. ఇలాగే ఆంధ్ర సాహిత్యకళలకు పాటుపడిన వారినిగూడా పరిచయం చేయగలరని ఆశిస్తున్నాను.

—బి. రాఘవేంద్రరావు, బెంగుళూరు.

* * *

మీరు ఆంధ్ర వారపత్రికలో తెలుగు వెలుగులు అన్న శీర్షికతో మనకు నాయకులు, ముఖ్యులు అయిన పెద్దల జీవితవిశేషాలను ప్రచురిస్తున్నందుకు చాలా సంతోషం. ఎందుకంటే వారినిగురించి తెలియనివారికి యీ విధంగానైనా తెలుసుకొనుటకు వీలుకలుగుతున్నది. కాని యీ విధంగానే విడువకుండా మన పెద్దలనుగురించి వ్రాస్తారని నమ్ముతున్నాను. అయితే మీరు అరపేజీలోనే ముగిస్తున్నారు. అలాకాకుండా యింకా కొంచెము విపులంగా కనీసం ఒక పేజీఅయినా వుంటే బాగుంటుందని నా కోరిక.

కొత్త రఘురామయ్య, సంగంజాగర్లమూడి.

* * *

చిత్రకారుల స్థితి

28-10-59 వారపత్రికలో "నేటి యువ చిత్రకారుల స్థితి" అను వ్యాసము చదివాను.

నేను సంగీత సాహిత్యములకు గల ప్రచారము, ఆదరణ చిత్రకళకు లేకపోవటం శోచనీయం. ఇందుకు కారణం చిత్రకారుల సంకుచిత స్వార్థభావమే అని రచయిత గుర్తించి, యథార్థమును బయలు పరిచినందుకు సంతోషం. ఏతత్ కళాభ్యున్నతికి వీరుచేసిన సూచనలు మిక్కిలి ఆమోదయోగ్యమైనవి. లలితకళా ఎకాడమీవారి ఆర్థిక సహాయముతో రాష్ట్రస్థాయిలో చిత్రకళా పరిషత్తులను స్థాపించి, కళాభ్యున్నతికి కృషి సల్పుటకు ఇది ఒక మంచి తరుణం. కళాభిమానులు కళాపిపాసులు వాడవాడన ఎందరెందరో గలరు. కాని పర్యాప్త ప్రచార లోపమువే ప్రస్తుత కళాకారులు పూరించ వలసియున్నది. కనుక సమర్థులైన చిత్రకళా విమర్శకులు పూనుకొని దేశంలోవున్న వివిధ చిత్రకారులను గూర్చి వారివారి ప్రత్యేకతలనుగూర్చి వివరంగా వ్రాసి, తెలుగు ప్రజల కళాభిలాషను యినుమడింపచేస్తే బావుంటుంది.

—యస్. సత్యనారాయణాచార్య, కేకూరు.

* * *

"నేటి యువ చిత్రకారుల స్థితిగతు"లను గూర్చి శ్రీ ఎస్. వి. రామారావుగారు చక్కగా విమర్శించారు. ఈరోజుల్లో చిత్రకారులని పేరు పేరుగా కెక్కితేనే తప్ప అతనిలోని నైపుణ్యము సామాన్యప్రజలకూ, కళావిమర్శకులకూ విపులంగా తెలిసే విధానం మరొకటిలేదు. దీనికి ఆంధ్రవారపత్రిక కనక పూనుకుంటే చాలా సంతోషం.

అయితే చిత్రకళ నభ్యసించి గతిలేక మరో వృత్తి చేసుకుంటూన్న మన ఆంధ్ర చిత్రకారుల్ని ఉద్ధరించాలంటే, రమారావుగారన్నట్లు మనచిత్రకారుల ఒరిజినల్ పెయింటింగ్సుని కనీసం ఒక్కొక్కటేనా అమ్మించేటట్లు చూడాలి. ఈవిషయంలో కొంత పలుకుబడిగల పెద్దల సహకారం అవసరం.

—రామం, హైదరాబాదు.

* * *

వనితాలోకం

"సంసారంలో సహకారం" చాలా బాగుంది. అది వ్రాసిన గౌరిగారికి నా ధన్యవాదములు. వారు విమర్శించిన కుటుంబం లాటివి మనదేశములో చాలా తక్కువ అని నా అభిప్రాయము. అయినను చాలా బాగా వ్రాశారు.

—ఆర్. క్రిష్ణమూర్తి, (కుప్పం.) ★

* * *

"పెండ్లి చూపులు" వ్యాసంలోని లలితాదేవిగారి ఉద్దేశ్యాలతో నేను పూర్తిగా ఏకీభవించలేకపోతున్నాను. వంటవాయ్య దగ్గరకు వెళ్ళే ఆడవారికి చదువు సంగీతం యెందుకు ఉపయోగిస్తాయి? అని వారంటారు. ఉద్యోగంకోసమే చదువని, గానసభలు చెయ్యడానికి సంగీతం అని వంటవాయ్య దగ్గర కెళ్ళే స్త్రీలకి చదువూ సంగీతం అక్కర్లేదనిగాని, చదువూ సంగీతం వచ్చినవారు వంటవాయ్య దగ్గర కెళ్ళకూడదనిగాని వారు భావించడం చాలా విచారకరమైన విషయం. మరుటి వ్రాతపై రచయిత్రికుంటే నమ్మకం జాతకాలపైనే కాదు తల్లిదండ్రుల కూడా ఉంటుందని ఆమె ఎందు కూహించలేదో? ఒక అమ్మాయి యొక్క అందచందాలూ చదువు సంధ్యల విషయం అబ్బాయికుండే అభిప్రాయాలు వ్యర్థమైనవని ఆమె గ్రహించి మీదట వ్యాసం వ్రాస్తే చాలా బాగుండును.

కె. సీతారామమూర్తి,
(వీరఘట్టం, శ్రీకాకుళంజిల్లా)

రాజధాని కబుర్లు

(4 వ పేజీ తరువాయి)

...లో, మనస్సులో ఉన్న అపవిత్ర భావాన్నీ ప్రక్షాళితమై పోయినట్టుంటుంది. అరిస్టాటిల్ 'కథార్సిస్' సిద్ధాంతంలో హఠాత్తుగా నమ్మకం కలుగుతుంది. కృష్ణశాస్త్రి 'ఆవేదన'కి ఆపాదించే శక్తి వెనుక సత్యం సాక్షాత్కరిస్తుంది.

ఈ వారం ఆంధ్ర బాలానంద సంఘం ఆధ్వర్యాన ఆంధ్ర యువతీ మండలిలో కార్యక్రమాలు రెండు రోజులు జరిగాయి. 'పుత్తడిబొమ్మ పూర్ణమ్మ' ఈ కార్యక్రమాల్లో ఒకటి. ఖయ్యాం రాగాలాలికిస్తూ మంచ పేసాలు విరజిమ్ముతూ తిరుగుతుండగానే, కాట్లో ఒకకాలు పెట్టుకు కూచున్న ముసలాడికి భార్యఐన పూర్ణమ్మపాత్ర కుమారి మ్యాకపాటి మీరాబెన్ మనోహరంగా నటించింది. ముసలితండ్రిగా కుమారి సుందరి కూడా చక్కగానే నటించింది. ఆ కార్యక్రమంలో పాల్గొన్న గాయకులు శ్రీధర్, ఐసోల సూర్యప్రకాష్, మదన్, కుమారికలు కె. కుసుమ, పి. వి. కామేశ్వరి, ఆర్. భారతి, రాజేశ్వరి, గిరిజ, కళ్యాణి.

ప్రేక్షకుల నార్షించిన మిగిలిన కార్యక్రమాలలో కుమారి డి. కృష్ణకుమారి నృత్యం ఒకటి. ఈ చిన్న పిల్ల 'మా యింటి మహాలక్ష్మి' చిత్రంలో 'జమున' కొడుకుగా నటించిన విషయం ఆ చిత్రం చూసిన ప్రేక్షకులకు తెలుసు. మరో ఆకర్షణీయమైన అంశం కుమారి అఖిలేశ్వరి నృత్య ప్రదర్శనం. కుమారికలు వాణి, విజయ, ఉమాబాల, ప్రమీలారాణి, జి. లలిత, వారిజ, కరుణ, కృష్ణవేణి, రమ, అఖిలేశ్వరి భూలోక స్వర్గం చూపించారు. అశోక్, ప్రకాష్, రామకృష్ణ ముగ్గురూ కలిసి రకరకాల వేషకుర్రాళ్లని ప్రేక్షకులను హడలగొట్టారు. అశోక్ ఐసోలా భారతి ప్రకాష్, సుబ్బారావు బాపూజీ, నరహరి కలిసి "నువ్వా? నేనా?" అన్నారు. కుమారికలు కామేశ్వరి, విజయ, గిరిజ యుగళం, రాజేశ్వరి, సరళ కలిసి చక్కటి చిన్నని 'వెన్నెలవాడ'లు పరిచారు. లలిత బాబూజీ చంగల్వ 'పాటిబావ-చిటిమరదలు' నాటిక వేశారు. రాణి, బృంద (మంత్రి తిమ్మారెడ్డి కుమార్తెలు) రాయిస్ మారి, కామేశ్వరి కుసుమ, లక్ష్మీద్వయం రాజేశ్వరి ద్వయం, గిరిజ, మురళి, చలపతి శ్రీధర్, మధుసూధన్ కలిసి 'బొమ్మల పెళ్ళి'కృ... ...రు. ఇంకా ఇంకా చి॥ ఉమ, ...విజయకుమారి నృత్యప్రదర్శనలు చేశారు. ప్రకాశ్ (గురువు) సుబ్బారావు సుబ్రహ్మణ్యం (శిష్యులు) కలిసివేసిన 'పట్టుదల' నాటిక ఒకటి చెప్పుకోతగ్గది. బాగా నర్తించింది ప్రేక్షకులని. మంత్రి తిమ్మారెడ్డి పిల్లల్ని ఆశీర్వదించారు.

* * *

'హైకోర్టు బయస్కోపు'

1958 వ సంవత్సరం ఏప్రిల్ 30 వ తేదీ రాత్రి ఖమ్మంజిల్లా మాటూరు గ్రామంలో ఎలమంద అనే వ్యక్తిని పొలంలో గడ్డికి నిప్పు అంటించాడనే అనుమానంపై కొంతమంది వ్యక్తులుచేరి కాలుతున్న గడ్డికుప్పలో పడేసి చంపేశారు. ముందు కాళ్లూచేతులు వెనక్కి విరిచి కట్టేశారు. అతడు మూడుసార్లు జారి క్రిందపడితే, మంచినీళ్లు అడిగితే అసభ్యంగా సమాధానం ఇచ్చారు. నాలుగోసారి కాలుతూన్న గడ్డివేరే తీసి, అతన్ని దానిపైన పడుకోపెట్టారు.

తెలుగుకళం ఇంతమొత్యకౌర్యప్పు భారత దేశంలో ఉందో, మధ్యయుగం నాటి యూరపులో ఉందో ఊహించుకోండి.

హైకోర్టులో న్యాయమూర్తులు శ్రీ భీమశంకరం, శ్రీ కృష్ణారావుగార్లు మాదిశెట్టి రామకృష్ణయ్య అనే అతనికి ఉరిశిక్ష ఖాయం చేసి, మరి ఐదుగురికి యావజ్జీవ కారాగార వాసశిక్ష ఖాయం చేశారు ఈ సందర్భంలో.

* * *

ఒకే నియోజక వర్గంలో రెండు స్థానాలున్నప్పుడు, ఆ రెండు ఎన్నికలు ఒకే ఎన్నికగా నిశ్చయించాలని న్యాయమూర్తులు మనోహర్ ప్రసాద్, శ్రీనివాసాచారి తీర్పు చెప్పారు.

* * *

1957లో సికిందరాబాద్ కేంటన్మెంటు బోర్డు ఎన్నికలు జరిగాయి. రిజర్వుడు స్థానానికి ఉన్న ముగ్గురు అభ్యర్థుల్లో ఒకరు విరమించుకున్నారు. మరొక అభ్యర్థిపత్రం తిరస్కరించబడింది. అక్టోబర్ 16 న మూడో అభ్యర్థి ఎన్నికైనట్టు ప్రకటించబడింది. నవంబర్ 22 వ తేదీన సికింద్రాబాదు జిల్లా జడ్జి ఈ ఎన్నిక చెల్లదని తీర్పు చెప్పారు. నవంబర్ 29 వ తేదీన సాధారణ స్థానానికి ఎన్నిక జరిగింది. హమ్‌లాల్ అనే ఆయన ఎన్నికైనారు.

రిజర్వుడు స్థానంలో ధ్రువపత్రం తిరస్కరణ చెల్లనప్పుడు, సాధారణ స్థానానికి జరిగిన ఎన్నిక కూడా చెల్లదని ఇప్పుడు హైకోర్టు ధ్రువపరచింది.

ఈ తీర్పువల్ల ఎన్నికల్లో అభ్యర్థులు తమ అభిప్రాయాలను చాలవరకు మార్చుకోవలసి వస్తుంది. ★

అదీ ఇదీ

అబ్బాయా? కొత్తగా డిగ్రీ పుచ్చుకున్న గ్రాడ్యుయేట్ అమ్మాయా? కుర్రాడొకడు ఈ మధ్య ఉజ్జయిని, విక్రమ్ విశ్వవిద్యాలయంలో రిజిస్ట్రార్ గదిలోకి జొరబడి "నేను అబ్బాయినా? అమ్మాయినా?" అని అడిగాడు. రిజిస్ట్రారుగారు కంగారుపడి "ఏమిటి నువ్వడిగేది?" అని ప్రశ్నించారు. కుర్రాడు మళ్లీ అదే ప్రశ్న అడిగాడు. రిజిస్ట్రారు పరిశీలనగా చూసి "నువ్వు అబ్బాయివే అనుకుంటాను" అన్నాడు. ఆ కుర్రాడు వెంటనే జేబులోంచి డిగ్రీ తీసి చూపించాడు. అందులో అతడు అమ్మాయి అని వ్రాసిఉంది.

బిక్షాధికార్లు / లక్షాధికార్లు: కలకత్తాలాంటి పెద్ద పెద్ద నగరాల్లో బిచ్చగాళ్లలా కనిపించే వారంతా బీదవాళ్లుకారు. డబ్బున్న ఆసాములు వికలాంగుల్ని చేరదీసి, బిచ్చమెత్తుకు రండని పంపిస్తారు. వాళ్లు ఉండటానికి సముద్రపు ఒడ్డున గుడిసెలు కట్టిఇస్తారు. రోజూ సూర్యోదయం ముందు వాన్‌లలో వాళ్లని ఊళ్లోకి తీసుకెళ్లి, సూర్యాస్తమయం తరవాత మళ్లీ ఇళ్లకు తీసుకొస్తారు. ఈ సమాచారం పశ్చిమ బెంగాల్ శాసనసభ్యు డొకాయన ఇటీవల శాసనసభలో బయట పెట్టాడు.


భారీప్రాజెక్టు:

భారత ప్రభుత్వం జెకోస్లావాకియా సహాయంతో రాంచీదగ్గర భాంగ్రీఫోర్డ్ కర్మాగారం ఒకటి నిర్మించాలని ఆలోచిస్తోంది. దీని అనుపానుల విషయమై పరిశీలన జరిపి జెక్ సాంకేతిక నిపుణులు ఒక నివేదిక తయారుచేసి భారత ప్రభుత్వానికి అందజేశారు. ఈ నివేదిక 42 సంపుటాల గ్రంథం. అందులో 1500 డ్రాయింగులున్నాయి. దానిబరువు 11½ మణుగులు. దీన్ని పరిశీలించవలసినభారం ప్రభుత్వం భారీ ఇంజనీరింగ్ కార్పొరేషన్‌కు అంటగట్టింది.

లావెక్కిన నెపోలియన్:

ఫ్రెంచిసమ్రాట్టు నెపోలియన్ బోనపార్టి 1810 తరవాతినుంచీ వరసగా ఎందుకు దెబ్బ తింటూ వచ్చాడో తెలుసా? మంచి ఉచ్చదశలో ఉండగా నెపోలియన్ వలగరొయ్యేయేట హఠాత్తుగా లావెక్కాడు. మంద కొడితనం ఎక్కువైంది. దాంతో చరిత్రగతి మారిపోయింది. ఓడిపోవటం మొదలు పెట్టాడు. ఈ సంగతి లండన్ సర్జన్ ఒకాయన "నెపోలియన్ ఇమ్మోర్టల్" అనే పుస్తకంలో ఇటీవల వ్రాశాడు. తస్మాత్ లావెక్కేవారంతా జాగ్రత్త! ★

ఆంధ్రపత్రిక గళ్లనుడికట్టు 8



ఆధారాలు

అడ్డం

1. పేద కల తరవాత కలిగేది.
5. సమయంలో కూడిన బాధ.
7. మహారాజా పేరుతో సంవత్సరమైంది.
9 తిరగబడింది దండ.
10 వికారంలో కూడిన జీతము.
11. చిరాకు పుట్టించే కొత్త వస్త్రం
13 మన్యాల్లో మిథ్యగల కావ్యం.
16. పాకారాంతంగా పిలిస్తే ఏడు కొండలవాడు పలుకుతాడు
19 గృహవసతిలో ఇల్లాలుంది.
20 తురక రాజ్యం.
21. కొండలకే కాదు, కుటరాలకు కూడా శత్రువే ఇంద్రుడు
24 ఒక రకం వత్తి చుట్టం.

నిలువు

1. పద్యాలు రాసేనీటి పక్షి.
2 ఆలయములో తాళం.
3. చీకటి గుణం.
4 అన్నీ మనసొంతం చేసుకోవాలంటే విన్నపం చేయాల్సిందే.
6. ఫ్రెంచిఅణుబాంబులు ప్రేలబోతున్న ప్రదేశము.
8. తలక్రిందులైతే తీగ
9. రాజకీయ నాయకులు చీటికి మాటికి మార్చేది.
10. జాతీయ కాంగ్రెసుకు రాజీనామా ఇచ్చి తల్లక్రిందులైన పెద్దనాయకుడు
12 దలైలామాకు లాసా పట్టణంలో ఎంతో హాయిగా వుండేది.
14 సమాసములో కాలము.
15 కొత్తగా పద్యాలు వ్రాయబోతే వారి ప్రాణాలు తీసే పద్యాని
17 వాల్మీకి శపించిన కిరాతుడికి మొంట్లో కైపెక్కింది.
18 పేనకూడా పారుతుంది.
21 ఇది సర్పమే.
22. పట్టుండును కాని లోకము అపనియుండును.
23. పట్టి.

గతవారం గొలుసుకట్టు

జవాబులు


అ. ఎంకి ఆ. గరళము. ఇ. వదము. ఈ. గోలు. ఉ. వారుసుడు. ఊ. ఆహారము. ఎ. కుదురు. ఏ. నవారు. ఐ. భావ. ఒ. అవును ఓ. తెలుపు. ఔ. అంగం. అం అటుకు అః. వారిధి. క. వదనము. ఖ. సరిగమ. గ. కనక. ఘు. సంగ చ. పాదరసము. ఛ. కంచె. జ. వానరము. ఝ వాము. ట. తేరు. ఠ. అతడుడు. డ. వాలు.

వీటితో త్యాగరాజు కీర్తనల్లని "ఎందరో మహానుభావులు, అందరికి వందనములు" సాధించవచ్చు.

పదరంగం

సమస్య-14

నలుపు 2



తెలుపు 4

తెలుపు మూడెత్తులలో ఆటకట్టాలి

సమస్య 13 పరిష్కారం

(కాంబినేషన్ 4)

1. ఏ—శ 8 షా ఖ × ఏ
2. ఏ × ము షా ఏ × ఏ
3. ము × బ ఆటకట్టు.

చెప్పుకో చెప్పుకోండి

41-వ పేజీలో ప్రశ్నలకు

జవాబులు

(1) కాంగోనది. (2) కొలరేడో. (3) జిబ్రాల్టర్. (4) లార్డ్‌మౌంట్ బాటన్. (5) సర్ అలెగ్జాండర్ ఫ్లెమింగ్. (6) 4.

జాగ్రఫీ టీచరు. గ్రీసు గురించి ఎవ్వరైనా విన్నారా?

అబ్బాయి. నేను చూశాను సార్!


జాగ్రఫీటీచరు: నీవు అక్కడికి ఎప్పుడెళ్ళావోయ్?

అబ్బాయి కాదండీ మేష్టారు! అది మానాన్న తన కారుకు వాడేదండీ.

సవరణ

జీవనరాగం' కథలో 20వ పేజీ రెండవకాలం రెండో లైనును అదేపేజీలో మూడవకాలం క్రిందినుంచి ఎనిమిదో లైను 'పూర్వం అక్కడనుంచే...'తరువాత కలిపి చదువుకో వలెను.

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd. by S. Radha Krishna a



సంధ్యవేళ


డిసెంబరు
విడుదల
స్త్రీ శపథం
అనిసెట్టి
రఘునాథ్